

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



బుధవారం | 30-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 14 సంచిక: 51 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, భాద్రపదమాసం, శుక్లపక్షం; తిథి: నవమి తె. 5.17 తదుపరి దశమి; నక్షత్రం: జ్యేష్ఠ రా. 1.53 తదుపరి మూల; వర్జ్యం: శే. ఉ. 7.03 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.52-12.41; అమృతఘడియలు: సా. 4.01-5.48; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.05; సూర్యాస్తమయం: 6.27 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



2

జూన్ 1 నుంచే విద్యా సంవత్సరం

ఏప్రిల్ 12 పాఠశాల ఆఖరి పనిదినం

13 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు

2017-18 అకడమిక్ కేలండర్ విడుదల



9

జీఎస్టీ ఆదాయం రూ. 92 వేల కోట్లు

జూలైలో బడ్జెట్ టార్గెట్‌ను దాటిన వసూళ్లు

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడి

కార్పొరేట్ లాభాలకు జీఎస్టీ గండి



10

పసిడి కొనుగోలుకు పాన్ తప్పనిసరి!

పన్ను ఎగవేతకు చెక్ పెట్టేందుకు కేంద్రం వ్యూహం

బంగారం ధరకు రెక్కలు.. రూ.550 పెరిగిన ధర

పది గ్రాముల ధర రూ.30,000 పై మాటే

ఉత్తర కొరియా క్షిపణి పరీక్షతో కలకలం

మోకీలెరిగి బాదుడు

ఆస్పత్రుల్లో అవే ధరలు.. అవే చార్జీలు

మోకీలు శస్త్ర చికిత్సలో దోపిడీపర్వం

రోగికి దక్కని ధర తగ్గింపు ప్రయోజనం

ఇతరత్రా ఖర్చులతో పాత ధరే వసూలు

స్టెంట్లలాగే ఇంప్లాంట్‌లో మాయాజాలం



కేంద్రం ధర తగ్గించినా రోగికి చేర్చని ఆస్పత్రులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఒక మోకీలు మార్పించుకోవాలంటే రెండు నుంచి మూడు లక్షలు! రెండో మోకీలుకూ శస్త్ర చికిత్సకు ఐదారు లక్షలు! ఆస్పత్రిని బట్టి మారే ధరలు! సామాన్యులకే కాదు.. మధ్య తరగతికీ భారంగా మారిన మోకీలు ఆపరేషన్లు! గుండెకు వాడే స్టెంట్ల తరహాలోనే మోకీలు శస్త్రచికిత్సలోనూ ఆస్పత్రుల్లో దోపిడీ కొనసాగుతోందని ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కేంద్రం స్పందించింది. మోకీలు ఇంప్లాంట్స్ ధరలను ఏకంగా 65 శాతం తగ్గించింది! మరి.. ఆ ప్రయోజనం రోగులకు చేరుతోందా!? అంటే లేదన్నదే జవాబు! ఆస్పత్రుల్లో అదే బాదుడు.. అవే చార్జీలు! కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు, వైద్యులు గిమ్మిక్కులతో దోపిడీ

మిగతా 12వ పేజీలో...





వ్యవసాయం, సాగు నీరు, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న కేసీఆర్, చిత్రంలో డిప్యూటీ సీఎం మహమూద్, మంత్రులు హరీశ్, పోచారం

మండలానికో రిజిస్ట్రేషన్ కార్యాలయం

తహసీల్దారే రిజిస్ట్రార్!

- **ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం.. చర్యలకు ఆదేశం**
- **కోర్ బ్యాంకింగ్ తరహాలో రిజిస్ట్రేషన్లు, లావాదేవీలు**
- **వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో అప్‌డేషన్**
- **ఇందుకు 1000 మంది ఐటీ నిపుణుల నియామకం**
- **పహాణీలో కాలమ్‌ల కుదింపు, సరళమైన తెలుగు**
- **భూ వివాదాల పరిష్కారానికి ఇన్ని కోర్టులు వద్దు**
- **కలెక్టర్ కోర్టు చాలు.. సీఎం కేసీఆర్ ఆదేశాలు**
- **స్పెషల్ డ్రైవ్‌పై ఈనెల 31న కలెక్టర్ల సమావేశం**

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): "ప్రతి మండలానికో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రార్లను యథాతథంగా కొనసాగిస్తూ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు లేని మండలాల్లో కొత్తవి నెలకొల్పాలి. వాటికి రిజిస్ట్రార్లుగా తహసీల్దార్లకే అదనపు బాధ్యతలు అప్పగించాలి" అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నిర్దేశించారు. ప్రగతి భవన్‌లో మంగళవారం ఆయన రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవినీతికి, జాప్యానికి ఏమాత్రం అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్

మిగతా 12వ పేజీలో...

ఏ నీళ్లు ఎక్కడికి?

ప్రాజెక్టులకు కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ తయారీకి ఆదేశం 12

మహారాష్ట్ర అభ్యంతరం

కాళేశ్వరంపై ఎన్జీటీలో విచారణ 12

'అగ్రి' అవార్డు ఫంక్షన్‌కు సీఎం దూరం

ఇన్నాళ్లకు

న్యాయం



గుర్మీత్ ఎదురుగా ఉన్నప్పుడే సాక్ష్యం ఇచ్చా

అప్పుడూ భయపడలేదు.. ఇప్పుడూ భయం లేదు

నా కళ్ల ముందే ఎందరో బాలికలు ఏడుస్తూ ..

నాపైనే కాదు.. ఎంతోమందిపై గుర్మీత్ అత్యాచారం

పరువు పోతుందన్న భయంతో అందరూ మౌనం

మా కుటుంబాన్ని వేధించాడు.. అన్నను చంపేశాడు

15 ఏళ్లుగా మానసికంగా నరకం అనుభవిస్తున్నాం

హత్య కేసుల్లోనూ కఠినంగా శిక్షించాలి: బాధితురాలు

వ్యవస్థపై మాకు విశ్వాసం పెరిగింది: బాధితురాలి భర్త

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ప్రాసిక్యూషన్ సాక్షి నంబర్ 5... గుర్మీత్ బాబాకు శిక్ష పడటానికి కారణమైన లేఖ రాసి, కోర్టులో ఆయన ఎదుటే ధైర్యంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షి. బాబా బాధిత మహిళల్లో ఒకరు. సీబీఐ కోర్టు గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధించిన తర్వాత ఎట్టకేలకు తన మౌనం వీడారు. అప్పట్లో తాను అనుభవించిన నరకం గురించి ఆమె ఓ ఆంగ్ల దినపత్రికతో ఫోన్లో మాట్లాడారు. "ఈరోజు నాకు న్యాయం జరిగింది" అని వ్యాఖ్యానించారు. "తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గుర్మీత్ హెచ్చరించాడు. అయినా నేను

మిగతా 14వ పేజీలో...

18 మంది బాలికలను కాపాడిన పోలీసులు

తిండి మాని.. నీళ్లు తాగి.. జైల్లో బాబా పచార్లు 14

కాంగ్రెస్‌లోకి మంత్రులు!

ఏడెనిమిది మంది మాతో టచ్‌లో ఉన్నారు

15 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా

తెలుగుదేశం నుంచి కూడా వస్తారు

త్వరలో భారీగా వలసలు: భట్టి విక్రమార్క



మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క, చిత్రంలో శ్రీధర్‌బాబు, గండ్ర

రైతు సమితుల పేరిట భూ మాఫియా

భూ యజమానుల్లో భయం

పట్వారీ, భూస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు కేసీఆర్ యత్నం

జీవో 39ను వెనక్కి తీసుకోకుంటే పోరాటమే: భట్టి, గండ్ర, శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): త్వరలో రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. అధికార టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ ఎత్తున నేతలు వలస వస్తారని వెల్లడించారు. టీఆర్ఎస్‌కు చెందిన 7, 8 మంది మంత్రులు, 15 మంది వరకు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని ఆయన తెలిపారు. సరైన సమయంలో వారు కాంగ్రెస్‌లోకి వస్తారని పేర్కొన్నారు. సీఎల్పీ కార్యాలయంలో మంగళవారం భట్టి మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. వివిధ అంశాలపై ముచ్చటించారు. టీడీపీ నుంచి కూడా పలువురు నేతలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారని తెలిపారు. పూర్వ వరంగల్ జిల్లాకు చెందిన ఓ మహిళా శాసన సభ్యురాలు తమతో టచ్‌లో ఉన్నారని అన్నారు. టీఆర్ఎస్, టీడీపీలకు సంబంధించి దాదాపు అన్ని జిల్లాల నుంచి నేతలు వలస రానున్నట్టు తెలిపారు. "టీఆర్ఎస్‌లోని నాయకులు సీఎం కేసీఆర్ నియంతృత్వ పోకడతో విసిగిపోయి ఉన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బలంగా ఉంది. క్షేత్ర స్థాయిలో తిరుగుతున్న అధికార పార్టీ నేతలు దీన్ని గుర్తించారు. అందుకే

మిగతా 12వ పేజీలో...



2

మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం ప్రతినిధులు

ఎల్లుండి ఉద్యోగులంతా సెలవు!

సీపీఎస్ రద్దు కోసం సామూహిక సెలవు.. 1.2 లక్షల ఉద్యోగులు, టీచర్ల దరఖాస్తు

వైద్య, పారిశుధ్య సిబ్బంది కూడా.. రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరాహార దీక్షలు

డిగ్రీ ప్రవేశాలకు మరో చాన్స్ లేదు

ముగిసిన ఆప్షన్ల ఎంపిక గడువు

ఇంకా అయోమయంలో విద్యార్థులు

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): డిగ్రీలో ప్రవేశాలకు ఆప్షన్ల గడువు ముగిసినప్పటికీ... ప్రవేశాల ప్రక్రియపై విద్యార్థుల్లో నెలకొన్న అయోమయం ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రవేశాలకు చివరి అవకాశం కూడా మంగళవారం ముగియడంతో

మిగతా 11వ పేజీలో...

'కాంట్రాక్ట్' సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తాం 12

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య: కడియం



రాజస్థాన్‌లోని కోటలో చంబల్ నదిపై నిర్మించిన హ్యాంగింగ్ బ్రిడ్జి ఇది. 1.4 కిలోమీటర్ల పొడవున్న ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం 2006 ప్రారంభమైంది. వంతెన కోసం వేసిన స్తంభాల్లో ఒకటి 2009లో కూలిపోయింది. 42 మంది మృతి చెందారు. 2014లో తిరిగి పనులు ప్రారంభించి పూర్తి చేశారు. ప్రధాని మోదీ మంగళవారం దీనిని ఉదయ్‌పూర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చేపట్టిన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టులో తూర్పు-పడమరలను కలిపే కారిడార్‌లో(3300 కిలోమీటర్లు) భాగమే ఈ వంతెన.



అవిభక్త కవలలను విడదీస్తున్నారు!

- అరుదైన ఘనత సాధించనున్న ఎయిమ్స్ వైద్యులు
- భారత్‌లో చరిత్రాత్మక శస్త్రచికిత్స

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఒకే తలతో జన్మించిన అవిభక్త కవలలను వేరే చేసే శస్త్రచికిత్స ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో సోమవారం ప్రారంభమైంది. ఇలాంటి ఆపరేషన్‌ను భారత్‌లో చేయడం ఇదే తొలిసారి. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఈ కఠినతరమైన ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఒడిసాకు చెందిన జగా-బలియా అనే కవలలు రెండేళ్ల క్రితం ఒకే తలతో జన్మించారు. మెదడు నుంచి గుండెకు రక్తాన్ని చేరవేసే రక్తనాళాలు వీరిలో వేర్వేరుగా లేకపోవడంతో శస్త్రచికిత్స చాలా కష్టంగా మారిందని ఎయిమ్స్ వైద్యుడు తెలిపారు. ఇద్దరినీ కాపాడేందుకు ప్రయత్నిస్తామని, అయితే ఇద్దరిలో ఒక్కరు బతికినా శస్త్రచికిత్స విజయవంతమైనట్టేనని అన్నారు.

లోకం తీరు




ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	22.1	30.1
హైదరాబాద్	22.1	29.0
సంగారెడ్డి	23.0	27.0
నల్లగొండ	23.6	31.8
నిజామాబాద్	23.9	28.9
ఖమ్మం	24.0	31.0

నాలుగు రోజుల పాటు తేలికపాటి వానలు

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం దాకా అత్యధిక ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడ్డాయి. అక్కడక్కడ భారీ వర్షాలూ చోటుచేసుకున్నాయి.



వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించొద్దు

వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించొద్దు. ఒకవేళ నేరంగా చూస్తే వైవాహిక వ్యవస్థే అస్తవ్యస్తమవుతుంది. భర్తలను వేధించేందుకు అదొక ఆయుధం అవుతుంది. సెక్షన్ 498ఏ(భర్త వేధింపులు) దుర్వినియోగమవుతున్నట్టు సుప్రీం కోర్టు, హైకోర్టులు భావిస్తున్నాయి.


- ఢిల్లీ హైకోర్టులో కేంద్రం వాదన



వైవాహిక అత్యాచారం అనేదే లేదు..

వైవాహిక అత్యాచారం అనేదే లేదు. మన ఇళ్లు పోలీస్‌స్టేషన్లు కారాదు. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణిస్తే భర్తలు ఇళ్లలో ఉండరు. ఎక్కువ మంది జైళ్లలోనే ఉంటారు.

- స్వరాజ్ కౌశల్, మాజీ గవర్నర్, కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ భర్త



జీఎస్టీ కొత్త కోడలు లాంటిది!

జీఎస్టీ.. ఇంటికి వచ్చిన కొత్త కోడలు లాంటిది. సర్దుకోవడానికి కాస్త సమయం పడుతుంది. కొత్త కోడలి వల్ల కుటుంబానికి మేలు జరుగుతుంది. అలాగే జీఎస్టీ వల్ల కూడా దేశానికి ఎంతో ఉపయోగం ఉంది.

- కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

సెల్ఫీతో కామెర్ల వ్యాధి గుర్తింపు

వాషింగ్టన్, ఆగస్టు 29: సెల్ఫీ దిగి మన హావభావాల్ని చూసుకుంటూ మురిసిపోతాం. అదే సెల్ఫీ.. మన రోగాన్ని గుర్తిస్తే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనతో బిలిస్క్రీన్ సెల్ఫీ యాప్‌ను అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ శాస్త్రవేత్తలు రూపొందించారు. ఆ యాప్‌ను మన స్మార్ట్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని సెల్ఫీ దిగితే చాలు. కంప్యూటర్ విజన్ అల్గారిథం, మెషీన్ లర్నింగ్ సాధనాల సాయంతో కళ్లల్లో కనిపించే కంటే ముందే కామెర్లు, ఇతరత్రా రోగాల్ని అది ఇట్టే పసిగడుతుందట.

గుండెపోటును త్వరగా నిర్ధారించే అల్గారిథం

జెనీవా, ఆగస్టు 29: గుండెపోటు ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఊహించని రీతిలో అకస్మాత్తుగా దాడి చేస్తుంది. దాన్ని వేగంగా, కచ్చితంగా నిర్ధారించే అల్గారిథాన్ని స్విట్జర్లాండ్‌లోని యూనివర్సిటీ హాస్పిటల్ బసెల్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. రక్త సరఫరా సరిగ్గా జరగక ప్రభావితమయ్యే హృదయ కండరాల లక్షణాలను వేగంగా గుర్తించి త్వరితగతిన అవసరమయ్యే చికిత్స అందించేలా ఈ అల్గారిథం ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

వచ్చే 21న భారత యాత్రలో పాల్గొనండి

- కైలాస్ సత్యార్థి పిలుపు



హైదరాబాద్, ఆగస్టు29 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల భద్రత కోసం ప్రారంభించిన భారత యాత్రలో అందరూ పాలుపంచుకోవాలని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పిలుపునిచ్చారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, మజర్ హుస్సేన్ యూత్ ఫర్ బెటర్ తెలంగాణ సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసిన ఈవెంట్ లాంచ్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాగా సెప్టెంబరు 21న సత్యార్థితో కలిసి హైదరాబాద్‌లో జరగనున్న భారత యాత్రలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఎంపీ వినోద్‌కుమార్ కోరారు.

సెంట్రల్ వర్సిటీల్లో దేశభక్తి కార్యక్రమాలు

- సంగీత బృందాలతో 'యే ఇండియా కా టైమ్ హై'
- కేంద్రం ఆదేశం.. యువతకు అవమానం: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఐఐటీలు, సెంట్రల్ యూనివర్సిటీల్లో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ శ్రీకారం చుట్టింది. స్వాతంత్ర్యం సిద్ధించి 70 వసంతాలు, క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 21న దేశభక్తి సంగీత బృందాలతో "యే ఇండియా కా టైమ్ హై" అనే కార్యక్రమాన్ని రాక్ బ్యాండ్స్‌తో నిర్వహించాలని 75 జాతీయ విద్యాసంస్థల వీసీలు, డైరెక్టర్లను ఆదేశించింది. అయితే కేంద్రం ఆదేశాలు యువతను అవమానించేలా ఉన్నాయని, రాక్‌బ్యాండ్స్ ద్వారా జాతీయతత్వాన్ని బోధించాలని భావిస్తోందని కాంగ్రెస్ మీడియా ప్రతినిధి మనీశ్ తివారీ విమర్శించారు. మోదీ సర్కారు విభజన రాజకీయాలు చేస్తోందని, ఆవిష్కరణలకు నిలయమైన ఐఐటీల్లో ఇలాంటి కార్యక్రమాలుసరికాదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

జూన్ 1 నుంచే విద్యా సంవత్సరం

- ఏప్రిల్ 12 పాఠశాల ఆఖరి పనిదినం
- 13 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు
- 2017-18 అకడమిక్ కేలండర్ విడుదల

హైదరాబాద్, అగస్టు 29(ఆంధ్రజ్యోతి): 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ కేలండర్‌ను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. పరీక్ష నిర్వహణ తేదీలు, సెలవుల తేదీలతో పాటు పాఠశాలల సమయాన్ని కూడా ప్రకటించింది. దీని ప్రకారం 2017-18 విద్యా సంవత్సరం 2018 ఏప్రిల్ 12న ముగియనుంది. 2018-19 నూతన విద్యా సంవత్సరం 2018 జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభంకానుంది. 13-04-2018 నుంచి 31-05-2018 వరకు వేసవి సెలవులని ప్రకటించింది. ఫార్మేటివ్ అసెస్‌మెంట్(ఎఫ్ఏ), సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ) పరీక్షలను 2018 ఏప్రిల్ 9లోపు పూర్తి చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం అమలులో ఉన్న పాఠశాల సమయాలనే కొనసాగించింది.

ముఖ్యమైన తేదీలు..

- 2017-18 విద్యా సంవత్సరం చివరి పనిదినం 12-04-2018
- వేసవి సెలవులు 13-04-2018 నుంచి 31-05-2018 వరకు
- 2018-19 నూతన విద్యా సంవత్సరం ప్రారంభం 01-06-2018
- దసరా సెలవులు 20-09-2017 నుంచి 04-10-2017 వరకు

పరీక్ష తేదీలు

పరీక్ష	తేదీ
ఎఫ్ఏ-1	31-07-2017లోపు
ఎఫ్ఏ-2	19-09-2017లోపు
ఎస్ఏ-1	23-10-2017 నుంచి 28-010-2017లోపు
ఎఫ్ఏ-3	30-11-2017లోపు
ఎఫ్ఏ-4	
ఎస్సెస్సీకి	31-01-2018లోపు,
1-8 తరగతులకు	28-02-2018లోపు
ఎస్ఏ-2	02-04-2018 నుంచి 09-04-2018 వరకు
ప్రీఫైనల్(టెన్త్)	2-02-2018లోపు



- క్రిస్మస్ సెలవులు(మిషనరీ పాఠశాలలకు) 24-12-2017 నుంచి 28-12-2017 వరకు
- సంక్రాంతి సెలవులు 12-01-2018 నుంచి 16-01-2018 వరకు

పాఠశాలల సమయం

- ఉన్నత పాఠశాలలు- ఉ. 9:30- సా. 4:45(గ్రామీణ ప్రాంతాల్లో), ఉ. 8:45- సా. 4:00(హైదరాబాద్, సికింద్రాబాద్)
- ప్రాథమికోన్నత పాఠశాలలు(6-8 తరగతులు)- ఉ. 9:00- సా. 4:15(గ్రామీణ ప్రాంతాల్లో), ఉ. 8:45- సా. 4:00(హైదరాబాద్, సికింద్రాబాద్)
- ప్రాథమిక పాఠశాలలు(1-5 తరగతులు)- ఉ. 9:00- సా. 4:00(గ్రామీణ ప్రాంతాల్లో), ఉ. 8:45- సా. 3:45(హైదరాబాద్, సికింద్రాబాద్)
- ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు.. ఉన్నత పాఠశాలల సమయాన్నే పాటించాల్సి ఉంటుంది.

కల్యాణలక్ష్మిలో చిన్నారి పెళ్లికూతురు

- కేశంపేటలో బాల్యవివాహాల గుట్టు రట్టు
- 15మంది మైనర్లకు పెళ్లిళ్లు

కేశంపేట, ఆగస్టు 29: ఇప్పటిదాకా ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతోందని తెలిస్తే తప్ప అధికారులు నివారించలేకపోయేవారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల పుణ్యమా అని ఆ ఘోరాలు వాటంతటవే బయటపడుతున్నాయి. పథకాల్లో లబ్ధిపొందేందుకు తల్లిదండ్రులు తెలిసి తెలిసి మైనారిటీ తీరకుండానే తమ పిల్లలకు వివాహాలు జరిపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో 15 దరఖాస్తులను బాల్యవివాహాలు జరిగిన కారణంగానే అధికారులు తిరస్కరించినట్టు తెలిసింది. పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా 75,116 రూపాయలు అందిస్తోంది. కేశంపేట మండలంలో ఈ పథకాల అమలు నుంచి 19 మంది దరఖాస్తులను తిరస్కరించారు. చాలా మంది తల్లిదండ్రులు ఉద్దేశపూర్వకంగా తమ పిల్లల వయసుకు సంబంధించి ఎలాంటి వివరాలు నమోదు చేయలేదు. మండల ఆర్ఐ బాలవర్ధన్ క్షేత్రస్థాయిలో జరిపిన విచారణలో పెళ్లిళ్లయిన వారిలో చాలామటుకు మైనర్లు అని తేలింది. టెన్త్, ఇంటర్ చదువుతున్న వారికి తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేసినట్టు తేల్చారు. ఇంకొందరేమో మైనారిటీ తీరకుండానే పిల్లలకు వివాహాలు చేసి, మేజర్లు అయిన తర్వాత దరఖాస్తు చేసుకుంటున్నారు.



దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారిస్తున్న ఆర్ఐ బాలవర్ధన్



ముంబైలో రోడ్లపై నడుము వరకు వచ్చిన వరద నీటిలో ప్రజలు





భారీ వర్షం, వరదల కారణంగా ముంబైలో జలమయమైన రోడ్లు, రైల్వేస్టేషన్‌లో నిలిచిపోయిన రైళ్లు

మునిగిన ముంబై నగరి

ముంబై, ఆగస్టు 29: నడుం వరకు నీళ్లతో చెరువులను తలపించిన రోడ్లు.. నిలిచిన రైళ్లు, విమాన రాకపోకలు.. ఎక్కడికక్కడ స్తంభించిన జనజీవనం. గుర్తుందా? సరిగ్గా 12 ఏళ్లక్రితం ముంచెత్తిన వరదలకు ముంబై మహానగరం ఎదుర్కొన్న గడ్డ పరిస్థితి!! నాటి దయనీయస్థితే మళ్లీ ముంబైలో నెలకొంది. రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు.. ఆ కారణంగా ముంచెత్తుతున్న భారీ వరదలు ముంబైని అతలాకుతలం చేశాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కావడంతో సాధారణ జనజీవం స్తంభించిపోయింది. ముఖ్యంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో రోడ్డు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగరంలోని సియోన్ గాంధీ మార్కెట్, శాంతాక్రజ్‌లోని మిలాన్ సబ్‌వే, నవీ ముంబై, థానే ప్రాంతాలు తీవ్ర ప్రభావానికి గురయ్యాయి. నడుం లోతు నీళ్లచేరి రోడ్లు చెరువులను తలపించాయి. ఈదురుగాలులకు కొన్ని ప్రాంతాల్లో చెట్లు నిట్టనిలువునా కూలాయి. దీంతో ఎక్కడికక్కడ తీవ్ర ట్రాఫిక్ జాం ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నగర వ్యాప్తంగా 25 ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే పరిస్థితి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. 2005 జూలై 26న ముంబైని ముంచెత్తిన భారీ వరదల తర్వాత ఇదే అతిపెద్ద విలయమని అధికారులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ఏడు విమానాలు ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో ల్యాండింగ్ కోసం పలుమార్లు గాల్లోనే చక్కర్లు కొట్టాయి. నాలుగైదు విమానాలు దగ్గర్లోని విమానాశ్రయాల్లో ల్యాండయ్యాయి. కాగా మంగళవారం నగరంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లకు ముందుగానే వెళ్లేందుకు అనుమతినిస్తున్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రైవేటు సంస్థలూ తమ ఉద్యోగులకు ఈ వెసులుబాటు కల్పించాలని కోరింది. మరోవైపు ముంబై పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి ప్రజలు బయటకు రావొద్దంటూ ముంబై పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. మార్గమధ్యలో చిక్కుకుపోయినవారు సాయం కోసం 100 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. మరోవైపు ముంబై సహా మహారాష్ట్ర వ్యాప్తంగా మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. కాగా ముంబైని వరదలు ముంచెత్తిన నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడణవీస్ పరిస్థితిని సమీక్షించారు. అటు ప్రధాని మోదీ మంగళవారం సీఎం ఫడణవీస్‌కు ఫోన్ చేసి, ముంబై వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదలతో ఏర్పడిన నష్టాన్ని పూడ్చేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సాధ్యమైనంత మేరకు సాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.

ఎల్లుండి ఉద్యోగుల మూకుమ్మడి సెలవు

హైదరాబాద్/నాంపల్లి/పంజాగుట్ట, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో శుక్రవారం (సెప్టెంబరు 1న) పరిపాలన స్తంభించనుంది. ప్రభుత్వ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 1.20 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెడుతుండడమే ఇందుకు కారణం. కాంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని (సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ.. ఒకరోజు సామూహిక సెలవు పెట్టాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌సీపీఎస్ఈఏ) ఇచ్చిన పిలుపు నేపథ్యంలో ఉద్యోగులు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ల వద్ద, హైదరాబాద్‌లో శాఖాధిపతుల కార్యాలయాల వద్ద ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఆందోళనల్లో వైద్య, పారిశుధ్య సిబ్బంది కూడా పాల్గొననున్నారు. కాగా సీపీఎస్ పరిధిలో ప్రస్తుతం రాష్ట్రంలో 1.40 లక్షల మంది ఉద్యోగులున్నారని, వీరిలో 1.20 లక్షల మంది శుక్రవారం సెలవు కోసం ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్నారని, ఒకటి, రెండు రోజుల్లో మరో 10 వేల మంది దరఖాస్తులు చేసుకుంటారని టీఎస్‌సీపీఎస్ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగారపు స్థితప్రజ్ఞ, కె.శ్రీకాంత్ తెలిపారు. ఆందోళనలకు.. టీఎన్జీవోలు సహా పలు ప్రధాన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే మద్దతు ప్రకటించాయి. కాగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాసే చర్యలకు దిగుతోందని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సాయంత్రం నాంపల్లిలోని గృహకల్ప ప్రాంగణంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా టీఎన్జీవో జిల్లా ఉద్యోగుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మరోవైపు సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం సెప్టెంబరు 1న చలో హైదరాబాద్ పేరుతో బోడుప్పల్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో మహాధర్నా చేపడతామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ తెలిపారు. మంగళవారం ఎర్రమంజిల్‌లోని జలసౌధలో మహాధర్నా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

'నారాయణ' విద్యార్థి ఆత్మహత్య

- కళాశాల యాజమాన్యం వేధింపుల వల్లే: తల్లిదండ్రులు



నిజాంపేట్/హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): నారాయణ జూనియర్ కాలేజీలో ఓ విద్యార్థి అనుమానస్పద రీతిలో మృతిచెందాడు. నిజామాబాద్ జిల్లా పంట కుదురుకు చెందిన నాగసాయికిరణ్(19) హైదరాబాద్‌లోని కాలేజీకి చెందిన ప్రగతినగర్ బ్రాంచ్‌లో బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం ఉదయం విద్యార్థులంతా తరగతి గదికి వెళ్లాక తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. హాస్టల్‌కు వచ్చిన తోటి విద్యార్థి.. గమనించి కళాశాల యాజమాన్యానికి తెలిపాడు. వాళ్లు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి విద్యార్థి తల్లిదండ్రులకు, బాచుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. కళాశాల యాజమాన్యం వేధింపులతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని తండ్రి వంశీధర్ అన్నారు. సాయికిరణ్ చనిపోవడానికి అసలు కారణాలు తెలపాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయని, ఆ ఒత్తిడిని భరించలేక విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వెంటనే ఆ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప డిమాండ్ చేశారు.

తల్లిని చంపి గుండెను తిన్నాడు!

తాగుడు మైకంలో కొడుకు అకృత్యం

పుణె, ఆగస్టు 29: తాగుడు మైకంలో ఓ వ్యక్తి దారుణ అకృత్యానికి పాల్పడ్డాడు. ఆహారం లేదనే కారణంతో కన్నతల్లిని చంపి ఆమె గుండెను తిన్నాడు. పుణెలో కోల్హాపూర్‌లో ఓ నిర్మాణ సంస్థలో కూలీగా పనిచేసే సునీల్ (27) సోమవారం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. తల్లి(65)తో ఆహారం కోసం గొడవపడ్డాడు. తినడానికేమీ ఇవ్వలేదనే కోపంతో తల్లిని కత్తితో పొడిచాడు. ఆమె గుండెను బయటకు తీసి ప్లేటులో పెట్టుకుని.. చట్నీ వేసుకుని కొంతభాగం తిన్నాడు. సునీల్ చేతికి రక్తపు మరకలను చూసిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సునీల్‌ను అరెస్ట్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని సాహుపురి పోలీసులు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ విభాగము

(జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము, కరీంనగర్)

ప్రొ. నెం. జి1/987/2017 తేది : 25-08-2017

ఫారము -సి

(భూసేకరణ పునరుపాది, పునరావాసా కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టము 2016 (చట్టము నెం. 21/2017) ద్వారా సవరించబడిన, క్రేంద భూసేకరణ చట్టము, 2013 (చట్టము-30/2013) సెక్షన్ 11 (1) క్రమము మరియు 10ఎ మినహాయింపు ననుసరించి (రూల్ 6/12 చూడుము)

ప్రకటన

కరీంనగర్ జిల్లా గంగాధర మండలము కురిక్యాల గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన భూమి విస్తీర్ణము (18-10) ఎకరముల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ క్రింద గ్రావిటీ కెనాల్ కిలోమీటర్ 1.800 నుండి కిలోమీటరు 3.400 వరకు త్రవ్వుట కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామము : కురిక్యాల మండలము : గంగాధర జిల్లా : కరీంనగర్

సర్వే నెం	భూమి రకం (మెట్ట/తరి/మొ), భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ)	భూ సేకరణ చేయు విస్తీర్ణం (ఎకరములలో)	పట్టాదారు(ల) పేరు తండి / భర్త పేరుతో సహా	అనుభవదారు(ల) పేరు తండ్రి / భర్త పేరుతో సహా	ఇతర వివరములు (నిర్మాణములు, చెట్లు, వగైరా)
1	2	3	4	5	6
511	మెట్ట/పట్టా	0-02	పిట్టల లచ్చమ్మ	పిట్టల లచ్చమ్మ	1-గోరి,
			కోల రాజేశ్వరి	కోల రాజేశ్వరి	
			కోల రాజగోపాల్ తం రామానుజం	కోల రాజగోపాల్ తం. రామానుజం	3-మామిడి 1-సీతాఫలం
			పల్మారు రామస్వామి	పల్మారు రామస్వామి	10-వేప
512	మెట్ట/సీలింగ్ పట్టా	1-22	అంబటి నర్సయ్య తం.వెంకటరామయ్య	అంబటి నర్సయ్య తం.వెంకటరామయ్య	3-మోదుక 1-నమిలినార
			సరిపల్లి ప్రమీల	సరిపల్లి ప్రమీల	
			సంకటి శారద భ. అశోక్	సంకటి శారద భ. అశోక్	4-సీతాఫలం
			సంకటి శ్రీనివాస్	సంకటి శ్రీనివాస్	1-లిఫ్ట్‌పైప్
			గుండెబోయిన నర్సయ్య	గుండెబోయిన నర్సయ్య	లైన్
			పల్మారి నర్సయ్య తం. ఎల్లయ్య	పల్మారి నర్సయ్య తం. ఎల్లయ్య	14-మామిడి
			ముక్కెర రాజయ్య	ముక్కెరా రాజయ్య	
			కల్లూరి వెంకయ్య	కల్లూరి వెంకయ్య	
			పల్మారు దేవమ్మ	పల్మారు దేవమ్మ	
513	మెట్టా/పట్టా	1-02	గుండవేని కొమురమ్మ భ. ఐలయ్య	గుండవేని కొమురమ్మ భ. ఐలయ్య	1-కరివేప
			సంకటి నాగరాజు తం. శ్రీనివాస్	సంకటి నాగరాజు తం. శ్రీనివాస్	2-వేప
			పెద్దల నర్సయ్య	పెద్దల నర్సయ్య	1-బోరుబావి
			పల్మారు కుమారస్వామి తం. రామస్వామి	పల్మారు కుమారస్వామి తం. రామస్వామి	1-పెద్ద వాటర్‌ట్యాంక్
			పల్మారు సత్తయ్య తం. రామస్వామి	పల్మారు సత్తయ్య తం. రామస్వామి	1-చిన్న వాటర్‌ట్యాంక్
			అంబటి నర్సయ్య తం. వెంకట్రామయ్య	అంబటి నర్సయ్య తం. వెంకట్రామయ్య	1-బాదం 1-మామిడి
			పేరుక మల్లారెడ్డి తం. మల్లయ్య	పేరుక మల్లారెడ్డి తం. మల్లయ్య	1-పైప్‌లైన్ 1-కూలింగ్ రూఫ్‌గల ఇల్లు
515	మెట్టా/పట్టా	3-03	వోడ్నాల నాగభూషణం తం. ఆశాలు	వోడ్నాల నాగభూషణం తం. ఆశాలు	1-కోళ్ళ ఫారం (పాక్షిక)
			కోల రాజేశ్వరి	కోల రాజేశ్వరి	13-వేప
			బొల్లినేని సృజన రావు తం. గోపాల్ రావు	బొల్లినేని సృజనరావు తం. గోపాల్ రావు	2-ఆర్‌సిసి ఇండ్లు
			కొత్త విజయ్‌కుమార్ రెడ్డి తం. సత్యనారాయణ రెడ్డి	కొత్త విజయ్‌కుమార్ రెడ్డి తం. సత్యనారాయణ రెడ్డి	2-బోర్‌బావి 1-తుమ్మ
			ఎరుకల ఉమా భర్త : రమేష్	ఎరుకల ఉమా భర్త రమేష్	
			బండపల్లి యాదగిరి తం. లాలయ్య	బండపల్లి యాదగిరి తం. లాలయ్య	
			ఒడ్నాల రామ్మోహన్	ఒడ్నాల రామోహన్	
			కోల జలపతి	కోల జలపతి	
			కోల కిష్టయ్య తం. ఎల్లయ్య	కోల కిష్టయ్య తం. ఎల్లయ్య	
			బొల్లా బత్తిని ఇస్తారి తం. పోశెట్టి	బొల్లాబత్తిని ఇస్తారి తం. పోశెట్టి	
			అంబల్ల మాధవి	అంబల్ల మాధవి	
			ఇప్పలపల్లి మల్లేశం తం. రఘునాథం	ఇప్పలపల్లి మల్లేశం తం. రఘునాథం	
			చీట్ల విష్ణు కాంత్	చీట్ల విష్ణుకాంత్	
			దుతంతుల లక్ష్మారెడ్డి	దుతంతుల లక్ష్మారెడ్డి	
			బెజ్జంకి శ్రీనివాస్	బెజ్జంకి శ్రీనివాస్	
			కలకుంట్ల తిరుపతి కుమార్	కలకుంట్ల తిరుపతి కుమార్	
			పేరుక శంకర్	పేరుక శంకర్	
			తౌదుపునూరి హరిప్రకాష్	తౌదుపునూరి హరిప్రకాష్	
			ముక్క సుధాకర్	ముక్క సుధాకర్	
			కోల వీరయ్య (కోల)	కోల వీరయ్య (కోల)	
			అయిలినేని రాజేశ్వర్‌రావు	అయిలినేని రాజేశ్వర్‌రావు	
			ఇరుపాటి సరళ భ. వెంకటేశ్	ఇరుపాటి సరళ భ. వెంకటేష్	
			ఇంటి స్థలాలు	ఇంటి స్థలాలు	
516	మెట్ట/పట్టా	2-26	సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి తం. ఎల్లారెడ్డి	సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి తం. ఎల్లారెడ్డి	10-వేప
			పేరుక మల్లయ్య	పేరుక మల్లయ్య	
			అర్వ వెంకటేశం తం. మల్లయ్య	అర్వ వెంకటేశం తం. మల్లయ్య	1-వాటర్ ట్యాంక్
			సామినేని గంగమ్మ	సామినేని గంగమ్మ	38-టేకు
			వోడ్నాల లక్ష్మణ్ తం. రామయ్య	వోడ్నాల లక్ష్మణ్ తం. రామయ్య	1-సీతాఫలం
			వోడ్నాల రాజు తం. రామయ్య	వోడ్నాల రాజు తం. రామయ్య	1-వ్యవసాయ బావి
			వోడ్నాల లక్ష్మి	వోడ్నాల లక్ష్మి	1-నమిలినార
			శ్రీరాముల రమాదేవి భ. మల్లేశం	శ్రీరాముల రమాదేవి భ. మల్లేశం	
			శ్రీరాముల మల్లేశం తం. నారాయణ	శ్రీరాముల మల్లేశం తం. నారాయణ	
			శ్రీరాముల రవీందర్ తం. నారాయణ	శ్రీరాముల రవీందర్ తం. నారాయణ	
			శ్రీరాముల మధు తం. నారాయణ	శ్రీరాముల మధు తం. నారాయణ	
			బొట్ల అంజయ్య	బొట్ల అంజయ్య	1-పాటశాల భవనము
520	మెట్టా/పట్టా	1-16	మాదిశెట్టి మల్లయ్య	మాదిశెట్టి మల్లయ్య	
			కొత్త భాగ్యమ్మ	కొత్త భాగ్యమ్మ	(నిర్మాణములో ఉన్న రెండు అంతస్తుల భవనము పాక్షికంగా)
			కుందనపల్లి లచ్చిరెడ్డి	కందునపల్లి లచ్చిరెడ్డి	
			ఎడవెల్లి కిష్టారెడ్డి	ఎడవెల్లి కిష్టారెడ్డి	
			ఎడవెల్లి మోహన్ రెడ్డి	ఎడవెల్లి మోహన్ రెడ్డి	1-ఆర్.సి.సి భవనము
			ఎడవెల్లి రవీందర్ రెడ్డి	ఎడవెల్లి రవీందర్ రెడ్డి	6-శటర్ రూములు
			మొట్టల లస్మయ్య	మొట్టల లస్మయ్య	
			ఇరుమల్ల కొమురయ్య	ఇరుమల్ల కొమురయ్య	
			బైరి ఎల్లయ్య	బైరి ఎల్లయ్య	
			గుడి మహేందర్ రెడ్డి	గుడి మహేందర్ రెడ్డి	
			శీలం రవీందర్ రెడ్డి	శీలం రవీందర్ రెడ్డి	
			అజీర్ యూసుమియా	అజీర్ యూసుమియా	
			బైరి విజయ	బైరి విజయ	
			గంగిలి రజిత	గంగిలి రజిత	
			ఒడ్నాల లచ్చయ్య	ఒడ్నాల లచ్చయ్య	
			పిట్టల రాములు	పిట్టల రాములు	
			పిట్టల రాజయ్య	పిట్టల రాజయ్య	
521	మెట్ట/పట్టా	1-35 1/2	గొంటి ఉర్మిళ భ. వెంకట్ రామయ్య	గొంటి ఉర్మిళ భ. వెంకట్ రామయ్య	55-టేకు 1-తుమ్మ
			గొంటి లక్ష్మణ్ తం. వెంకట్ రామయ్య	గొంటి లక్ష్మణ్ తం. వెంకట్ రామయ్య	1-చింత 1-పెద్ద
			గొంటి లక్ష్మి భర్త : రాజు	గొంటి లక్ష్మి భ. రాజు	మాను చెట్టు
523	మెట్టా/పట్టా	2-21	సత్తు కిష్టయ్య	సత్తు కిష్టయ్య	2-చిన్న వేప చెట్లు
			ఒడ్నాల రాంరెడ్డి	ఒడ్నాల రాంరెడ్డి	2-తుమ్మ
			రాసూరి మల్లేశం తం. రాజయ్య	రాసూరి మల్లేశం తం. రాజయ్య	1-ఆర్‌సిసి ఇల్లు,
			సత్తు లచ్చుమ్మ భ. కిష్టయ్య	సత్తు లచ్చుమ్మ భ. కిష్టయ్య	1-కూలింగ్ రూఫ్ షీట్ తో ఇల్లు
			రాసూరి కిషన్ తం. రాజయ్య	రాసూరి కిషన్ తం. రాజయ్య	1-బోర్‌బావి
			రాధారపు కొమురయ్య తం. మల్లయ్య	రాధారపు కొమురయ్య తం. మల్లయ్య	1-వ్యవసాయ భావి
			ఇటుకల కాంతమ్మ	సారబొద్దుల నీలమ్మ భ. లచ్చిరెడ్డి	25-వేప 1-మర్రిచెట్టు
524	మెట్టా/పట్టా	0-29	వోడ్నాల జగన్ మోహన్ రెడ్డి తం. ఆశాలు	వోడ్నాల జగన్‌మోహన్‌రెడ్డి తం. ఆశాలు	1-సేంది
			వోడ్నాల రాంరెడ్డి	వోడ్నాల రాంరెడ్డి	
			సత్తు లింగమ్మ భ. కిష్టయ్య	సత్తు లింగమ్మ భ. కిష్టయ్య	
525	మెట్టా/పట్టా	1-23	ఒడ్నాల అంజనేయులు తం. వీరయ్య	ఒడ్నాల అంజనేయులు తం. వీరయ్య	80-మామిడి
526	మెట్ట/పట్టా	1-13	ఒడ్నాల వరమ్మ భ. ఆశాలు	ఒడ్నాల వరమ్మ భ. ఆశాలు	65-మామిడి
539	మెట్ట/పట్టా	0-01 1/2	అంబటి నర్సయ్య తం. వెంకట్ రామయ్య	అంబటి నర్సయ్య తం. వెంకట్ రామయ్య	1-వేప 1-తుమ్మ
			కలకుంట్ల తిరుమల్ కుమార్ తం. లక్ష్మారెడ్డి	కలకుంట్ల తిరుమల్ కుమార్ తం. లక్ష్మారెడ్డి	
			కశవేని రాములు	కశవేని రాములు	
			సరిపెల్లి దేవమ్మ భ. రాములు	సరిపెల్లి దేవమ్మ భ. రాములు	
			మంచకట్ల కిరణ్ తం. వెంకటష్	మంచకట్ల కిరణ్ తం. వెంకటేష్	
			ఉడుత లక్ష్మానారాయణ తం. రామయ్య	ఉడుత లక్ష్మినారాయణ తం. రామయ్య	
			కలకుంట్ల లక్ష్మి భ. లక్ష్మారెడ్డి	కలకుంట్ల లక్ష్మి భ. లక్ష్మారెడ్డి	
			ఆకుల దినేష్	ఆకుల దినేష్	
			ఇప్పలపల్లి రాజయ్య	ఇప్పలపల్లి రాజయ్య	
			ఇప్పలపల్లి లక్ష్మిపతి	ఇప్పలపల్లి లక్ష్మిపతి	
			ఐట్ల సాగర్	ఐట్ల సాగర్	
			ఇప్పలపల్లి మధుసూధన్	ఇప్పలపల్లి మధుసూధన్	
513	మెట్ట/ప్రభుత్వ	0-16	రోడ్డు	రోడ్డు	
	మొత్తం విస్తీర్ణం	**18-10**			

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టము, 2016 (చట్టము నెం 21/2017) ద్వారా సవరించబడిన, భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము, 2013, (కేంద్ర చట్టము నెం.30/2013) సెక్షన్ 11(1) ప్రకారము, సంబంధిత భూ యజమానులందరికి తెలియజేయుటకు గాను జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ విభాగము-VI ఎల్.ఎం.డి.కాలనీ, కరీంనగర్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనఖీ చేసుకోవచ్చును.

సదరు చట్టములోని సెక్షన్ 12 ననుసరించి, తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్, కరీంనగర్ గారు భూసేకరణ అధికారి / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) విభాగం-VI, ఎల్.ఎం.డి. కాలనీ, కరీంనగర్ గారిని గాని, వారి సిబ్బంది గారలను గాని సదరు భూమిలో ప్రవేశించి, సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి అనుమతి లేకుండ, ఇట్టి ప్రకటన జారి చేసిన తేది నుండి, షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల, మరియు నష్టపరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారము కొరకు ప్రభావితమైన / ప్రయోజనము గల వ్యక్తులందరూ, సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి. ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేది నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారికి /ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ విభాగము VI ఎల్.ఎం.డి.కాలనీ, కరీంనగర్ గారికి లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ విభాగం -VI, ఎల్.ఎం.డి కాలనీ, కరీంనగర్	సం/-సంయుక్త కలెక్టర్ కరీంనగర్	సం/- జిల్లా కలెక్టర్ కరీంనగర్

అప్పుల బాధతో జనగామ జిల్లా నర్మెట మండలం బొమ్మాకూర్ శివారు రాళ్లబాయితండాకు చెందిన రైతు నునావత్ లక్ష్మణ్(40) ఆత్మహత్య చేసుకున్నాడు. లక్ష్మణ్ తనకున్న రెండెకరాలకు తోడు అప్పుచేసి మరో రెండెకరాల భూమిని కోనుగోలు చేశాడు. అయితే రెండు సంవత్సరాల నుంచి పంటలు సక్రమంగా పండలేదు. ఈ క్రమంలో అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపం చెంది మంగళవారం పురుగు మందు తాగాడు. - నర్మెట

తెలంగాణ ప్రభుత్వం

సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, PR సర్కిల్, కరీంనగర్

సవరణ నం.1, తేది: 19.08.2017

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

182 నుండి 183/SE/టెండర్స్/2017-18 **తేది: 01.08.2017**

చదువుకోవల్సినది: బిడ్ దాఖలు ప్రారంభ తేది & ముగింపు తేది: 30.08.2017 నుండి 06.09.2017. తదుపరి వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.inలో చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, PR సర్కిల్, కరీంనగర్

DIPR RO No.1454/CL/ADVT/1/1/2017-18 Dt: 29.08.2017

తిరుమల తిరుపతి దేవస్థానములు: SE-I సర్కిల్: తిరుపతి

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

Adv.No. 13/TA/SE-I/TTD/TPT/2017-18 **తేది: 29.08.2017**

దిగువ NIT నం.ల ప్రకారం SE-I సర్కిల్‌లో ఎనిమిది (8) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై ఇ-టెండర్లు కోరబడుచున్నవి.

SE-I	NIT. No. 29 నుండి 31/SE-I/TTD/2017-18	(03 పనులు)
E.E-VII	NIT. No. 31 to 34/EE-VII/2017-18	(04 పనులు)
E.E-XV	NIT. No. 8/EE-XV/2017-18	(01 పని)

వివరాల కొరకు **www.tirupati.org** లేదా **www.tirumala.org**కు లాగాన్ అవ్వండి. పని వివరాల కొరకు **https://tender.apeprocurement.gov.in**కు లాగాన్ అవ్వండి.

సం/- కార్యనిర్వహణాధికారి

Roc No. PR4/1239/Adv.No. 197/PRO/2017, తేది: 29.08.2017

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED

(A Government Company)

R.O : Kothagudem Collieries - 507101, Telangana.

e-Procurement TENDER NOTICE

Tender has been published for the following works through e-procurement and for details. Please visit - **https://tender.eprocurement.gov.in** or **http://www.scclmines.com**

Tender Notice No. - Name of the work-ECV-Last Date & Time for submission of bids

CRP/CVL/SRP/TN-17/2017-18 Dt. 24-08-2017 - Maintenance of LTC plant siding served by Mancherial Railway station on Kazipet-Ballarsha section of SC Railways for the years 2017-18 and 2018-19 in Srirampur area, Mancherial Dist, T.S. - Rs. **1,24,15,795/-** Dt. **07-09-2017** upto **04.30 PM**

CRP/CVL/SRP/TN-18/2017-18, Dt. 25-08-2017 - Construction of Indoor and Outdoor Substation for shifting of Guttedarpalli Substation at SRP-OCP in Srirampur Area, Mancherial Dist, T.S-Rs. **51,36,515/-** Dt. **11-09-2017** upto **04.30 PM**

PR/10/2017-18/CRP(CVL)/SLK/63 **General Manager (Civil)**

తెలంగాణ ప్రభుత్వం

ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం. MD/TSEWIDC/NIT/89 నుండి 99/2017-18, తేది: 26.08.2017

మొదటి పిలుపులో మాత్రమే ఏదేని రాష్ట్ర ప్రభుత్వం/భారత ప్రభుత్వ పరిశ్రమల శాఖచే జారీ చేయబడిన చెల్లుబాటులో గల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్/లైసెన్స్ కలిగిన భారత సంతతికి చెందిన తయారీదారులు/తయారీ యూనిట్లు/కంపెనీలు/అధీకృత డీలర్ల నుండి రూ. 15.00 లక్షల నుండి రూ. 50.00 లక్షల వరకు వ్యయంతో తెలంగాణ రాష్ట్రంలోని (6) జిల్లాలలో గల నూతనంగా నెలకొల్పబడిన (6) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు ల్యాబ్ ఎక్విప్‌మెంట్ సేకరించుటకు జాతీయ పోటీ బిడ్డింగ్ (NCB)పై **టెండర్లు** కోరబడుచున్నవి. **టెండర్ల స్వీకరణకు చివరి తేది:** 18.09.2017న సా.4.00 గం.వరకు. **తదుపరి వివరాలకు www.eprocurement.gov.in** దర్శించండి (లేదా) సంప్రదించండి: మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం, TSEWIDC, హైదరాబాద్ (LB స్టేడియం ఎదురుగా, హైదరాబాద్) (లేదా) సంప్రదించండి: 8374446435.

సం/- చీఫ్ ఇంజినీర్, TSEWIDC, హైదరాబాద్

DIPR No.248PP/CL/ADVT/1/1/2017-18, తేది: 29.08.2017



భిక్కనూరులో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న జూపల్లి, పోచారం

ప్రజలను పట్టించుకోని గత ప్రభుత్వాలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- అభివద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం: ఎంపీ కవిత

భిక్కనూరు/నందిపేట, ఆగస్టు 29: గత ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏమి కావాలో పట్టించుకున్న పాపన పోలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, ప్రభుత్వ విప్ గంప గోవర్దన్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సరిగ్గా పని చేసి ఉంటే మనకు ప్రస్తుతం కష్టాలు ఉండేవి కాదన్నారు. అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయశాఖకు రూ.500 కోట్లను కేటాయించనున్నట్లు మంత్రి పోచారం తెలిపారు. గ్రామాల్లో రైతు సర్వే కొనసాగుతోందని, త్వరలోనే రైతు సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికే ప్రభుత్వం కాళేశ్వరం పథకాన్ని చేపట్టిందని ఎంపీ కల్వకంట్ల కవిత అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలో వివిధ అభివృద్ధి పథకాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతోనే సాధ్యమని అన్నారు.

దేశంలో మేడిపండు పాలన

- అన్నాబాహుసాఠే జయంతి వేడుకల్లో మందకృష్ణ



ఉట్నూర్, ఆగస్టు 29: దేశంలో ప్రభుత్వాల పాలన మేడిపండును తలపిస్తోందని, ప్రజల హక్కుల కోసం సామాజిక ఉద్యమాలు నడిపించిన మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో నిర్వహించిన భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నాబాపూ సాఠే 97వ జయంతి ఉత్సవాలలో మాట్లాడుతూ దళిత బహుజన పీడిత జనులను క్రాంతి పథంలో నడిపించిన మహోన్నత వ్యక్తి అన్నాబాహుసాఠే అని కొనియాడారు. ఓబీసీలు అడగకముందే ప్రభుత్వాలు అన్నీ ఇస్తున్నాయని, దశాబ్దాలుగా వర్గీకరణ ఉద్యమాలు చేస్తున్నా స్పందించడం లేదని ఆరోపించారు. దళితుల అభివృద్ధి కోసం అనుకున్నంతగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని, వర్గీకరణ జరిగితేనే దళితులందరికీ న్యాయం జరుగుతుందని, దాని కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

దండుకోవడానికే రైతు సమన్వయ సమితులు

- జీవోకు వ్యతిరేకంగా కోర్టుకు వెళతాం: రేవూరి



మాట్లాడుతున్న రేవూరి

హన్మకొండ: అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని స్థాయిల్లో ప్రజాధనాన్ని దండుకోవడానికే రైతు సమన్వయ సమితులని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. సమితులను రైతులతో ఎన్నుకోవడం కాకుండా నామినేషన్ పద్ధతిలో ఏర్పాటు చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఇదేనన్నారు. హన్మకొండలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సమితులకు కోఆర్డినేటర్లు, సభ్యులను నామినేషన్ ద్వారా నియమించే అధికారం మంత్రులు, ప్రజాప్రతినిధులకు లేదన్నారు. వీటిని అధికార పార్టీ కార్యకర్తలతో నింపివేయాలని చూస్తున్నట్టు కనిపిస్తోందన్నారు. ఇలా ఏర్పాటయ్యే సమితులు రైతుల సంక్షేమం పక్కనబెట్టి ప్రభుత్వం ద్వారా అందే నిధులను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. సమితుల ఏర్పాటుకు జారీ అయిన జీవో పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, దీనికి వ్యతిరేకంగా కోర్టుకు వెళతామన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ మల్లేశం మాట్లాడుతూ గత మూడేళ్ల పాలనలో సీఎం కేసీఆర్‌వి దోచుకునే ప్రణాళికలే తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు.

ఏఎస్పీ ఎదుట ఇద్దరు మావోల లొంగుబాటు

ఏటూరునాగారం రూరల్: ఇద్దరు మావోయిస్టులు ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏఎస్పీ తన కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా సింగంపల్లి గ్రామానికి చెందిన మిలీషియా ప్లాటూన్ సెక్షన్ కమాండర్ పోడియం లక్కు, సభ్యురాలు సోడి లక్ష్మి పోలీసులకు లొంగిపోయారు. పోడియం లక్కు 2011లో సీపీఐ (మావోయిస్టు పార్టీ)లో మిలీషియా సభ్యుడిగా చేరి, 2014లో మిలీషియా ప్లాటూన్ సెక్షన్ కమాండర్‌గా ప్రమోషన్ పొంది 2016 నుంచి ఊసూర్ కమాండర్ రమేష్ ఆధ్వర్యంలో పనిచేశాడు. సోడి లక్ష్మి 2016లో మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యురాలిగా చేరింది. వీరిద్దరిపై పలు కేసులున్నాయి.

కేయూలో రెండో రోజు న్యాక్ పర్యటన

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్(న్యాక్) పర్యటన మంగళవారం రెండో రోజు ముమ్మరంగా సాగింది. బృందానికి నేతృత్వం వహిస్తున్న ఎన్‌సీ గౌతమ్ వర్సిటీలోని అన్ని విభాగాలను సందర్శించారు. న్యాక్ బాధ్యులు రెండు గ్రూపులుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పర్యటన సాగించారు. రసాయన శాస్త్ర విభాగం, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ విభాగం, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, స్పోర్ట్స్ విభాగంతో పాటు హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీ విభాగాలను పరిశీలించారు.



జానపద కళలను బతికించుకుని, ఆ కళలకు పూర్వ వైభవం తేవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతీమీనా కోరారు. ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్‌లో మంగళవారం తెలంగాణ భాష సంస్కృతిక శాఖ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో జానపద కళా జాతర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిందుయక్షగానం, చిరుతల భజన, బేతాలుడి కథ, తదితర 50 బృందాలు ప్రదర్శించిన కళా రూపాలు ఆకట్టుకున్నాయి - మహబూబాబాద్ అగ్రికల్చర్

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF T.S. LTD.

e-Procurement Tender Notice (Paper Notification)

TSSPDCL, intends to procure 3 Φ 63 KVA Aluminium wound DTRs, 34 Sq.mm AAA Conductor, 11KV, 3Cx185+70 Sq.mm XLPE AB Cable, 3Cx70+16+50 Sq.mm LT XLPE AB Cable, 1C x 120 Sq.mm LT XLPE Cable, 3Cx16+25 Sq.mm LT AB XLPE Cable, 3.5C x 185 Sq.mm LT XLPE Cable, 2C, 4C, 10C of 2.5 Sq.mm Copper Control Cable on e-procurement platform.

For further details, please visit www.tssouthernpower.com and www.eprocurement.gov.in

Phone: 040-2343 1035, 1360, Fax : 040-2343 1034.

(Sd/-) (M. BALARAJU) CHIEF GENERAL MANAGER (P&MM)

ANDHRA PRADESH TOURISM DEVELOPMENT CORPORATION LIMITED

aptdc

D.No.17-55-2 to 4, 5th Floor, Near CGO Complex, 2nd Road, Industrial Estate, Auto Nagar, Vijayawada - 500 007

Tender Notice No. APTDC/WFSL/W1/20/2017, Dt. 30.08.2017

A	APTDC invites sealed Request for Proposals (RFPs) establish the adventure activities in identified locations in Andhra Pradesh (under various categories) at Srisailam in Kurnool District, Kondapalli in Krishna District, Sitanagaram Hill in Guntur District and Rushikonda in Visakhpatnam District Andhra Pradesh from reputed companies / franchies
B	The RFPs can be downloaded at **"www.aptdc.gov.in", Important Dates: Downloading of RFP : 30.08.2017 (10:30AM) to 12.09.2017 (5.00 PM), Prebid meeting: 06.09.2017 (3:00 PM), Bid Submission date: 13.09.2017 (5:00 PM)**
C	**For Further details, Please contact: 09666663498 (G Ramakrishna)**

General Manager (WF&SL)

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG

Tender Notice No.25/2017-18/SWM/CE(GVMC)/SE(W)/EE-IV/EE-V/EE-VII/DB/Dt:29-08-2017

01. Number of Works	: 3 Nos
02. Value of Works (ECV)	: Rs.121,37,23,421.00
03. Down Loading Starting Date	: 01-09-2017 @ 5.00 P.M.
04. Down Loading End Date	: 18-09-2017 @ 3.00 P.M.
05. Last date of submission of Bid	: 18-09-2017 @ 4.00 P.M.
06. Date of Technical Bid opening Date	: 18-09-2017 @ 5.00 P.M
07. Date of Price Bid opening Date	: 22-09-2017 @ 5.00 P.M

Note: For any other details required in respect of above tender notice, Please contact **SE-III** before applying for tender schedules and vist us: @ **www.apeprocurement.gov.in.**

Chief Engineer

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ విభాగము

(జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము, కరీంనగర్)

ప్రొ. నెం. జి1/2110/2017 తేది : 25-08-2017

ఫారము -సి

(భూసేకరణ పునరుపాధి/పునరావాస కల్పనకు పారదర్శకత&హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టము, 2016 (చట్టము నెం. 21/2017) ద్వారా సవరించబడిన. కేంద్ర భూసేకరణ చట్టము, 2013 (చట్టము నెం. 30/2013) సెక్షన్ 11(1) క్రమము మరియు 10ఎ మినహాయింపు ననుసరించి (రూల్ 6/12 ,చూడుము)

ప్రకటన

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలము దుద్దెనపల్లి గ్రామ పరిధిలో గల, ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన భూమి విస్తీర్ణము (1.24) ఎకరముల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా మధ్య మానేరు రిజర్వాయర్ కుడి కాలువ యొక్క 10ఎల్ మైనర్ యొక్క 1ఎల్ సబ్ మైనర్ కిలోమీటరు 0.000 నుండి కిలోమీటర్ 0.366 వరకు తవ్వుట కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామము : దుద్దెనపల్లి మండలము : సైదాపూర్ జిల్లా : కరీంనగర్

సర్వే నెం	భూమి రకం (మెట్టా/తరి/మొ), భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ)	భూ సేకరణ చేయు విస్తీర్ణం (ఎకరములలో)	పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా	అనుభవదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా	ఇతర వివరములు (నిర్మాణములు, చెట్లు, వగైరా)
1	2	3	4	5	6
622	మెట్ట/పట్టా	0.10	చాద రజని భర్త: వీరారెడ్డి	చాద రజని భర్త: వీరారెడ్డి	
623	మెట్ట/పట్టా	0.10	చాద కొండాల్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి	చాద కొండాల్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి	పైప్‌లైన్
			చాద చైతన్య తండ్రి: కొండాల్‌రెడ్డి	చాద చైతన్య తండ్రి: కొండాల్‌రెడ్డి	
624	మెట్ట/పట్టా	0.03	చాద కొండాల్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి	చాద కొండాల్‌రెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి	నీటి సంపు పైప్‌లైన్ (2) వేప
			తోట్ల సాంబయ్య తండ్రి:లింగయ్య	తోట్ల సాంబయ్య తండ్రి:లింగయ్య	
			చాద రాజిరెడ్డి తండ్రి: లింగారెడ్డి	చాద రాజిరెడ్డి తండ్రి: లింగారెడ్డి	
625	మెట్ట/పట్టా	1.00	తోట్ల సాంబయ్య తండ్రి:లింగయ్య	తోట్ల సాంబయ్య తండ్రి:లింగయ్య	
			కామిడి రాజిరెడ్డి తండ్రి: రాజిరెడ్డి	కామిడి రాజిరెడ్డి తండ్రి: రాజిరెడ్డి	(2) వేప చెట్లు
			చాద రాజిరెడ్డి తండ్రి:వీరారెడ్డి	చాద రాజిరెడ్డి తండ్రి:వీరారెడ్డి	
			చాద గణపతిరెడ్డి తండ్రి: మల్లారెడ్డి	చాద గణపతిరెడ్డి తండ్రి: మల్లారెడ్డి	(2) వేపచెట్లు (2) తుమ్మచెట్లు (2) మోతుకు చెట్లు
			చాద లింగారెడ్డి తండ్రి: రాజిరెడ్డి	చాద బుచ్చిమల్లారెడ్డి తండ్రి:	
			వగైరా	వగైరా	
626	మెట్ట/పట్టా	0.01	కామిడి రాజిరెడ్డి తండ్రి: .రాజిరెడ్డి	కామిడి రాజిరెడ్డి తండ్రి: .రాజిరెడ్డి	(2) మోతుకు చెట్లు
			కామిడి దేవేందర్‌రెడ్డి తండ్రి: రాజిరెడ్డి	కామిడి దేవేందర్‌రెడ్డి తండ్రి: రాజిరెడ్డి	
			చాద రాజిరెడ్డి తండ్రి: వీరారెడ్డి	చాద రాజిరెడ్డి తండ్రి: వీరారెడ్డి	
			చాద గణపతిరెడ్డి తండ్రి: మల్లారెడ్డి	చాద గణపతిరెడ్డి తండ్రి: మల్లారెడ్డి	
			చాద గణపతిరెడ్డి తండ్రి: మల్లారెడ్డి	చాద బుచ్చిమల్లారెడ్డి	
	మొత్తం	**1.24**			

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టము, 2016 (చట్టము నెం 21/2017) ద్వారా సవరించబడిన, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము, 2013 (కేంద్ర చట్టము నెం. 30/2013) సెక్షన్ 11(1) ప్రకారము సంబంధిత భూ యాజమానులందరికి తెలియజేయుటకు గాను జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, కరీంనగర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజురాబాద్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు, ఏదైనా పని దినములందు కార్యాలయ వేళలలో తనఖీ చేసుకోవచ్చును.

సదరు చట్టములోని సెక్షన్ 12 ననుసరించి, తెలంగాణ ప్రభుత్వము / కలెక్టర్, కరీంనగర్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజురాబాద్ గారిని గాని, వారి సిబ్బంది గారలను గాని సదరు భూమిలో ప్రవేశించి, సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారి అనుమతి లేకుండ, ఇట్టి ప్రకటన జారి చేసిన తేది నుండి, షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల, మరియు నష్టపరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారము కొరకు ప్రభావితమైన / ప్రయోజనము గల వ్యక్తులందరూ, సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి. ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేది నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, కరీంనగర్ గారికి / రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజురాబాద్ గారికి లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి హుజురాబాద్	సం/-సంయుక్త కలెక్టర్ కరీంనగర్	సం/-జిల్లా కలెక్టర్ కరీంనగర్

ప్రజల బలహీనతలు పునాదిగా గుర్మీత్ సింగ్ వంటి బాబాలు పుట్టుకొస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు అటువంటి వారిని కాపాడుకొస్తుంటారు. డేరా సచ్చా సౌదా అధినేతను న్యాయస్థానం దోషిగా నిర్ధారించగానే హర్యానాలో సాగిన తీవ్రమైన హింసను గమనించినప్పుడు, పాలకులు శాంతిభద్రతలను కూడా ఓట్లలోనే కొలుస్తారని అర్థమవుతుంది. పదిమంది ఒకచోట గుమిగూడగానే చిందులు తొక్కే పోలీసు వ్యవస్థకు లక్షలాది మంది శిష్యగణం ఉన్న ఒకవ్యక్తికి సంబంధించిన తీర్పు ఎంతటి తీవ్రమైనదో తెలియకపోదు. హర్యానా ప్రభుత్వం ప్రదర్శించిన ఉదాసీనతకు భయం కారణం కావచ్చును, లేదా హింసతో అప్రదిష్టపాలైన గుర్మీత్ సంస్థను నాశనం చేయాలన్న లక్ష్యమైనా ఉండవచ్చును.

దశాబ్దన్నర క్రితం నేరం గుర్మీత్‌ను జైలుపాలేసింది. కోర్టు తీర్పుతో ఆయన ఒక రేపిస్టు, సాడిస్టుగా తేలిపోయాడు. ఇంతకాలం హారతులు అందుకున్న ఈ వ్యక్తి గురించి ఇప్పుడు మీడియా విచిత్రమైన, విశేషమైన కథలు చెబుతున్నది. వందలాది ఎకరాల భూములు, ఆస్తుల గురించి మాత్రమే కాదు, అతడి వికృత చేష్టలంటూ మరెన్నో అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. పదిహేనేళ్ళ క్రితం అతడి బారినపడిన ఇద్దరు యువతులు అప్పటి ప్రధానికి లేఖరాస్తే, అది సీబీఐ చేతికి చేరి దర్యాప్తు జరిగితే శిక్షపడటానికి ఇంతకాలం పట్టింది. ఒక అరడజను మంది ప్రాణాలకు తెగించి పనిచేస్తే కానీ ఈ బాబా నేరాలకు శిక్షపడలేదు. ఇంతలోగా గుర్మీత్ అదేశాల మేరకు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో కొందరు హతమైపోయారు. గుర్మీత్ ఎటువంటివాడో పాలకులకు తెలుసు. కానీ, వారి దృష్టిలో ఓట్లకంటే మరేదీ ముఖ్యం కాదు. న్యాయస్థానాలు ఆదేశించినా కాలు కదపనివారు తమకు తాముగా ముందే కదిలి ఆపన్నులను ఆదుకుంటారని అనుకోవడం అవివేకం. గుర్మీత్ ముందు వరుస ప్రభుత్వాలు సాగిలబడ్డాయి. ప్రధాని నుంచి ప్రస్తుత రాష్ట్ర పాలకుడి వరకూ అందరూ ఆయనను కీర్తించి, కీర్తించి మరింత పెంచి తద్వారా ఓట్లు దండుకోవాలని చూసినవారే. సీబీఐ తన పని ఆరంభించిన తరువాతైనా నాయకుల వైఖరిలో మార్పు వచ్చివుంటే ఈ పదిహేనేళ్ళ కాలంలో గుర్మీత్ అక్రమాలకు కాస్తంత అడ్డూ అపూ ఉండేదేమో. ఆ సంస్థ స్వచ్ఛంద సేవలను, బహిరంగ

భక్తి–భయం

కార్యక్రమాలను అనుమతిస్తూనే, ప్రభుత్వ వ్యవస్థలు తనమీద ఒక కన్నేసి వుంచాల్సింది. భయం కనుక ఉంటే అతడు ఇష్టారాజ్యంగా వ్యవహరించగలిగేవాడు కాదు. పాలకులు ప్రణమిల్లుతున్నందున అతను మించిన శక్తిమంతుడిగా మారిపోయాడు. ప్రభుత్వ వ్యవస్థలన్నీ భజన చేస్తుండటంతో అనుకున్నదల్లా చేయగలిగాడు, అపాయిత్యాలకు పాల్పడ్డాడు.

విశ్వాసం పేరిట సాగే హింసను సహించేది లేదని ప్రధాని ఓ హెచ్చరిక చేశారు. సామాన్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదనీ దానిని గౌరవించాల్సిందేననీ ఆ వ్యాఖ్య అర్థం. గుర్మీత్ వ్యవహారంలో హర్యానా ప్రభుత్వం చట్టానికి చేతులుకట్టేయడం నలభైమంది మరణానికి కారణమైంది. అది తన కర్తవ్యాన్ని నెరవేర్చనందున కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగింది. వ్యక్తులు కాక, చట్టాలు గౌరవించి వుంటే ఈ మానవ హననం జరిగి వుండేది కాదు. డేరా బాబానే కాదు, ఆయన భక్తజనాన్ని నిలువరించడానికి కూడా భయపడ్డారంటే చట్టాలపట్ల పాలకులకు ఎంత గౌరవం ఉన్నదో తెలుస్తున్నది. చట్టాలంటే భయం ఉన్నా బాబా భక్తులు ఇంతటి విధ్వంసానికి తెగబడేవారు కాదు. శిక్ష ఖరారు చేయడానికి న్యాయస్థానమే జైలుకు తరలడం, న్యాయమూర్తి హెలికాప్టర్‌లో దిగడం, రెండు రాష్ట్రాలనూ మిలటరీ దిగ్బంధించడం, ఇంటర్నెట్ సేవలను ఎత్తివేయడం వంటి చర్యలు ఈ హింసోన్మాదానికి సమస్త వ్యవస్థలు ఎంతగా వొణికిపోయాయో తెలియచెబుతున్నది. చట్టాన్ని గుప్పిట్లోకి తీసుకోవద్దంటూ ప్రజలను హెచ్చరిస్తున్న ప్రధానికి తన ముఖ్యమంత్రి చట్టాన్ని ఉల్లంఘించిన విషయం కనిపించలేదు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని హైకోర్టు దులిపేసినా, తనను కూడా తప్పుపట్టినా ప్రధానికి పట్టలేదు. బాధ్యత విస్మరించిన ఖట్టర్‌తో రాజీనామా చేయించవలసింది పోయి, ఆయనను సమర్థుడంటూ ప్రశంసించడం ఆశ్చర్యకరం. మాటల్లో వినిపించే విలువలు చేతల్లో చూపించకుండా ప్రజలు మాత్రం వాటిని పాటించాలని కోరడంలో అర్థంలేదు. చట్టబద్ధతను ప్రధాని నిజంగా కాంక్షిస్తుంటే అది చర్యలో కనిపించివుండేది. హైకోర్టు భావించినట్టుగా ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శించిన నిర్లక్ష్యం, నిస్తేజం పూర్తిగా ఉద్దేశపూర్వకమైనది. తన అధికారాన్ని కాపాడుకోవడానికి ప్రజల ప్రాణాలను గాలికొదిలేసిన ఖట్టర్ ఎవరి ఆదేశాల మేరకు ఇంతటి అనైతికతకు పాల్పడ్డారో తెలుస్తూనే ఉన్నది. డేరా బాబా భక్తిని ఎంతగా ప్రబోధించాడో తెలియదు కానీ, ఆయన భయాన్నే ఆయుధంగా వాడుతున్నాడు. భక్తులను లొంగదీసుకోవడానికే కాదు, లక్షలాది మందిని పోగుచేసి న్యాయమూర్తినీ, న్యాయస్థానాలను దారికి తెచ్చుకోబోయాడు. చివరకు శిక్షపడినప్పుడు భోరుమన్నాడు. చట్టానికి అతీతులమని భావించే ఇటువంటి బాబాలకు అసలు సత్యం చెప్పవలసింది పాలకులే. ఎప్పటికప్పుడు వాటిని గుర్తుచేసివుంటే ఇంతటి ఘోరం జరిగేది కాదు.

డిజిటల్ నాయకులు!

శరవేగంగా విస్తరిస్తోన్న సమాచార సాంకేతిక విప్లవంలో పెరిగిపోతోన్న సామాజిక మాధ్యమాలు నేటి సమాజంలో కీలకపాత్ర వహిస్తున్నాయి. ప్రత్యేకించి ప్రవాసుల విషయానికొస్తే అగాధాన్ని పూడ్చడమే కాకుండా వారధిగా పనిచేస్తున్నాయని చెప్పవచ్చు. వేల మైళ్ళ దూరంలో వున్న సుదూర ఎడారుల నుంచి క్షణాల్లో తమ కుటుంబాలకు సమాచారమందిస్తూ తమ మంచి చెడుల విషయాన్ని చెప్పే అవకాశం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అతి సామాన్యులకూ కల్పించింది.

నాణేనికి మరోవైపు కూడా చూసి తీరాలి. సామాజిక మాధ్యమాల వినియోగంలో అనేక సందర్భాల్లో వాస్తవ విరుద్ధ సమాచారం విస్తృతంగా ప్రచారమవుతున్నది. అంతేకాదు చౌక బారు ప్రచారానికి సామాజిక మాధ్యమాలను వాడుకోవడం పెరిగిపోతోంది. సామాజిక మాధ్యమాల కారణాన ఇటీవల కాలంలో అనేక మంది డిజిటల్ నాయకులు పుట్టుకొస్తున్నారు. చావు కబురు వచ్చిందంటే చాలు పండుగ వచ్చినట్టుగా వీరు మురిసిపోతారు! శవాల మీద పేలాలు ఏరుకొనే తరహా వ్యక్తులు ఈ నాయకమ్మన్యులు అనడం సత్యదూరం కాదు. దేశం కాని దేశంలో ప్రాణాలు కోల్పోయిన వారి శవాల చుట్టూ తిరుగుతూ ప్రచారం చేయించుకోవడం ప్రారంభిస్తారు. వీరు వ్యవహరించే తీరు ఎంతైనా జుగుప్స కల్గిస్తోంది. చనిపోయిన వారి ఆత్మీయులు విషాదంలో మునిగి ఉంటే ఈ నాయక మహాశయులు మాత్రం ఫోటో ఫోజులకై పాకులాడుతుంటారు! పైగా ఉద్యోగపరమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యుల ద్వారా బలవంతంగా ఫేస్‌బుక్‌లో జై కొట్టించుకుంటారు. ఈ యావ ఇటీవల మరీ పెరిగిపోయింది. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఎలాంటి పనిచేయకుండా కేవలం ప్రచారంతో అదరగొట్టడం ఈ డిజిటల్ నాయకుల ప్రత్యేకత!

దుబాయి నగరంలో సామాజిక సేవల పేరిట వ్యాపారాలు చేసుకొంటున్న వారికి కొదవ లేదు. ఫేస్‌బుక్ ద్వారా వీలయినంతగా మార్కెట్ చేసుకొంటారు. నష్టపరిహారమే ధ్యేయంగా పనిచేసే ఈ డిజిటల్ నాయకులకు ఇటు తెలంగాణలోను, అటు ఆంధ్రప్రదేశ్‌లోను కమీషన్ ఏజెంట్లు ఉన్నారు.

ముగ్గురు చిన్నపిల్లల తండ్రి ఒకరు ఇటీవల విషాదకర పరిస్థితులలో మరణించాడు. మృతుని బంధువులు ఏడ్చుకొంటూ దూర ప్రాంతాల నుండి వచ్చి మరణకేసుకు సంబంధించిన అధికార ప్రక్రియలు పూర్తిచేయడానికి అవసరమైన సహాయం కొరకు తిరుగుతుండగా తెలంగాణకు చెందిన ఒక నాయకుడు తారసపడ్డాడు. మృతుడు వీసా కొరకు చేసిన బాకీ కూడా తీరలేదని అతని ఆర్థిక పరిస్థితిపై విచారం వ్యక్తంచేయగా సదరునాయకుడు మీరు ఏమీ చేయాల్సిన అవసరం లేదు, మొత్తం మేం చేస్తాం, మీరు కెమెరా ముందు మమ్ములను ప్రశంసిస్తూ రెండు నిమిషాలు మాట్లాడాలని కోరాడు. మరో నాయకుడైతే ఏకంగా, ఒక యువవితంతువుకు పునర్వివాహం చేయిస్తానని ఆమె బంధువులకు ప్రతిపాదించాడు! దీనిపై పెద్ద గొడవ జరిగింది. మరో కేసులో స్వదేశానికి వెళ్ళడానికి మార్చురీలో సిద్ధంగా ఉన్న ఒక మృతదేహం వద్ద కొందరు నాయకులొచ్చి ఫోటో దిగారు. మృతుడి సోదరుడిని పక్కకు జరిపి మరీ ఫోటోదిగడం, వెంటనే తమ స్వస్థలానికి పంప డం మరుసటిరోజు అక్కడి పత్రికల్లో వార్త రావడం చకచకా జరిగిపోయింది.

దుబాయిలో అభాగ్యులకు సామాజిక సేవ పేరిట వ్యాపారాలు చేస్తున్న వారికి కొదవలేదు. అనారోగ్యంతో మరణిస్తే ఎవరూ ముందుకు రారు. అదే రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలిస్తే మాత్రం కాకుల్లా వాలుతారు. ఫేస్‌బుక్ ద్వారా వీలైనంత మార్కెట్ చేసుకొంటారు. నష్టపరిహారం ధ్యేయంగా పనిచేసే ఈ డిజిటల్ నాయకులకు ఇటు తెలంగాణలోను, అటు ఆంధ్రప్రదేశ్‌లోను కమీషన్ ఏజెంట్లు ఉన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక ఆకలితో అలమటిస్తూ సహాయం కొరకు ఆశానిరాశలతో తోచిన ప్రతి తలుపు తట్టే కొందరు ఆభాగ్యులకు ఒక నాయకుడు సోషల్ మీడియా ద్వారా అందుబాటులోకి వచ్చాడు. ఫలాన నాయకుల ద్వారా మీ కేసు విషయమై ఎంబసీపై ఒత్తిడి తీసుకొస్తున్నామంటూ అభయమిచ్చాడు. ఆ తరువాత, నాకు అవార్డు రావాలి, అందుకు మీరందరూ కలిసి ఫేస్‌బుక్‌లో లైక్ కొట్టడమే కాదు తనను పొగుడుతూ వీలైనంత మందికి షేర్ చేయి అంటూ హితోపదేశం చేశాడు.

భౌతికకాయాలను స్వదేశానికి తీసుకురావడంలో తనదొక రికార్డు అని చెప్పుకోనె మరో ప్రబుద్ధుడు శవాలను తెప్పిస్తానంటూ మృతుల కుటుంబీకుల నుంచి డబ్బు తీసుకొంటూ సహాయం చేస్తున్నట్లు పత్రికల్లో ప్రచారం చేసుకుంటున్నాడు. నాయకుడినని చెప్పుకొనే మరో వ్యక్తి, హైదరాబాద్ నుంచి ఉత్తర తెలంగాణకు వెళ్ళే గల్ఫ్ శవాలను ట్యాంకుబండ్‌పై ఆపి డప్పులతో ఊరేగించి స్థానిక నాయకులను తిడుతూ ఆ తర్వాత సాగనంపి మృతుల బంధువులకు కారు అద్దె చెల్లించడం జరుగుతోంది! ఇది సోషల్ మీడియా సాక్షిగా జరుగుతున్న తమాషా!

■ మొహమ్మద్ ఇర్ఫాన్
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

పీవీ పుణ్యమే చిన్న కమతాలు

సరిగ్గా 45 సంవత్సరాల క్రితం ఆగస్ట్ 30, 1972న, అప్పటి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో నాటి ముఖ్యమంత్రి, తెలంగాణ బిడ్డ, స్వర్గీయ పీవీ నరసింహారావు చరిత్రాత్మక భూసంస్కరణల బిల్లును ప్రవేశపెడుతూ చెప్పిన మాటలు, తదనంతర అమలు పరిణామాలు, ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల కనుగుణంగా చేపడుతున్న సమగ్ర భూ ప్రక్షాళన నేపథ్యంలో వెలుగులోకొచ్చిన భూకమతాల వివరాలు, ఒకదానికొకటి అన్వయించుకుని విశ్లేషణ చేస్తే ఆసక్తికర విషయాలు అవగాహనకొస్తాయి. నాటి పీవీ శాసనసభ ప్రసంగం, చర్చలో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలు అసలు సిసలైన భూసంస్కరణాభిలాషను ప్రతిబింబిస్తే, ప్రస్తుతం తెలంగాణలోని భూకమతాల లెక్కలు పరిశీలిస్తే, పీవీ గారి దూరదృష్టిని కళ్ళకు కనిపించే విధంగా వుంటాయి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ఏదైనా ప్రయోజనం చేకూరిందా అని భూతద్దం పెట్టుకుని వెతుక్కుంటే, బహుశా, పీవీ సీఎంగా వున్నప్పుడు అమలు చేసిన భూ సంస్కరణల ద్వారానే అన్న సమాధానం దొరుకుతుంది. రాష్ట్రంలో సుమారు 97 శాతం చిన్న–సన్న–మధ్యతరగతి కమతాలుండడం పీవీ చలవే!

ఉమ్మడి రాష్ట్రంలో, అప్పటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా, జాతీయ మార్గదర్శకాల నేపథ్యంలో, జూన్ 1, 1973 నుంచి భూసంస్కరణలు అమల్లోకి వచ్చాయి. ఆగస్ట్ 30, 1972న శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడానికి పూర్వరంగంలో అదే ఏడాది మే నెలలో ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా భూసంస్కరణలకు తెరదీసింది. భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలనీ, తద్వారా భూకమతాల్లో చోటుచేసుకున్న అసమానతలను తొలగించాలనీ, కుటుంబం యూనిట్‌గా సీలింగ్ నిర్ధారించాలనీ, "బంజర్"గా వ్యవహరించే ప్రభుత్వ భూములను పేదలకు పంచాలనీ, అంతవరకూ భూస్వాముల హక్కుభుక్తంలో వుంటూ మిగులు భూమిగా తేలనున్న లక్షలాది ఎకరాల భూమిని షెడ్యూల్డ్ కులాల–తెగల వారికి, బలహీన వర్గాల వారికి వ్యవసాయం కొరకు పంచాలనీ, వ్యవసాయ కూలీలకు ఉజ్జ్వల భవిష్యత్ కలిగించాలనీ, గ్రామీణ సామాజిక–ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలనీ, భూసంస్కరణల ఉద్దేశంగా బిల్లులో పేర్కొంది ప్రభుత్వం. వ్యవసాయ భూమిని సొంతం చేసుకునే విషయంలో అదొక విప్లవాత్మకమైన కార్యక్రమం.

భూసంస్కరణల బిల్లును శాసనసభలో ప్రవేశపెడుతూ పీవీ నరసింహారావు చేసిన ప్రసంగం, తదనంతరం చర్చలో పాల్గొంటూ ఆయన చెప్పిన అనేక విషయాలు, చట్టానికి సామాజిక న్యాయానికి సంబంధించిన అనేక అంశాలపై ఆయన కనపరచిన ప్రతిభ ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంది. భూసంస్కరణలు అమలుపర్చాల్సిన– పర్యవేక్షించాల్సిన సిబ్బందికి సామాజిక న్యాయం పట్ల వుండాల్సిన నిబద్ధత గురించీ, మిగులు భూమి వుండే భూస్వాముల ఫిర్యాదులను విని వారికి ఎలాంటి అన్యాయం జరక్కుండా చూసే విషయంలో హైకోర్టు నిర్వర్తించాల్సిన పాత్ర గురించీ, స్త్రీధనం దయాభాగేమితాక్షర న్యాయం చట్టం గురించీ, భూమి కోల్పోయే వారి నష్టపరిహారం గురించీ, హరిజనులకు–గిరిజనులకు భూమి పంపకం గురించీ, ముందస్తుగా మే నెలలోనే ఆర్డినెన్స్ తీసుకోరావాల్సిన ఆగత్యం గురించీ, ఏర్పాటు చేయబోయే ట్రిబ్యునల్స్ గురించీ, కుటుంబం ఒక యూనిట్‌గా వుండే విషయం గురించీ, కుటుంబంలో మేజర్ మైనర్ పిల్లల గురించీ, భూసంస్కరణల్లో సెక్యులరిజం గురించీ, రామాయణం కాలం నుంచే ఎలా భారతదేశంలో భూసంస్కరణలు అమల్లో వున్నాయనే విషయం గురించీ... పీవీ మాట్లాడిన అనేక అంశాలు ఆయన ప్రజ్ఞాపాటవాలకు నిలువెత్తు నిదర్శనం.

బిల్లు ప్రధాన ధ్యేయం భూస్వాముల చేతుల్లో, వారి హక్కుభుక్తంలో వేలాది ఎకరాల భూమి వుండకూడదని, భూసంస్కరణలు రాబోతున్నాయని తెలుసుకుని చట్టం నుంచి తప్పించుకోవడానికి బినామీ పేర్ల మీద భూమిని బదలాయించడం నిరోధించడమని పీవీ చెప్పారు. భూసంస్కరణలను అధిగమించడానికి కుక్కల పేరు మీద, పిల్లుల, ఇతర రకాలైన పెంపుడు జంతువుల పేరుమీద కూడా భూస్వాములు తమ భూములను బదలాయిస్తున్నారనీ, అలాంటి చట్ట వ్యతిరేక విధానాలను నిరోధించడానికి పకడ్బందీగా బిల్లును రూపొందించామనీ, బిల్లు గురించి తాను చర్చించిన అనేకమంది ప్రముఖ వ్యక్తులు దీని అవసరాన్ని, ఆవశ్యకతనీ, ప్రాముఖ్యతను గుర్తించారనీ, సామాజిక న్యాయానికి బిల్లు అత్యవసరమని వారంతా చెప్పారనీ పీవీ శాసనసభకు తెలియచేశారు.

పీవీ శాసనసభలో మాట్లాడుతూ... 'ఎప్పుడో రామాయణ కాలంలోనే భూసంస్కరణలకు భారతదేశంలో బీజం పడింది. ఒక చిన్న భూకమతం మీద చిన్న–సన్నకారు



పీవీ భూసంస్కరణలతో భూస్వాముల భూమి పోవడంతో పాటు, చట్టం అమలు మొదలైన తరువాత పెద్దమొత్తంలో వ్యవసాయ భూముల కొనుగోలు, పెద్ద కమతాలుండే విధానం, క్రమేపీ తగ్గిపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎకరాకు రూ. 8,000 సబ్సిడీ పథకం ద్వారా లబ్ధి పొందేది అత్యధిక శాతం వున్న చిన్న-సన్న-మధ్యతరగతి రైతులే! పీవీ భూసంస్కరణల పుణ్యమే చిన్న కమతాలు ఏర్పడడం!

akbar

రైతుకుండే వ్యక్తిగత శ్రద్ధ, ప్రేమ, ధ్యాస బడా భూస్వామికి వుండదు. ఇలాంటి అత్యంత ప్రాముఖ్యతకలిగిన, ప్రాధాన్యం సంతరించుకున్న, విభిన్నకోణాల సమాహారమైన భూసంస్కరణ చట్టం ఎక్కడో ఒకమూల కూర్చుని తయారుచేసేది కాదు... రాష్ట్రవ్యాప్త చర్చ జరగాలి... శాసనసభ క్షుణ్ణంగా చర్చించాలి. కాకపోతే, అనవసర కాలయాపన చేసి, అనవసర అంశాలపై చర్చ పొడిగించి, బిల్లు చట్టం కావడంలో జాప్యం జరిగితే, భూస్వామికి లాభం చేకూర్చినవాళ్ళం అవుతాం. అందుకే ముందుగా ఆర్డినెన్స్ తెచ్చాం. ఎవరిమీదో కోపంతోనో, మరెవరిమీదో ద్వేషంతోనో, ఎవరిపైన పగ తీర్చుకోవడానికో ఈ బిల్లు ప్రవేశపెట్టడంలేదు. సమాజంలోని అసమానతలు తొలగించి న్యాయం చేయడానికే ఈ బిల్లు తెస్తున్నాం' అన్నారు.

ఇంకా ఇలా అన్నారు: 'ఈ రోజు సమాజంలో ఎవరికైనా 500 ఎకరాల భూమి వుంటే ఆయన్ను గౌరవంగా చూస్తాం. ఆ క్రమంలో వాడికి గర్వం, అహంకారం పెరుగడం సహజం. అదే అతడి భూమిని ఒక పాతిక ఎకరాలో–ఇరవై ఎకరాలో చేస్తే, అలా ఆయనకున్న భూమిని తగ్గిస్తే, అదే దామాషాలో అతడి అహంభావం, అహంకారం, గర్వం కూడా తగ్గుతుంది. ఆస్తిమీదే ఆధారపడే సమాజంలో, ఆస్తి కలిగిన వాడినే సమాజం గౌరవించాల్సిన పరిస్థితుల్లో, సమాజంలో విలువలు కొరవడుతాయి. అందుకే విలువలకు ప్రాధాన్యతనిస్తున్న భూసంస్కరణల బిల్లును ప్రవేశపెడుతున్నాం. ప్రజాప్రతినిధులుగా మనకు అయిష్టమైన చట్టాన్ని తేవాలని కోరుకోం. ఆంగ్లంలో ఒక సామెత వుంది... 'చారిటీ బిగిన్స్ ఎట్ హోం' అని. మెజారిటీ శాసనసభ సభ్యులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారే. అందుకే, ముందుగా మనమే మన భూముల వివరాలను ప్రకటిద్దాం. మన డిక్లరేషన్లు మనమే మొదలెడదాం. ప్రజాప్రతినిధులుగా ప్రజా నాయకులుగా అలా చేయడం మన బాధ్యత. నాయకుడంటే ఓట్లు అడగడం మాత్రమే కాదు. నేనొక విషయం స్పష్టం చేయదలచుకున్నాను. మీరెవరూ, మనమెవరమూ ఈ చట్టంనుంచి తప్పించుకోలేం. స్వచ్ఛందంగా వివరాలిస్తే సరే... లేకపోతే... ఈ చట్టం ఆధారంగా (నేనే) ప్రభుత్వమే మిగులు భూములను తీసుకుంటుంది. ప్రజలిది జరగాలనీ, చట్టం అమలు జరిగి తీరాలనీ కోరుకుంటున్నారు'.

పీవీ నరసింహారావు 1972 ఆగస్ట్ నెలలో బిల్లుగా ప్రవేశపెట్టి, జూన్ 1, 1973 నుంచి అమల్లోకి వచ్చిన భూసంస్కరణల చట్టం తెలంగాణకు సంబంధించినంత వరకు లాభం చేసిందనే అనాలి. లభ్యమవుతున్న గణాంకాల ప్రకారం తెలంగాణలో 3.14లక్షల ఎకరాల భూమి మిగులుగా తేలి షెడ్యూల్డ్ కులాల–తెగల–బలహీన వర్గాల వారికి ఇళ్ళ జాగాకు, లేదా వ్యవసాయానికి పంచడం జరిగింది. తద్వారా 2.26 లక్షల మంది లాభపడ్డారు. అదీ–ఇదీ కలిసి సుమారు 23లక్షల ఎకరాల అసైన్డ్ భూమిని సుమారు 15.84 లక్షల మందికి పంచడం కూడా జరిగింది. కాకపోతే అలా పంచిన భూమిని రైతు ఏ మేరకు సక్రమంగా వినియోగించుకోగలిగాడనేది సమాధానం దొరకని ప్రశ్న. రైతుకు కావాల్సిన కనీస వసతిసౌకర్యాలు కలిగించకుండా భూమి ఇవ్వడంతోనే సరిపుచ్చుకుంది అలనాటి ప్రభుత్వం.

భూసంస్కరణల పుణ్యమా అని, పీవీ గారి పుణ్యమా అని, భూస్వాముల భూమి పోవడంతో పాటు, చట్టం అమలు మొదలైన తరువాత పెద్దమొత్తంలో వ్యవసాయ భూముల కొనుగోలు, పెద్ద కమతాలుండే విధానం, క్రమేపీ తగ్గిపోయింది. సమగ్ర సర్వే–భూ రికార్డుల ప్రక్షాళన చేయించాలన్న ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన నేపథ్యంలో లభ్యమవుతున్న గణాంకాల వివరాల ప్రకారం, చిన్న–సన్న–మీడియం కమతాలున్న రైతులే మెజారిటీలో సుమారు 97 శాతం వున్నారని తేలింది.

వివరాల్లోకి పోతే రాష్ట్రంమొత్తం వ్యవసాయానికి అనుకూలంగా వున్న సుమారు 1.55 కోట్ల ఎకరాల భూమిలో సుమారు 62శాతం కమతాలు (39 లక్షల ఎకరాలకు పైగా) రెండున్నర ఎకరాల లోపే! మరో సుమారు 24 శాతం కమతాలు (46 లక్షల ఎకరాలకు పైగా) రెండున్నర–ఐదు ఎకరాల మధ్యన వున్నాయి. అలాగే ఐదు–పదెకరాల మధ్యనున్నవారు సుమారు 11 శాతం (39 లక్షల ఎకరాలకు పైగా) మంది వున్నారు. పదెకరాల నుండి 25 ఎకరాల మధ్యనున్న వారి సంఖ్య 3 శాతం (23 లక్షల ఎకరాలకు పైగా) మాత్రమే. ఇక 25 ఎకరాల పైనున్న వారు కేవలం 0.28 (6 లక్షల ఎకరాలకు పైన) శాతమే! ఇక కమతందారుల సంఖ్య చూస్తే: రెండున్నర ఎకరాల లోపు 34.41 లక్షలు, రెండున్నర–ఐదు ఎకరాల లోపు 13.27 లక్షలు, ఐదు–పదెకరాల లోపు 6 లక్షలు, పది నుంచి పాతిక ఎకరాల మధ్యన 1.67 లక్షలు, పాతిక ఎకరాలపైన కేవలం 15,775 మంది మాత్రమే వున్నారు. ఏ విధంగా చూసినా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ఎకరాకు రూ.8,000 సబ్సిడీ పథకం ద్వారా లబ్ధిపొందేది అత్యధిక శాతం వున్న చిన్న–సన్న–మధ్యతరగతి రైతులే! పీవీ భూసంస్కరణల పుణ్యమే చిన్న కమతాలు ఏర్పడడం!

■ వనం జ్వాలా నరసింహారావు

ఈ పీష్వాలను ఎదిరిద్దాం!

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్‌లో 2015 ఫిబ్రవరిలో దళిత చైతన్య వేదిక ఒక సభను నిర్వహించింది. ఆ సభలో నన్ను ప్రారంభోపన్యాసం చేయమన్నారు నిర్వాహకులు. వెయ్యి మందికి పైగా వున్న ఆ సభలో నేను తోడేళ్ళు మేకలకు ఎప్పుడైనా కాపలా కాశాయా అన్నాను! కాయవు అన్నారు సభికులు! ఆ సందర్భం ప్రత్యేక తెలంగాణ ఏర్పడి, మేధావివర్గం సెంటిమెంటుమత్తులో వున్నటువంటి సమయం. మళ్ళీ గడీల పాలన మొదలయ్యింది అనే భయంతో ప్రజలంతా బిక్కుబిక్కుమంటున్న సమయం. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భూస్వామ్యం రూమీ టోపీలను తగలేసి గాంధీ టోపీలను ధరించిన సందర్భం నుంచి 1978–80ల్లో అదే భూస్వామ్యం తెలంగాణ పల్లెల నుంచి పారిపోయి పట్టణాల్లో తలదాచుకున్నారు. ఆనాడు భూస్వాముల తలల పైన మారిన టోపీలకు కారణం తెలంగాణ సాయుధ పోరు కాగా, 1980లలో పట్టణాలకు పారిపోయిన సందర్భం నక్సల్బరీ ప్రేరణతో జరిగిన జగిత్యాల, సిరిసిల్ల పోరాటాలు. 1967 నుండి 2017 వరకు నక్సల్బరీ నుంచి శ్రీకాకుళం మీదుగా తెలంగాణ పల్లెల్ని చుట్టి దండకారణ్యంలో విస్తరిస్తున్న ప్రజాయుద్ధం గురించి విశ్లేషించదలుచుకున్న వాళ్లు అహాన్ని పక్కనపెట్టి చర్చించాలి.

క్రీ.పూ జరిగిన శంబర దివోదాసుల యుద్ధం, సింధూ నాగరికత ధ్వంసాలకు ఏ కారణాలైతే వున్నాయో, కారకులెవరో అవే తేబాగ్, బిర్సాముండా, కొమరం భీం, అల్లూరి, తెలంగాణ సాయుధ పోరు, నక్సల్బరీ, జగిత్యాల, సిరిసిల్ల, నేటి దండకారణ్య ఉద్యమాలన్నిటికీ ప్రేరణ. ప్రేరణే కాదు, అది ఉత్ప్రేరకం కూడా. అదే బ్రాహ్మణవాదానికీ బహుజనవాదానికీ మధ్య వున్న ఘర్షణ. ఇండియన్ చారిత్రిక భౌతిక వాదం యూరోపియన్ చారిత్రిక భౌతిక వాదం కంటే ఎన్నోరెట్లు ఉత్కృష్టమైనదీ, వున్నతమైనదీ, విజ్ఞానదాయకమైనదీ కూడా. ఇంతటి ఉన్నతమైన చారిత్రక భౌతికవాదాన్ని ఉపేక్షించడంలోనే అసలైన కుట్ర దాగి వుందని భావించవలసి వస్తుంది. నక్సల్బరీ లాంటి ఒక చారిత్రక చావుబ్రతుకుల పోరాటాన్ని కేవలం మార్క్సిజం వర్సెస్ అంబేడ్కరిజం చుట్టూ తిప్పుతూ, తప్పొప్పుల ఎకౌంట్ సెటిల్మెంట్ ఖాతాలోకి దిగజార్చడం ఈ రెండు శిబిరాల దిగజారుడుతనానికి నిదర్శనమే. ఉన్నత ఆశయాలతో చావుని కూడా లెక్కచేయని మావోయిస్టు పోరాట యోధులు ఇండియా పౌర జీవనం ప్రతిక్షణం కులంతో ముడిపడి వుందీ అన్న నగ్నసత్యాన్ని ఎందుకు చూడ నిరాకరిస్తున్నారో అనేది ఆశ్చర్యకరమైన విషయమే. అదేవిధంగా కొందరు అంబేడ్కర్ వాదులు దళిత భజరంగ్ దళ్ అవతారమెత్తడం ఆశ్చర్యకరం. ఏభై సంవత్సరాల నక్సల్బరీ సందర్భంగా నికరంగా నిష్పక్షపాతంగా తేల్చుకోవాల్సిన విషయం మనదేశంలోని ప్రజలు కులాల వారీగా విడిపోయి వున్నారా, వర్గాల వారీగా విడిపోయి వున్నారా, లేక రెండుగా వుంటే ఏది ప్రధానం?

అసలైన విషయం ఏమంటే 1917లో రష్యాలో ప్రజా విప్లవం జయప్రదం అయిన తరువాత ప్రపంచంలో కెల్లా అతి తెలివిగా ప్రవర్తించింది ఇండియాలోని పూజారి వర్గం. 1919లోనే ఈ పూజారి వర్గం తన ప్రతినిధిని(ఎం.ఎన్.రాయ్) మాస్కో పంపగలిగింది. మార్క్సిజం అనే ఆయుధాన్ని ఇండియాలోని అణచివేయబడుతున్న కులాల చేతుల్లోకి రాకుండా అడ్డుకునే కుట్ర అనాడే జరిగింది. ఇండియన్ కమ్యూనిస్టు పార్టీలోకి రాయ్, నంబూద్రి, డాంగేలూ, కాంగ్రెస్‌లోకి నెహ్రూలూ, హిందూ మహాసభ/ ఆర్‌ఎస్‌ఎస్‌లోకి సావర్కర్ చేరడం యాదృచ్ఛికమేం కాదు. బ్రాహ్మణిజం ప్రమాదంలో పడినప్పుడల్లా అది ఒక కొత్త లిబరల్ మార్గాన్ని ఎంచుకుంటుంది. క్రీ.పూ 7, 8 శతాబ్దాల్లో వేదాలు ప్రశ్నార్థకం అయినప్పుడు అది క్షత్రియులను ఆశ్రయించి ఉపనిషత్తుల శరణుజొచ్చింది. ఈ దేశ మూలవాసుల్ని అణచి వేయడానికి స్త్రీ శీలాన్ని అడ్డుపెట్టుకుంది. బౌద్ధాన్ని తుదముట్టించడానికి నాగార్జునుడి శూన్యవాదాన్ని ఉపయోగించుకుంది. 1917 ప్రాంతంలో బ్రాహ్మణీయ కాంగ్రెస్‌కు పట్టిన తిలక్ అనే జాడ్యాన్ని వదిలించుకోడానికి 'చతుర్ బనియా'ని అరువు తెచ్చుకుంది. ఈ క్రమంలో రేపు ఒక మాలనో ఒక మాదిగనో ఒక లంబాడీనో ఉసిగొల్పవచ్చు.

గత చరిత్ర మొత్తంలో బ్రాహ్మణవాదపు కుట్రలో భాగంగానే అణచివేయబడుతున్న కులాల పోరాటాలకు, చీలిక పోరాటాలనీ, డాక్టర్ అంబేడ్కర్‌ని బ్రిటీష్ ఏజెంట్ అనీ ముద్రవేశారు. ఇదే కోణంలో ఇండియన్ వామపక్ష పార్టీలు చైనా కమ్యూనిస్ట్ పార్టీకి పరశురాముడి విగ్రహాన్ని బహుమతిగా ఇవ్వడం. కాళికాదేవిని పూజిస్తున్న ఒక బెంగాల్ కమ్యూనిస్టు నాయకుణ్ణి ఓ విలేఖరి ప్రశ్నించినప్పుడు 'మొదటగా నేను బ్రాహ్మణుడిని, ఆ తరవాతే కమ్యూనిస్టుని' (నైన్ డికేడ్స్ ఆఫ్ మార్క్సిజం ఇన్ ద ల్యాండ్ ఆఫ్ బ్రాహ్మణిజం) అనటం– ఇవన్నీ ఇండియాలోని వామపక్ష ఉద్యమంలోని చీకటి కోణాలు. రష్యన్ ప్రజల త్యాగాలు ఆనాడు ప్రపంచ ప్రజల్ని ఫాసిస్టు శక్తుల నుంచి కాపాడితే, ఈ దేశంలోని వామపక్ష బహుజన శ్రేణుల త్యాగాలు తమని తాము కూడా విముక్తి చేసుకోలేని దశలోనే వుంటూ ఒకే వైపున వుండి పోరాడవలసిన శక్తులు విడిపోయి ఒకరినొకరు నిందించుకుంటూ బ్రాహ్మణిజం మత్తులో మునిగి తేలుతున్నాయి. మార్క్సిజం గానీ, అంబేడ్కరిజం కానీ మతగ్రంథాలు కావని, బ్రాహ్మణిజం, కేపిటలిజం తమ ప్రధాన శత్రువులనీ, ఈ దేశంలో మరలా పీష్వాల పరిపాలన దేశవ్యాప్తంగానూ, తెలంగాణలోనూ ప్రారంభమైందనీ, అన్ని రకాల ప్రజాస్వామ్య వ్యవస్థల్నీ భూస్థాపితం చేసి బ్రాహ్మణవాద శక్తులు ఈ దేశాన్ని సర్వనాశనం చేయబోతున్నాయన్న విషయాన్ని పోరాట శక్తులు గుర్తించాలి. పై వాస్తవాలను తొమ్మిది దశాబ్దాల వామపక్ష ఉద్యమం, అయిదు దశాబ్దాల నక్సల్బరీ ఉద్యమం, నలభై అయిదు సంవత్సరాల దళిత ఉద్యమం గుర్తించవలసి వుంది. వామపక్ష ప్రజాస్వామిక బహుజన శక్తులు ఈ చారిత్రక వాస్తవాన్ని గుర్తించ నిరాకరిస్తే, ఈ దేశాన్ని బ్రాహ్మణిజం అనే భూతం త్వరలో గోవిందుల రూపంలో కబళిస్తుంది.

మార్క్సిజం గానీ, అంబేడ్కరిజం కానీ మతగ్రంథాలు కావు. బ్రాహ్మణిజం, కేపిటలిజం ప్రజలకు ప్రధాన శత్రువులు. ఈ దేశంలో మరలా పీష్వాల పరిపాలన దేశవ్యాప్తంగానూ, తెలంగాణలోనూ ప్రారంభమైంది. బ్రాహ్మణవాద శక్తులు ఈ దేశాన్ని సర్వనాశనం చేయబోతున్నాయన్న విషయాన్ని పోరాట శక్తులు గుర్తించాలి.

■ డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్



మారిన దృశ్యం మారని దృష్టి

దేశంలో నక్సలైట్ ఉద్యమం ప్రారంభమై ఐదు దశాబ్దాలు గడిచిన నేపథ్యంలో, ఆ ఉద్యమంపై ఒక చర్చ జరుగుతున్నది. చైనా కమ్యూనిస్టు పార్టీ నేత మావో జెడాంగ్ ఆ దేశానికి చేసిన విశ్లేషణను యథాతథంగా భారతదేశానికి అన్వయించడమే చారు మజుందార్ చేసిన ప్రధాన చేర్పు. ఆయనకంటే ముందు భారతదేశ విప్లవ గమనం చైనా తరహాలో వుండాలని ప్రతిపాదించింది చండ్ర రాజేశ్వర రావు. కానీ ఆయన అనతికాలంలోనే తన అభిప్రాయం మార్చుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి సీపీఐ, సీపీఎంగా విడిపోయాక, మజుందార్ నాయకత్వంలో చైనాకు మావో చేసిన విశ్లేషణను అన్వయించుకుంటూ డార్జిలింగ్ జిల్లా నక్సల్బరీ ప్రాంతంలో చేసిన ప్రయోగం 'మార్క్సిస్టు లెనినిస్ట్' పేరుతో మరో కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావానికి కారణమయ్యింది. చారు మజుందార్ చేసిన ఈ అన్వయింపులోని ప్రధాన అంశాలను ఇలా చెప్పుకోవచ్చు. భారత గ్రామీణ వ్యవస్థ అర్ధ భూస్వామ్యంలో వుంది. అధికారంలో వున్నది దళారీ బూర్జువాలు. కార్మికులు, రైతులు కలిసి ధనిక రైతులను, జాతీయ బూర్జువాలను కలుపుకొని చేసే విప్లవం 'నూతన ప్రజాస్వామిక విప్లవం'. దాని ప్రధాన 'ఇరుసు' వ్యవసాయక విప్లవం. గ్రామాలను విముక్తి చేసుకుంటూ పట్టణాలు చుట్టుముట్టడం దానివ్యూహం. 'విముక్తి' ప్రాంతాలను సృష్టిస్తూ వాటిని విస్తరించుకుంటూ పోతుంది. గెరిల్లా యుద్ధం దాని ప్రధాన యుద్ధ తంత్రం. చైనా కమ్యూనిస్టు పార్టీ రూపొందించి అమలుపర్చిన నమూనా ఎలాంటి శషబిషలు లేకుండా యథాతథంగా దాన్ని భారతదేశానికి సరిపోయే విప్లవనమూనాగా ప్రతిపాదించడమే మజుందార్ ప్రత్యేకత. ఏ దేశమూ మరోదేశాన్ని నూటికి నూరుశాతం పోలి వుండదు కదా?! చైనా భారతదేశాలలో అధికశాతం ప్రజలు వ్యవసాయంలో, గ్రామాల్లో జీవిస్తున్నారనే అంశంలో పోలికవున్నా వాటి మధ్య వ్యత్యాసాలు అంతకంటే ఎక్కువ వున్నాయని చెప్పడానికీ పెద్దగా కష్టపడవలసిన పనిలేదు. ఉదాహరణకు 'కులం' అనే అంశం. ఆ ప్రాప్తికి ఈ చైనా నమూనాకు ప్రతిపాదించిన భారతీయ చేర్పులు ఏమిటి? కొత్తఅంశాలు ఏమిటి? గెరిల్లా యుద్ధతంత్రం, మూడు మంత్రదండాలు, అర్ధవలస – అర్ధ భూస్వామ్యం, పల్లెలను విముక్తి చేస్తూ పట్టణాలను పట్టుకోవడం, మక్కికి మక్కి అంతా చైనా అనుసరణే. మావో మార్క్సిజాన్ని చైనా నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడానికి చెపుతూ వుంటారు. అదే నమూనాను భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించే సందర్భంలో ఆ 'సృజనాత్మకత' ఎక్కడ వుంది? ఈ అనుసరణ ఎక్కడి వరకు పోయిందంటే 'చైనా చైర్మనే మన చైర్మన్' అనేంత వరకు.

భారతీయ గ్రామీణ వ్యవస్థలో జమిందారీ, జాగీర్దారి, ఇనాందారీ వంటి మధ్యంతర వ్యవస్థలను రద్దుచేసి సాగులో వున్న రైతులకు 'రైత్వారీ హక్కులు' కల్పించే ప్రక్రియ పూర్తికావస్తున్నది. మన గ్రామీణ భూసంబంధాలు ఆయా ప్రాంతాల చారిత్రిక నేపథ్యం, పాలనా విధానాలు, సాగునీటి వనరులు, పంటల ప్రత్యేకీకరణ కారణంగా చాలా వైవిధ్యం వున్నది. ఈ వైవిధ్యత ఎంత ప్రబలంగా వుంటుందంటే ఒక రాష్ట్రంలోనే ప్రాంతాల మధ్య తేడాను స్పష్టంగా చూడవచ్చును. అందుచేత 'అంతిమ పరిశీలనలో' చేసే 'సాధారణీకరణాలకు' ఎన్నో మినహాయింపులు కన్పిస్తాయి. ఉదాహరణకు మనం భూసామ్యంతో సమానార్థంగా చెప్పుకునే జమిందారి విధానం– తెలంగాణను మినహాయించినా– ఆంధ్రప్రాంతం అంతటా లేదు. రాయలసీమ రైత్వారీ విధానం కింద వుంది. మిగిలిన ఆంధ్ర ప్రాంతం అంతా మళ్ళీ జమిందారీ కింద లేదు. అందుచేత తెలంగాణలో జాగీర్దారులు – రైతులు, ఆంధ్రప్రాంతంలో జమిందారులు – రైతుల మధ్య ఒకేరకమైన సంబంధాలున్నాయని గాని, జాగీర్దారుల దోపిడీ పద్ధతులనే జమిందార్లు అనుసరించారని చెప్పలేం. ప్రభుత్వం కల్పించిన నీటి పారుదల సౌకర్యాలు ఆయాప్రాంతాల్లో తెచ్చిన మార్పులు వుండనే వున్నాయి. భారత గ్రామీణవ్యవస్థను చైనా తరహా 'అర్ధభూస్వామ్యం' అని నిర్ధారించడానికి ముందు మజుందార్ ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో విస్తృతంగా పర్యటించారా?

కొండపల్లి సీతారామయ్య గారు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు. ఆయన తెలంగాణ వెళ్ళి అక్కడ పీపుల్స్‌వార్ పార్టీని ప్రారంభించారు. 'వ్యవసాయక విప్లవం' అనే గ్రంథాన్ని ప్రచురించారు. అందులో భూ సంబంధాల విశ్లేషణకు, తమ 'అర్ధ భూస్వామ్యం' అనే సూత్రీకరణకు సమర్థనగా ఆయన తెలంగాణకు చెందిన మూడు గ్రామాల భూ కమతాలు లెక్కలు తీసుకున్నారు. అదే ఆయన రాయలసీమ లేదా దక్షిణ, ఉత్తర కోస్తాల నుండి అవే మూడు గ్రామాలను తీసుకొని వుంటే 'అర్ధ భూస్వామ్యం' లెక్కకు సరిపోయి వుండేదా? తెలంగాణలోని మూడు గ్రామాల భూమి లెక్కలు తీసుకొని ఆయన దేశం అంతటికి వర్తించే సూత్రీకరణ చేసారు. సీతారామయ్యను బహిష్కరించి, మావోయిస్టుగా మారిన పీపుల్స్‌వార్ పార్టీ నేటికీ ఆ విశ్లేషణనే నమ్ముతున్నది.

ప్రత్యేకంగా మావోయిస్టు పార్టీ, సాధారణంగా మిగిలిన నక్సలైట్ గ్రూపుల ప్రభావం గ్రామీణ ప్రాంతాల నుండి కనుమరుగు అవ్వడానికి ప్రధానకారణం మారిన 'పరిస్థితులు' మారని వారి 'సిద్ధాంతం' అని స్పష్టంగా కన్పిస్తుంది. ఆంధ్రా ప్రాంతంలో, తెలంగాణలో జమిందారీ వ్యతిరేక పోరాటాలు సాగుతున్న కాలంలో బలంగా వుండిన కమ్యూనిస్టు పార్టీలు చట్టం ద్వారా వాటిని రద్దు చేసి, మధ్య తరగతి, ధనిక రైతులకు వెసులుబాటు కల్పించగానే క్రమంగా తమ ప్రాభవాన్ని కోల్పోయాయి. శ్రీకాకుళం జిల్లాలో కొన్ని ఆదివాసీ ప్రాంతాలను దాటి నక్సలైట్ ఉద్యమం మైదాన ప్రాంతాలకు విస్తరించలేదు. అందు కోసం చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. నక్సలైట్ ఉద్యమంపై అనేక కోణాల్లో చర్చ జరగవలసి వుంది. అందులో ఈ 'అర్ధ భూస్వామ్యం', 'వ్యవసాయక విప్లవం' చాలా ముఖ్యమైనవి.

ప్రత్యేకంగా మావోయిస్టు పార్టీ, సాధారణంగా మిగిలిన నక్సలైట్ గ్రూపుల ప్రభావం గ్రామీణ ప్రాంతాల నుండి కనుమరుగు అవ్వడానికి ప్రధానకారణం మారిన 'పరిస్థితులు' మారని వారి 'సిద్ధాంతం' అని స్పష్టంగా కన్పిస్తుంది. చట్టం ద్వారా భూస్వామ్యం రద్దు చేసి రైతులకు వెసులుబాటు కల్పించగానే అవి క్రమంగా తమ ప్రాభవాన్ని కోల్పోయాయి.

■ పి.యస్. అజయ్‌కుమార్

(ఈ చర్చ ఇంతటితో ముగిసింది)

హెల్త్ సీక్రెట్



నేటి ఫిట్‌నెస్ మంత్ర...

జున్ను లేటెస్ట్ ఫిట్‌నెస్ మంత్ర. అంతేకాదు సూపర్‌ఫుడ్‌గా కూడా ఇది నీరాజనాలు అందుకుంటోంది. అదేంటి అని ఆశ్చర్యపోతున్నారా? ఇది నిజం. జున్ను తింటే శరీరం మంచి ఫిట్‌నెస్‌తో ఉండడమేకాదు మనుషులు ఎక్కువ కాలం జీవిస్తారని సాక్షాత్తు ఫిట్‌నెస్ నిపుణులు అంటున్నారు. బ్లూబెర్రీలు, సాల్మన్ వంటి వాటిని ఇన్నాళ్లు మనం సూపర్‌ఫుడ్స్‌గా అనుకున్నాం. కానీ చీజ్ కూడా వాటి కోవలోకే వస్తుంది. స్విస్ చీజ్‌లో ప్రొబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ రకమైన జున్ను తినడం వల్ల కడుపులో మంట తగ్గడంతోపాటు శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పాలులాంటి ఇతర డయిరీ ఉత్పత్తుల్లో సైతం ప్రొబయోటిక్స్ ఉంటాయి.. ఇవి తింటే వయసుమీద పడదు. శరీరం యవ్వన మెరుపులు చిందిస్తుంది. జున్నులో ఉన్న ఎసిటేట్, ప్రొపియనేట్లు శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుతాయి. స్విస్ జున్నులో ఉన్న ప్రొబయోటిక్స్ మనిషి జీవిత కాలాన్నిపెంచుతాయి. ఛెద్దార్, బ్రి లాంటి జున్ను తినడం వల్ల కూడా మనిషి జీవితకాలం పెరుగుతుంది. ఇటీవల చేసిన ఒక స్టడీలో జున్ను తినేవాళ్లు సన్నగా ఉంటారని కూడా వెల్లడైంది. నిత్యం జున్ను తినడం వల్ల గుండెజబ్బులు సైతం దరికి రావని చెప్తున్నారు. మొత్తానికి జున్ను ఆరోగ్య ప్రదాయినేకాదు ఫిట్‌నెస్ మంత్ర కూడా. సో.. శరీరం మంచి ఫిట్‌నెస్‌తో ఉండాలని కోరుకునేవాళ్లు నిత్యం జున్నును లాగించడం మరవొద్దు. అయితే ఏదైనా మితి దాటకూడదనే విషయం మరవొద్దు.

స్మెల్ మిస్టరీ

వాసనలు పసిగట్టట్లేదా...



నిమ్మరసం వాసన పసిగట్టలేకపోతున్నారా? పెట్రోల్ వాసన కూడా గుర్తించలేకపోతున్నారా? గులాబి సువాసనలు మీ నాసికాపుటాలకు తెలియడం లేదా? అయితే మీరు అల్జమీర్ వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల శాస్త్రవేత్తలు చేసిన ఒక పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఈ లక్షణాలు కనిపించడానికి ముందే అల్జమీర్ జబ్బు వల్ల మెదడు దెబ్బతినడం ప్రారంభమవుతుంది. అల్జమీర్ లక్షణాలు ఉన్నాయో లేదో వాసన పరీక్ష చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఈ జబ్బుపై భారీ స్థాయిలో అధ్యయనాలు జరిగినా ఇప్పటివరకూ దీనికి చికిత్సను మాత్రం కనుక్కోలేకపోయారు. ఐదు సంవత్సరాలపాటు అల్జమీర్ లక్షణాలు కనపడకుండా నివారణ చర్యలు తీసుకుంటే జబ్బు తీవ్రతను 50 శాతం వరకూ తగ్గించవచ్చని పరిశోధకులు చెప్తున్నారు. అల్జమీర్ రిస్కు ఉన్న కనీసం 63 ఏళ్ల వయసున్న 300 మందిపై ఈ అధ్యయనాన్ని చేశారు. వీరికి బబుల్‌గమ్ నుంచి రకరకాల సెంట్ల వాసనలు చూపారు. ఈ పరీక్షలో సువాసనలు పసిగట్టలేకపోయిన వాళ్లు చాలామంది ఉండడాన్ని శాస్త్రవేత్తలు గమనించారు.

చిట్కా



వంట - వార్పు

- వెల్లుల్లిపాయల్ని మైక్రోవేవ్‌లో కాసేపు వేడిచేస్తే పొట్టును సులభంగా తీసేయొచ్చు. పది నిమిషాలు వీటిని నీళ్లల్లో నాననిస్తే కూడా పొట్టు త్వరగా వచ్చేస్తుంది.
- కూరలో ఉప్పు ఎక్కువ పడితే అందులో కొన్ని టొమాటో ముక్కలు లేదా ఉడకబెట్టిన బంగాళాదుంప ముక్కలు కలిపితే చాలు ఉప్పదనం తగ్గుతుంది.
- ఉల్లిపాయలను తరిగే ముందు కాసేపు ఫ్రిజ్‌లో ఉంచితే వాటిని తరిగేటప్పుడు కళ్లల్లోంచి నీళ్లు రావు.
- నిమ్మకాయలు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిపై కొబ్బరినూనె రాసి మూతలేని గిన్నెలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి.
- వడ, పకోడీల్లాంటి వాటికి పిండి కలిపేటప్పుడు నీళ్లు ఎక్కువైతే ఆందోళన పడొద్దు. ఆ పిండిలో కొద్దిగా నెయ్యి వేసి వేయిస్తే వడలు, పకోడీలు బాగా వస్తాయి.
- ఆకుకూరలు, కూరగాయలు తాజాగా ఉండాలంటే వాటిని వండేటప్పుడు కొద్దిగా చక్కెర వేయాలి.

గుడ్ సర్వీస్



డా. ఇసా ఫాతిమా జాస్మిన్

ఆకలి... అవసరం...
ఎవరికైనా ఇబ్బందే!
ఈ ఇబ్బందికి పరిష్కారం?
ఆహారమైనా, వస్తువులైనా...
వృథా చేయకుండా నలుగురితో
పంచుకోవడమే అంటారు
డాక్టర్ ఇసా ఫాతిమా జాస్మిన్.
నిండా మూడున్నర పదుల వయసైనా లేని ఈ
డాక్టర్ ప్రారంభించిన ఛారిటీ కౌంటర్...
ఇవాళ ఆకలితో, అవసరంతో ఉన్నవాళ్ళకు
సాక్షాత్తూ అన్నపూర్ణ!

ఆ ఫ్రిజ్ అందరిదీ!

నేను పుట్టి, పెరిగింది చెన్నైలోనే. ప్రైవేటుగా ఆర్థోడెంటిస్ట్ ప్రాక్టీస్ చేస్తున్నాను. మా ఇంట్లో రోజూ కొంచెం ఆహారం మిగిలిపోతుండేది. అలా మిగిలిన ఆహారాన్ని ప్లాట్‌ఫామ్‌పై ఉండే ఒక మహిళకు ఇచ్చేవాళ్లం. 'మా ఇంట్లో వృథా అయిన ఆహారంతోనే ఒకరిద్దరి కడుపు నిండుతున్నప్పుడు, అందరి ఇంట్లో వృథా అయ్యే ఆహారంతో ఎంతో మంది ఆకలి తీర్చవచ్చు కదా' అనిపించింది. ఆలోచన మంచిదే కానీ, అందరి దగ్గరకీ వెళ్లి చెప్పడం కష్టం. అందుకే ఒక ఫ్రిజ్‌ను ఏర్పాటు చేసి అందులో ఆహార పదార్థాలు పెట్టి, ఆకలితో ఉన్నవారు తీసుకొనేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన తట్టింది. ఇటువంటివి ఎక్కడైనా ఉన్నాయా అని వెతికితే లండన్‌లో ఉందని తెలిసింది. అక్కడ సక్సెస్ అయిందంటే.. ఇక్కడా ధైర్యంగా చేయవచ్చని నిర్ణయించుకున్నా. ఆ సమయంలోనే అహ్మదాబాద్, తిరునల్వేలి సహా అనేక ప్రాంతాల్లో 'వాల్ ఆఫ్ కైండ్‌నెస్' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిసింది. దాంతో ఛారిటీ కౌంటర్ ప్రాజెక్టు కూడా విజయవంతమవుతుందన్న నమ్మకం పెరిగింది.

తినేముందు నలుగురికీ...

ఫ్రిజ్‌తోపాటు కనీస అవసరాలైన దుస్తులు కూడా 'ఛారిటీ కౌంటర్'లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించుకున్నాం. కార్పొరేషన్ అనుమతి తీసుకుని చెన్నైలోని బీసెంట్ నగర్‌లో ఆగస్టు 20న తొలి కౌంటర్‌ను ప్రారంభించాను. స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుండే కౌంటర్ ఏర్పాట్లు పనులు చేపట్టాం. ఇందుకు ఒక లక్ష రూపాయలు ఖర్చయింది. విద్యుత్ బిల్లు నెలకి రూ.3వేలు, వాచ్‌మెన్ జీతం రూ.7వేలు, ఇతర ఖర్చులు కలిపి నెలకు రూ.12వేలు వరకు నిర్వహణ ఖర్చవుతుంది. ఇటువంటివి చేయాలంటే ఒక ట్రస్టు ద్వారానే చేయాలి. అందుకోసం 'ది పబ్లిక్ ఫౌండేషన్' ట్రస్టును ప్రారంభించాను. తమిళులు ఆరాధించే అవ్వైయార్ రాసిన సూక్తుల్లో 'అయ్యమిట్టు ఉన్' అనే వాక్యాన్ని కౌంటర్‌పై రాశాను. దానర్థం... 'మనం తినే ముందు నలుగురికీ పంచుదాం' అని!

రెండో రోజే 400 కాల్స్ వచ్చాయి....

ఛారిటీ కౌంటర్ విషయంలో చాలామంది నిరాశపరిచే విధంగా స్పందించారు. స్థలం కోసం కార్పొరేషన్ పర్మిషన్ అడిగినప్పుడు, ఈ విషయం గురించి తెలిసిన వారు "మన ఇండియాలో ఇటువంటిది వర్కవుట్ కాదు. అవసరం ఉన్నా, లేకున్నా తీసుకొనే వాళ్లే ఎక్కువ ఉంటారు. డాక్టర్‌వైన నీకు ఇటువంటి పనులెందుకు?" అన్నారు. కానీ, నలుగురి ఆకలి తీర్చడమే నా లక్ష్యం. ఎవరు ఎంత తీసుకున్నా కడుపు నింపుకోవడానికే కదా అని ముందుకు సాగాను. తొలుత ఈ విషయాన్ని మా అబ్బాయి దగ్గర చెప్పాను. వాడు 'అమ్మా! ఇది చాలా మంచి పని. తప్పకుండా చేద్దాం' అన్నాడు. ఇక వెనకడుగు వేయలేదు. కౌంటర్‌ను ఏర్పాటుచేసి ఎనిమిది రోజులే అయ్యింది. ఇప్పుడు అందరూ మెచ్చుకుంటున్నారు. చాలా మంచి పని చేస్తున్నావని పొగుడుతున్నారు. ఎంతోమంది నాకు ఫోన్ చేసి వాలంటీర్లుగా చేరుతామని, వాళ్ల ప్రాంతంలో కూడా ఇటువంటి కౌంటర్ ఏర్పాటు చేయాలనుకుంటున్నామని చెబుతున్నారు. ఛారిటీ కౌంటర్ ప్రారంభించిన రెండో రోజే 400 కాల్స్ వచ్చాయి. రోజూ ఫోన్లు మాట్లాడి, మాట్లాడి గొంతు కూడా పోయిందంటే నమ్మండి. ఇప్పుడు బంధువులు, స్నేహితులు 'మాకూ ముందే చెప్పి వుంటే మేమూ హెల్ప్ చేసేవాళ్లం కదా' అంటున్నారు.

నాన్న స్ఫూర్తితో...

చెడిపోయిన ఆహారం పెడితే, అది ఇంకెవరైనా తింటే ఆరోగ్యం దెబ్బతింటుందన్న భయం కూడా ఉంది. అయితే అందరూ మంచి ఆహారమే తెచ్చి పెడుతున్నారు. వాచ్‌మెన్‌కి కూడా స్పష్టంగా చెప్పాము. ఎవరైనా ఆహార పదార్థాలు పెడితే ఎంట్రీ పుస్తకంలో నమోదు చేస్తాము. వాటిపై ఎప్పటి వరకు తినవచ్చో తెలిపే లేబుల్ అంటిస్తాం. నాలో సేవా గుణానికి నాన్నే కారణం. ఎవరు సాయం అడిగినా కాదనకుండా చేసేవారు. ఆయన్ని చూస్తూ పెరిగాను. ఇంతకు ముందు పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పడం, వారి స్కూల్, కాలేజ్ ఫీజులు కట్టడం వంటివి చేసేదాన్ని. ఛారిటీ కౌంటర్ ఏర్పాటుచేశాక నిజమైన సంతోషానుభూతి కలుగుతోంది. కౌంటర్ నుండి ఆహార పదార్థాలు తీసుకొనే చాలామందికి ఇది నేనే పెట్టానని తెలీదు. ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు వారి కళ్లలో సంతోషాన్ని, దాని వల్ల నాకు కలిగే ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను.

నా లక్ష్యం

ఛారిటీ కౌంటర్‌పై అవగాహన పెంచి మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి కౌంటర్లు ఏర్పాటుచేయాలన్నదే నా లక్ష్యం. మన దేశంలో 50 శాతం ఆహారం వృథా అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్య ఇది. మన దేశంలో దాదాపు 2 కోట్ల మంది రాత్రిపూట పస్తులతో పడుకుంటున్నారని అంచనా. వారి కడుపు నింపడానికి మనం కొత్తగా ఏమీ చేయనక్కర్లేదు. మన ఇంట్లో వృథా అయ్యే ఆహారాన్ని సద్వినియోగం చేస్తే 20 శాతం మంది ఆకలి తీర్చవచ్చు. వాలంటీర్లు, దాతలు ముందుకు వస్తే అన్ని ప్రాంతాల్లో ఛారిటీ కౌంటర్లు ఏర్పాటు చేయవచ్చు. చెన్నై శివార్లలోని తాంబరం నుండి గీత అనే పెద్దావిడ వచ్చి బిస్కెట్ ప్యాకెట్లు, అరటిపండ్లను కౌంటర్‌లో ఉంచారు. ఆమె తాంబరంలోను ఇటువంటి ఛారిటీ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, ఈ బృహత్తర కార్యక్రమంలో వాలంటీరుగా ఉండాలని ఆశపడుతున్నట్లు తెలిపారు. తన స్నేహితులకి కూడా ఈ విషయం చెప్పి వారిని కూడా ఇందులో భాగస్వాముల్ని చేస్తానని చెప్పారు. ఈ తరహా ఛారిటీ కౌంటర్లు ఏర్పాటు చేయాలనుకునేవారికి సాయం చేయాలని భావిస్తున్నాను. ఇలాంటి చిన్న ప్రయత్నాల ద్వారా సమాజంలోని మన తోటి వారిలో ఏ కొద్ది మంది ఆకలి, అవసరం తీర్చగలిగినా ఆ తృప్తే వేరు!

'మా ఇంట్లో వృథా అయిన ఆహారంతోనే ఒకరిద్దరి కడుపు నిండుతున్నప్పుడు, అందరి ఇంట్లో వృథా అయ్యే ఆహారంతో ఎంతో మంది ఆకలి తీర్చవచ్చు కదా' అనిపించింది. ఆలోచన మంచిదే కానీ, అందరి దగ్గరకీ వెళ్లి చెప్పడం కష్టం. అందుకే ఒక ఫ్రిజ్‌ను ఏర్పాటు చేసి అందులో ఆహారపదార్థాలు పెట్టి, ఆకలితో ఉన్నవారు తీసుకొనేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన తట్టింది.

అరటిపండ్లు, బిస్కట్ ప్యాకెట్ అందజేస్తున్న డా. ఇసా ఫాతిమా జాస్మిన్



ది పబ్లిక్ ఫౌండేషన్
ఫోన్ నెంబర్ : 98844 66228
thepublicfoundation@gmail.com

• **గనిరెడ్డి అరుణ్ కుమార్, చెన్నై**
ఫొటోలు : **కర్రి శ్రీనివాస్**

ఏడురోజులూ ఉంటుంది

డాక్టర్ ఇసా ఫాతిమా జాస్మిన్ ఆర్థోడెంటిస్ట్. 34 ఏళ్ల వయసులో ఒక వైపు కుటుంబ బాధ్యతల్ని, మరోవైపు డాక్టర్ వృత్తిని సమర్థంగా నిర్వహిస్తూనే... ఈ సేవా కార్యక్రమానికి పూనుకున్నారు. ఆమె ఏర్పాటు చేసిన 'ఛారిటీ కౌంటర్'లో "మీకు అవసరం లేనివి ఇక్కడ ఉంచండి - మీకు అవసరమైనవి ఇక్కడ నుండి తీసుకోండి" అని ఆంగ్లం, తమిళంలో రాసుంటుంది. ఎవరైనా తమకు అవసరం లేని వస్తువులు, ఇంట్లో వృథా అయ్యే ఆహార పదార్థాలను ఈ కౌంటర్‌లో ఉంచవచ్చు. అలాగే ఆకలితో ఉన్నవారు, అవసరమైన వారు ఈ కౌంటర్ నుండి తమకు నచ్చినవి తీసుకోవచ్చు. ఈ 'ఛారిటీ కౌంటర్' భద్రతకు ఒక వాచ్‌మన్‌ను నియమించారు. ఎవరైనా ఆహార వస్తువులు పెట్టదలచుకుంటే వాటి కాలపరిమితిని అతను పరిశీలిస్తాడు. వారంలో ఏడు రోజులూ ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.

ఈ కౌంటర్‌లో ఇచ్చేవి

సీలు ఉన్న వాటర్ బాటిళ్లు, జ్యూస్‌లు, బిస్కెట్ ప్యాకెట్లు, డ్రై స్నాక్స్, తాజా పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులు, గుర్తింపు కలిగిన ఆహార విక్రయ సంస్థలో తయారుచేసిన భోజనం, ఇంటి భోజనం, కాలపరిమితితో కూడిన ప్యాకెట్ ఆహార ఉత్పత్తులను ఇక్కడి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. షెల్ఫ్‌లలో దుస్తులు, పుస్తకాలు, బొమ్మలు, పాదరక్షలు, షూస్, పాత్రలు, ఉపయోగకరమైన ఇతర వస్తువులు కూడా ఉంచవచ్చు.

వీటికి అనుమతి లేదు!

మాంసాహార వంటకాలను అనుమతించరు. అలాగే తెరవబడిన ప్యాకెట్ పాలు, సగం ఉడికిన ఆహారం, ఫ్రిజ్‌లో నిలువ ఉంచిన ఆహారం, ఆల్కహాల్, కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలు, కుళ్లిన పండ్లు, కూరగాయలను ఛారిటీ కౌంటర్‌లో పెట్టడానికి అనుమతించరు.

ఓ ట్రాన్స్‌జెండర్ పోరాటం

భారత నౌకాదళంలో మొట్టమొదటి ట్రాన్స్‌జెండర్...సాబి కథ ఇది. పురుషుడిగా పుట్టినా తనేంటో అర్థమయ్యాక లింగ మార్పిడి చేయించుకున్న సాబిని సహోద్యోగులు అంగీకరించినా రక్షణ శాఖ నిరాకరించింది. అప్పటివరకూ చేసిన ఉద్యోగానికి ఇక నువ్వు పనికిరావంటూ ఇంటికి సాగనంపే ప్రయత్నం చేసింది. పురుషుడిగా ఉన్నప్పుడు చేసిన అదే వృత్తిలో స్త్రీగా ఎందుకు రాణించలేనంటూ న్యాయపోరాటం మొదలుపెట్టిన సాబి...తన పంతం నెగ్గించుకునే ప్రయత్నంలో ఉంది.

ఓడలో ఇంజనీర్‌గా పనిచేసే సాబి ఈస్ట్రన్ నావల్ కమాండ్‌లోని మెరైన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఏడేళ్ల క్రితం చేరారు. అయితే పుట్టుకతోనే తాను పురుషుడి శరీరంలో బందీ అయ్యానని గ్రహించిన సాబి ఓరోజు తన కలను నిజం చేసుకోవాలనుకుంది. ఆ ప్రయత్నంలో భాగంగా 2016లో విశాఖపట్నంలోని వైద్యుల్ని సంప్రదించింది. ఆమెను పరీక్షించిన వైద్యులు లింగ మార్పిడికి సాబి అర్హురాలని గ్రహించారు. ఆ తర్వాత సాబి ఉద్యోగం నుంచి 22 రోజులు సెలవు తీసుకుని సర్జరీ చేయించుకుని తిరిగి విధులకు హాజరైంది. స్త్రీ లక్షణాలతో తిరిగొచ్చిన సాబిని చూసిన నౌకాధికారులు ఓడలో విధులకు స్త్రీలు అర్హులు కారంటూ, ఆమెను విశాఖపట్నంలోని నావల్ బేస్‌కు పంపించారు.



స్త్రీలకు అడ్డెందుకు?

అప్పటిదాకా ఓడలో విధులు నిర్వహించటానికి అడ్డురాని తన జెండర్ ఇప్పుడు ఎలా అడ్డొస్తుందని సాబి అధికారులను నిలదీసింది. 'ఒక పురుషుడికి తగినది అనుకున్న ఉద్యోగం ఆ పురుషుడి ఒక్క అవయవ మార్పిడితో తగనిది అయిపోతుందా? నేను పురుషుడిగా ఉన్నప్పుడు ఎంత బాగా తుపాకీతో కాల్చి శత్రువులను మట్టు పెట్టగలిగానో, ఇప్పుడూ అంతే సమర్థంగా చేయగలను. కేవలం లింగమార్పిడి జరిగినంత మాత్రాన ఉద్యోగ అర్హత కోల్పోవలసిందేనా?' అంటూ తన మనోవేదనను మీడియా ముందుంచింది. తాజాగా భారత నౌకాదళం సాబిని విధుల నుంచి తొలగించాల్సిందిగా రక్షణ శాఖను కోరింది. దాంతో సాబి హతాశురాలైంది. ఆమె ప్రపంచం ఒక్కసారిగా తల్లకిందులైపోయింది.

న్యాయ పోరాటం

'భారత నౌకాదళం ఇంతటి నిర్ణయం తీసుకుంటుందని నేను ఊహించలేదు. లింగ మార్పిడి చేయించుకుని నేను తిరిగి వెళ్లిన తర్వాత నేను ఎన్నో చిత్రహింసలకు గురయ్యా. లింగమార్పిడి చేయించుకున్నానని తెలిసీ నన్ను పురుషుల వార్డులో ఉంచారు. దానికి ముగ్గురు పురుష గార్డులు 24 గంటలూ కాపలా కాస్తూ ఉండేవాళ్లు. అక్కడితో వదలకుండా నన్ను మానసిక చికిత్సాలయంలో చేర్చారు. నేను నేవీలో పని చేయటానికి పనికిరానని నిరూపించటమే వాళ్ల లక్ష్యం. కానీ, ఆ విషయంలో వాళ్లు ఓడిపోయారు' అని సాబి చెప్పింది. ఆగస్టు 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత తన పూర్వ ఉద్యోగ విధుల్లో చేరింది సాబి. సాబిని ఉద్యోగంలో కొనసాగించటం ఇష్టంలేని నౌకాదళం శాశ్వతంగా విధుల్నించి తప్పించే ప్రయత్నం చేస్తోంది. ఈ విషయంలో భారత నౌకాదళం కంటే రెట్టింపు పట్టుదలతో ఉంది సాబి. అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్తానంటోంది. 'లింగమార్పిడి చేయించుకున్నంతమాత్రాన నేను నా దేశానికి ఎందుకు సేవలు చేయకూడదు? భారతీయ పౌరులుగా అందరికీ ఎంత హక్కుందో నాకూ అంతే సమానమైన హక్కు ఉంది. న్యాయం కోరుతూ నేను ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఉత్తరం రాశాను. నా శక్తి మేరకు పోరాడుతున్నాను. ఫలితం నాకు అనుకూలంగా వస్తుందనే ఆశతో ఉన్నాను' అంటోందీ ట్రాన్స్ జెండర్. ఈ పోరాటంలో సఫలీకృతమైతే భారత నేవీ లోని తొలి ట్రాన్స్ జెండర్‌గా సాబి గుర్తింపు పొందుతుంది.

సాధన



యంగ్

మనోడి మాస్టర్ పీస్

చిన్నప్పటి నుంచి చిత్రకళ అంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే జెఎన్‌టియులో ఫైన్‌ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తిచేశాడు. నలుగురిలో ఒకరిలా కాకుండా తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం పరితపించాడు. వినూత్నంగా ఏదైనా చేయాలనుకొన్నాడు. సచిన్ జీవిత విశేషాలతో కూడిన పెయింటింగ్ వేసి దానిపై వందమంది ప్రముఖుల సంతకాలు తీసుకుని శభాష్ అనిపించుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా కొమ్ములవంచకు చెందిన వెంకటేశ్‌ను పలకరిస్తే బోలెడన్ని 'చిత్ర'మైన కబుర్లే!

అందరిలా కాకుండా భిన్నంగా చేసి గుర్తింపు సాధించాలన్నది వెంకటేశ్ కల. ఆ కలలను సచిన్ పెయింటింగ్ రూపంలో ఆచరణలో పెట్టాడు. పెయింటింగ్స్ అందరూ వేస్తారు కదా! అందులో విశేషం ఏముంది అంటారా? అది సాధారణమైన పెయింటింగ్ కాదు. సచిన్ క్రికెట్ చరిత్రకు సంబంధించిన అంశాలన్నీ ఆ పెయింటింగ్‌లో కనిపిస్తాయి. అంతేకాదు, ఆ పెయింటింగ్‌పై వంద మంది ప్రముఖుల సంతకాలు ఉంటాయి. అలా ఆ పెయింటింగ్‌ను అతి ముఖ్యమైన చిత్రాల జాబితాలోకి చేర్చే పనిలో ఉన్నాడు వెంకటేష్. నాలుగు గోడల మధ్య కూర్చుని ఒక చిత్రం గీయడం సులువే. కానీ దాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేలా ప్రమోట్ చేయడం చాలా కష్టం. ఒక సామాన్య కళాకారుడు వేసిన పెయింటింగ్‌పై ప్రముఖులతో సంతకం చేయించాలంటే అంత సులభం కాదు. కానీ వెంకటేష్ ఎవరి సహకారం లేకపోయినా పట్టుదలతో ప్రయత్నించి గొప్ప వ్యక్తులతో సంతకం తీసుకోగలిగాడు.

ఆ పెయింటింగ్ ప్రత్యేకం

ఇప్పటి వరకు దేశంలో ఈ తరహా ప్రయోగం ఎవ్వరూ చేయలేదనే చెప్పొచ్చు. ఒక పెయింటింగ్‌పై 100 మంది సంతకాలు చేయడం ఇదే ప్రథమం. అందులో 50 మంది వరల్డ్ క్లాస్ క్రికెటర్లు. మరో 50 మంది వివిధ రంగాలకు చెందిన భారతదేశప్రముఖులు. మాజీ రాష్ట్రపతులు ప్రణబ్‌ముఖర్జీ, అబ్దుల్‌కలాం, బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వంటి ప్రముఖులు సంతకాలు చేశారు.

> సచిన్ జీవితచరిత్రను వివరించేలా పెయింటింగ్ ఉంటుంది. సచిన ఆడిన వరల్డ్‌కప్‌లు, టెస్ట్‌ల్లో సాధించిన రికార్డులు, వన్డే రికార్డులు, సాధించిన సెంచరీలు...ఇలా అన్నీ ఈ చిత్రంలో చూడొచ్చు. సచిన్ మంచి బౌలర్ కూడా అన్న సంగతి తెలిసిందే. సచిన్ తీసిన వికెట్ల సంఖ్య 202ను ఈ పెయింటింగ్‌లో చూడొచ్చు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌లు, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌లు ... ఇలా సచిన్‌కు సంబంధించిన అన్ని అంశాలూ ఈ చిత్రంలో ఉంటాయి.

> ఒక పెయింటింగ్ విలువను మూడు రకాలుగా అంచనా వేస్తారు. 1. అది అతి పురాతనమైనదైనా అయి ఉండాలి. 2. ప్రఖ్యాత చిత్రకారులు వేసినదైనా అయి ఉండాలి. 3. విశేష ప్రాచుర్యం పొందినదైనా అయి ఉండాలి. ప్రస్తుతం వెంకటేశ్ తన సచిన్ పెయింటింగ్‌పై ప్రముఖుల సంతకాలు చేయించడం ద్వారా దాన్ని విశేష ప్రాచుర్యం పొందిన కేటగిరీలో వేలం వేయించాలని ప్రయత్నిస్తున్నాడు.

స్ఫూర్తి

"జీవితం సామాన్యంగా గడిపేయడం అస్సలు ఇష్టం ఉండదు. ఏదో సాధించాలి, ప్రశంసలు పొందాలి. గుర్తింపు తెచ్చుకోవాలి అనే బలమైన కోరిక నుంచి ఈ పెయింటింగ్ ఆలోచన పుట్టింది" అంటాడు వెంకటేశ్. "ఎంతో మంది ఉద్యమకారులు, కవులు, రచయితలు, కళాకారులు, జీవితాలను సమాజం కోసం త్యాగం చేసిన వారందరూ నాకు స్ఫూర్తినిస్తుంటారు. ముఖ్యంగా చెగువేరా జీవితం నాకెంతో స్ఫూర్తినిస్తూ ఉంటుంది" అంటాడీ యువకుడు. సచిన్‌లోని ఓర్పు, నిగర్వత్వం, ప్రశాంతత ఎప్పుడు స్ఫూర్తినిస్తుంటాయని అంటాడు ఈ యువ పెయింటర్. పెయింటింగ్‌పై సచిన్ ఆటోగ్రాఫ్ తీసుకోవడం కోసం వెంకటేశ్ చాలా కష్టపడ్డాడు. సచిన్‌ను కలిసి పెయింటింగ్ తీసుకోవడానికి ఏడాది పట్టింది. " పెయింటింగ్‌పై సచిన్ సంతకం తీసుకోవడానికి ఏడాది పట్టింది. ఒక లెజెండ్‌తో సంతకం పెట్టించాలంటే వారు సంతృప్తి చెందే విధంగా కారణం చెప్పగలగాలి. నేను సంతకం కోసం ప్రయత్నించిన వారిలో అతి కష్టమైంది మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంగారి సంతకం తీసుకోవడానికే. మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీతో సంతకం పెట్టించాక సరిగ్గా ప్రయత్నిస్తే ఏదీ అసాధ్యం కాదని అనిపించింది. ప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి హోదాలో ఉన్నప్పుడే సంతకం తీసుకున్నాను. ఇక ప్రధాని నరేంద్రమోదీ సంతకం ఒక్కటే మిగిలింది" అంటున్నాడు ఈ యువ తరంగం.

ప్రధాని సంతకం కోసం....

ప్రస్తుతం పెయింటింగ్‌పై ప్రధాని నరేంద్రమోదీ సంతకం చేయించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఆ తరువాత లండన్‌లో వేలం వేయాలన్నది తన ఆలోచన. లండన్‌లో వేలం వేయాలంటే మామూలు మాటలు కాదు. కనీసం పది లక్షల వరకు ఖర్చవుతుంది. అంత డబ్బు ఈ యువ చిత్రకారుడి దగ్గర లేదు. అందుకే స్పాన్సర్ల కోసం ప్రయత్నిస్తున్నాడు. "ఈ పెయింటింగ్‌పై వంద మంది ప్రముఖుల సంతకాల కోసం దాదాపు 20 లక్షల వరకు ఖర్చు చేశాను. లండన్‌లో వేలం వేయాలంటే మరో పది లక్షల వరకు ఖర్చవుతుంది. అంత డబ్బు సమకూర్చుకునే స్థితిలో లేను. ఎవరైనా దాతలు ముందుకొచ్చి సహాయం చేస్తే బాగుంటుంది" అని అంటున్నాడు వెంకటేష్.



విభిన్నం తన స్టైల్

సచిన్ పెయింటింగ్ ఒక్కటే కాకుండా రకరకాల పెయింటింగ్స్ వేశాడు. తెలంగాణ చరిత్రను వివరిస్తూ 'టెంపుల్ ఆఫ్ ఫ్రీడమ్' పేరుతో వేసిన పెయింటింగ్ విమర్శకుల మన్ననలు అందుకుంది. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతికి లోగోను వేశాడు. ఆ లోగోను ప్రభుత్వానికి పంపించాడు. లోగో కాంపిటీషన్‌లో విజయం సాధిస్తే ఆ లోగోనే ప్రభుత్వ అధికారిక లోగోగా మారుతుంది. ఇంకా అది పోటీ దశలోనే ఉంది. గుజరాత్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. అలాంటి నమూనా కాంస్య విగ్రహాన్ని ప్రధానికి బహుకరించాలని తయారు చేశాడు. ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాడు.

ఆశయం

ఈ పెయింటింగ్‌కు వేలంలో ఎంత వరకు పలకవచ్చనేది అంచనా వేయలేం. ప్రముఖ క్రీడాకారుడు సచిన్ జీవిత విశేషాలతో కూడిన పెయింటింగ్. అందులోనూ దానిపై ప్రముఖుల సంతకాలున్నాయి కాబట్టి 10 కోట్ల వరకు పలకొచ్చని అంచనా. వేలంలో వచ్చిన డబ్బుతో స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేయాలనేది వెంకటేష్ ఆశయం. ఈ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు తోడ్పడాలన్నది తన ఆలోచన. " దేశం గర్వించదగ్గ కళాకారుడిగా గుర్తింపు పొందాలని ఉంది.

ముందు నుంచీ తల్లితండ్రుల ప్రోత్సాహం చాలా ఉంది. వారి సహకారం మరువలేనిది. నేను ఉన్నత స్థానానికి చేరుకోవాలనేది వారి ఆశయం" అంటాడు వెంకటేశ్. ఫలితం కంటే ప్రయత్నాన్నే ఎక్కువగా ఆస్వాదిస్తానంటాడు ఈ యువ కళాకారుడు. "ఈ ప్రయోగం అంతిమంగా ఎలాంటి ఫలితాన్నిచ్చినా సంతోషమే. నా ప్రయత్నం ఒక దృఢమైన వ్యక్తిగా నన్ను తీర్చిదిద్దింది" అని అంటున్నాడు. ఈ కుర్రాడి ఆశయం నెరవేరాలని మనమూ కోరుకుందాం.

కొత్త బండి గురూ!

ఫేజర్... యమహో

భారతీయ ద్విచక్రవాహన విభాగంలో స్ట్రీట్ ఫైటర్ తరహా డిజైన్ కలిగిన బైక్‌లు 2008కు ముందు లేవనే చెప్పాలి. ఎఫ్‌జెడ్ 16తో యమహా ఆ తరహా బైక్‌లను మార్కెట్‌లోకి దించి కుర్రకారుకు ఎక్కడ లేని ఆనందం తీసుకువచ్చింది. ఆ తరువాత యువత అభిరుచులు మారుతుండటంతో అన్ని కంపెనీలు ఈ బైక్‌లలోనే ఇంజిన్ పవర్ పెంచుకుంటూ మోడల్స్ విడుదలచేస్తున్నాయి. బజాజ్ పల్సర్, కెటీఎం డ్యూక్, హోండా సీబీఆర్ లాంటివి ఈ కోవలో వచ్చిన బైక్‌లు. అయితే ఈ సెగ్మెంట్‌లో ఎక్కువ మంది 150సీసీ మోడల్స్‌తోనే హ్యాపీ అయ్యారు కానీ కొంతమంది మాత్రం ఇంకాస్త ఎక్స్‌ట్రా అంటున్నారు. ఈ ఎక్స్‌ట్రా అభిమానుల కోసమంటూ 250సీసీ మోడల్స్‌ను కంపెనీలు విడుదల చేస్తూనే ఉన్నాయి. ఈ సెగ్మెంట్‌లో 'ఎఫ్‌జెడ్ 25' అంటూ యమహా ఓ మోడల్ విడుదల చేయగా.. ఇప్పుడు అదే మోడల్ మీద పూర్తిగా ఆధారపడి 'ఫేజర్ 25'ను విడుదల చేసింది.

- ఈ నూతన మోడల్‌లో ఫుల్ బాడీ ఫ్రంట్ ఫెయిరింగ్ ఉండటం వల్ల ఏరోడైనమిక్స్ పరంగా అద్భుతంగా అనిపిస్తుంది.
- బజాజ్ పల్సర్ ఆర్ఎస్ 200, హోండా సీబీఆర్ 250కు పోటీగా నిలిచే అవకాశాలున్నాయని బైక్ చూడగానే ఓ అంచనాకు వస్తాం. ఎఫ్‌జెడ్ 25కు స్పోర్ట్ టూరర్ వెర్షన్‌గా ఫేజర్ 25ను చెప్పవచ్చు.
- 150 సీసీ ఫేజర్ తో పోలిస్తే 250సీసీ మోడల్ ఫుల్ బాడీ ఫ్రంట్ ఫెయిరింగ్‌ను కలిగి ఉండటం వల్ల విండ్ రెసిస్టెన్స్ కూడా బాగుండే అవకాశాలున్నాయి.
- ఇక పాత వెర్షన్‌కు అదనంగా జోడించిన మరో అంశం ఎల్ఈడీ డే టైమ్ పొజిషనింగ్ లైట్స్. అలాగని హెడ్‌ల్యాంప్ యూనిట్‌లో మాత్రం ఏ మార్పూ లేదు. లుక్స్ పరంగా కొద్దిపాటి మార్పులు చేసినా మెకానికల్‌గా పెద్ద మార్పులేవీ లేవు.
- వారాంతాలలో మహోన్నతమైన కథలు ప్రారంభమవుతాయి అంటూ యువతరం మరీ ముఖ్యంగా 20 -30 సంవత్సరాల యువతను లక్ష్యంగా చేసుకుని యమహా 'ఫేజర్ 25' ను డిజైన్ చేశారు.
- బీఎస్-4 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నప్పటికీ కేంద్రప్రభుత్వం 2019 సంవత్సరం నుంచి తప్పనిసరిగా బైక్‌లలో ఉండాలంటున్న ఏబీఎస్ మాత్రం దీనిలో లేదు. అసలే దేశంలో అత్యధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాద బాధితుల్లో ద్విచక్రవాహనదారులే అధికంగా ఉంటున్న వేళ, శక్తిమంతమైన ఇంజిన్, గరిష్ఠ వేగం కలిగిన బైక్‌లలో ప్రాథమిక సేఫ్టీ ఫీచర్ లేకపోవడం దురదృష్టమే. బహుశా కంపెనీ తమ అప్‌డేటెడ్ వెర్షన్స్‌లో ఈ ఫీచర్‌ను జోడించవచ్చేమో..!
- నిజానికి ఇప్పుడు ఇండియాలో నూతన మోటార్‌సైక్లింగ్ ధోరణి కనిపిస్తోంది. టూరింగ్ సంస్కృతి బాగా పెరిగింది. టూరింగ్ ఉత్సాహవంతుల అంచనాలను ఫేజర్ 25 అందుకుంటుందని కంపెనీ చెబుతోంది.
- లీటరుకు 43 కిలోమీటర్లు నడిచే ఈ బైక్‌లో 14 లీటర్ల ట్యాంక్ ఉంది. ఒక్క సారి ఫుల్ ట్యాంక్ చేస్తే దాదాపు 600 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు.

> - 'ఫేజర్ 25' ప్రస్తుతానికి సౌల్‌ఫుల్ సియాన్, రిథమాటిక్ రెడ్ కలర్స్‌లో లభిస్తుంది.
> - సెప్టెంబర్ 2017 నుంచి మార్కెట్‌లోకి అందుబాటులోకి రానుంది.
> - ధర : 1.28 లక్షల రూపాయలు.



ఆర్థరైటిస్‌కు మేలైన చికిత్స



శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో జీవక్రియల మార్పుల వలన, జన్యుపరమైన మార్పుల వలన వచ్చే కీళ్ల జబ్బుల్లో రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒకటి. ప్రపంచ జనాభాలో 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ఈ జబ్బుతో బాధపడుతున్నారు. 15 సంవత్సరాలలోపు వయసు గలవారిలో ఈ జబ్బు రావడం చాలా అరుదు. 20 సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల మధ్య వయసు గల వారిలో వచ్చే అవకాశం చాలా ఎక్కువ. పురుషులలో కన్నా స్త్రీలలో మూడింతలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది.

కారణాలు

శరీరంలోని జీవక్రియల అసమతుల్యత వలన, రోగ నిరోధక వ్యవస్థలోని మార్పుల వలన ఈ జబ్బు వస్తుంది. దీనితోపాటు శారీరక, మానసిక ఒత్తిడి కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఒత్తిడి వలన జన్యుపరమైన మార్పులు సంభవించి ఈ జబ్బు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరైన ఆరోగ్య పద్ధతులు పాటించనివారు, ధూమపానం, మద్యపానం చేసేవారిలో ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంటుంది.

లక్షణాలు

ఈ కీళ్ల జబ్బు వలన, కీళ్లలో ఉండే సైనవియల్ మెంబ్రెన్ దెబ్బతింటుంది. కీళ్లలో అవసరమైన సైబ్రస్ టిష్యూ పేరుకుపోతుంది. దానిని ప్యానస్ అంటారు. ఈ ప్యానస్ అనే చెడు పదార్థం వలన కీళ్లలో కార్టిలేజ్ దెబ్బతింటుంది. కీళ్లలో వాపులు తరచుగా వస్తూ పోతూ ఉంటాయి. ఈ జబ్బులో లక్షణాలు కొన్నిసార్లు అధికం అవడం, తాత్కాలికంగా ఉపశమనం లభిస్తుంది. ఎప్పుడైతే లక్షణాలు అధికం అయినప్పుడు జ్వరంగా ఉండటం, కీళ్లలో వాపులు, కీళ్లు ఎరుపెక్కడం, కీళ్లు బిగుసుకు పోవడం, తీవ్రమైన నొప్పి, కదలికలు తగ్గిపోతాయి. ఆకలి తగ్గిపోవడం రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో చేతి మణికట్టు, కీళ్లు, చేతి వేళ్లు, ముంజేతి కీళ్లు, మోకాళ్లు ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ ఆర్థరైటిస్‌తో కేవలం కీళ్లు దెబ్బతినడమే కాకుండా, శరీరంలో ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి.

ఊపిరితిత్తుల్లోని హైపో, గుండె పైపోర దెబ్బతినే అవకాశం ఉంటుంది. తద్వారా గుండె నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. తరుచుగా ఊపిరితిత్తులో ఇన్‌ఫ్లమేషన్ కారణంగా తుమ్ములు రావడం, దగ్గురావడం జరుగుతుంది. రక్తకణాల సంఖ్య పడిపోయి ఎనిమియాకు కారణం అవుతుంది. ప్లీహంలో వాపు వస్తుంది. కళ్లు, నీరు పొడిపారిపోవడాన్ని జోగ్రెన్ సిండ్రోమ్ అంటారు. చర్మం కిందిభాగంలో గుళికల్లాంటి ఆకారాలు ఏర్పడతాయియిఇ. వీటిని రుమటాయిడ్ నొడ్యుల్స్ అంటారు.

వ్యాధి నిర్ధారణ

రక్తంలో యాంటీబాడీస్ కనుగొనే పరీక్ష రుమటాయిడ్ ఫ్యాక్టర్ (ఆర్‌ఏ ఫ్యాక్టర్) పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. అలాగే యాంటి సిసిపి, యాంటి సిట్రులినేటెడ్, పెప్టైడ్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. ఏఎన్‌ఏ పరీక్ష ద్వారా కూడా నిర్ధారించవచ్చు. కీళ్లను ఎక్స్‌రే తీయించి ఎముకలలో ఎరోషన్స్‌ను గుర్తించి నిర్ధారించవచ్చు. సాధారణ పరీక్షలు సీబీపీ, ఈఎస్ఆర్, సీఆర్‌పీ పరీక్షలు కూడా వ్యాధిని నిర్ధారించడంలో సహాయపడతాయి.

జాగ్రత్తలు

ఇలాంటి కీళ్లజబ్బుల బారిన పడకుండా ప్రతిరోజు వ్యాయామం చేయాలి. సరియైన పోషకాహారం తీసుకోవాలి. ఎలాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శారీరక మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతినిత్యం యోగా, ధ్యానం చేయాలి.

హోమియో వైద్యం

రోగి మానసిక, శారీరక లక్షణాలను అనుసరించి హోమియో వైద్యం ఇవ్వడం జరుగుతుంది. లెడంపాల్, బ్రయోనియా, రస్టాక్స్, కాల్చికమ్, బెంజోయిక్ యాసిడ్, కాలిమూర్, పల్సటిల్లా తదితర మందులు ఉపకరిస్తాయి.



మెకానిక్ కార్నర్

మెయిన్‌టెనెన్స్‌కు నో బ్రేక్!

ఓ బైక్ ఫుల్ కండిషన్‌లో ఉండడమంటే ఇంజిన్ పరంగా ఎలాంటి లోపాలూ లేకుండా ఉండటం మాత్రమే కాదు. బైక్ బ్రేక్స్ కూడా కండిషన్‌లో ఉండటం. చాలామంది బ్రేక్స్ దగ్గరకు వచ్చే సరికి కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. 'మేం నెమ్మదిగానే వెళ్తాంలే' అనేవాళ్లూ ఉంటారు. 'ఆ మాత్రం కంట్రోల్ చేయలేమా?' అని దీర్ఘాలు తీసేవారూ ఉంటారు. బైక్ విషయంలో బ్రేక్ ఫెయిల్యూర్ జరగకపోవచ్చు.. కానీ అత్యవసర సమయాల్లో.. బ్రేకులు అనుకున్నంత పడకపోవచ్చు. రెగ్యులర్‌గా బ్రేకులను పరిశీలించడం, అవసరమైతే రిపేర్ చేయించడం తప్పనిసరని అంటున్నారు 'లక్ష్మీ మోటార్స్'కు చెందిన మెకానిక్ సుదర్శన్.

ఇప్పుడు వచ్చే బైక్‌లలో డ్రమ్ బ్రేక్స్ బదులుగా డిస్క్ బ్రేక్స్ వస్తున్నాయి. అయితే ఎక్కువ శాతం ఫ్రంట్ డిస్క్ ఉంటే వెనుక చక్రాలకు డ్రమ్ బ్రేక్స్ ఉండటం కనిపిస్తుంది. డ్రమ్ బ్రేక్స్‌లో బ్రేక్ షూస్ మార్చడం తరచుగా కనిపిస్తుంది. కానీ, డిస్క్ బ్రేక్స్ దగ్గరకు వచ్చే సరికి సెల్ఫ్ ఎడ్జస్టింగ్ అన్నట్లుగా ఉంటుంది. నిజానికి డిస్క్ బ్రేక్‌లలో ఎడ్వాంటేజ్ ఇది. దీనిలో డిజడ్వాంటేజ్ కూడా ఇదే!

- ప్యాడ్స్ ఉన్నాయా.. అరిగిపోయాయా అన్నది తెలుసుకోవడం కూడా కష్టం. అది తెలుసుకోవడానికి ఒక మార్గం.. మాస్టర్ లెవల్‌లో ఫ్లూయిడ్ లెవల్ ఇండికేటర్. ప్యాడ్స్ అరిగినకొద్దీ, కాలిపర్ పిస్టన్ మరింతగా బోర్ వైపు వెళ్తుంది. ఇక ఈ అరుగుదల కనుగొనాలంటే టైర్లు మార్చినప్పుడు తెలుస్తుంది.
- ఒక వైపు ప్యాడ్ ఎక్కువ అరిగితే.. పిస్టన్ సరిగా పనిచేయడం లేదని అర్థం. వీటిని మార్చడమే మంచిది.
- డ్రమ్ బ్రేక్స్‌కు సంబంధించి బ్రేక్ రాడ్ ఎడ్జస్ట్ చేయడం ద్వారా సరిచేసుకోవచ్చు. కానీ వర్షాకాలంలో ఈ బ్రేక్‌లలో నీరు చేరితే రస్ట్ చేరి, కీచుమంటూ శబ్దం వస్తుంటుంది. బ్రేక్ షూస్, డ్రమ్‌పై గీతలు పడే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి రెగ్యులర్ సర్వీసింగ్ చేయించడం మంచిది.
- బ్రేక్‌లో రస్ట్ చేరినప్పుడు వీల్స్ బయటకు తీసి గరుకు పేపర్‌తో దాన్ని పోగొట్టడం, లేదంటే ఎయిర్ క్లీన్ చేయడం వల్ల బ్రేక్స్ కండిషన్‌లో ఉంచుకోవచ్చు.



'సంతానలేమి'కి సరైన పరిష్కారం



నేటితరంలో 'సంతానలేమి' సమస్య నానాటికీ పెరిగిపోతోంది. మారుతున్న మానవుని జీవనశైలి, ఆహారపు అలవాట్లు, అధిక మానసిక ఒత్తిడి మరియు కొన్ని జన్యుపరమైన అంశాల వల్ల ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతోంది. 'సంతానలేమి' సమస్య తలెత్తేందుకు గల కారణాలు స్త్రీ-పురుషుల్లో సమాన స్థాయిలోనే ఉంటాయి. కొన్నిసార్లు ఏ లోపాలూ కనిపించకపోయినా, సంతానలేమి ఉత్పన్న కావచ్చు. ఇలా ఏర్పడే 'సంతానలేమి'ని వైద్యపరిభాషలో 'ఇడియోపతిక్ ఇన్‌ఫెర్టిలిటీ' అని పిలుస్తారు.

ప్రైమరీ ఇన్‌ఫెర్టిలిటీ: స్త్రీలు, తమ వివాహానంతరం ఒక సంవత్సర కాలం సాధారణ లైంగిక జీవితం గడిపినా గర్భం ధరించకపోవటం.

సెకండరీ ఇన్‌ఫెర్టిలిటీ: ఒకసారి గర్భధారణ జరిగి పిల్లలు కలగటం లేదా గర్భస్రావం జరగటంతో 2వసారి సంతానం కలగక పోవడం.

పురుషులలో 'సంతానలేమి'కి కారణాలు

అజూస్పెర్మియా: శుక్రకణాలు పూర్తి స్థాయిలో ఉత్పత్తికాకపోవడం
అలిగోస్పెర్మియా: శుక్రకణాలు తక్కువగా ఉత్పత్తి కావడం
అస్తినోస్పెర్మియా: శుక్రకణాలుఉత్పత్తి అయినప్పటికీ వాటి కదలికలు లేకపోవడం
టెరటోస్పెర్మియా: శుక్రకణాల నిర్మాణంలో తేడాలు ఉండటం
వెరికోసిల్: వృషణాలలో ఉండే రక్తనాళాలు వాపునకు గురికావడం
హైడ్రోసిల్: వృషణాలు ఉండే తిత్తిలో నీరు చేరడం, వృషణాలు శోధనకు గురికావటం లేదా అధిక వేడి తగలడం, అంగస్తంభన లోపం, శీఘ్రస్ఖలనం మొదలగు లైంగిక సమస్యలు

- పిట్యుటరీ, థైరాయిడ్. టెస్టోస్టెరాన్ హార్మోన్‌ల అసమతుల్యత
- అధిక బరువు, మధుమేహం, పొగతాగటం మరియు జన్యుపరమైన అంశాలు మొదలగునవి 'సంతానలేమి'కి కారణమవుతాయి.

స్త్రీలలో 'సంతానలేమి'కి కారణాలు

- గర్భసంచి చిన్నదిగా ఉండటం లేదా గర్భసంచి లేకపోవడం
- గర్భసంచి నిర్మాణంలో లోపాలు ఉండటం, గర్భసంచిలో కణుతులు ఏర్పడటం, ఎండోమెట్రియోసిస్
- ఫెలోపియన్ ట్యూబ్స్ లేకపోవడం, ట్యూబ్స్ మూసుకుపోవడం
- అండాశయ నిర్మాణ లోపాలు, అండాశయంలో సరైన ఎదుగుదల లేకపోవడం
- జననాంగం చిన్నదిగా ఉండటం, లేదా ఆ మార్గం మూసుకుపోవడం
- శుక్రకణాలు ఈదటానికి జననాంగ మార్గంలోని మ్యూకస్ పొర అనువుగా లేకపోవటం
- జననాంగం అధిక ఆమ్లగుణం కలిగి ఉండటం వలన శుక్రకణాలు చనిపోవటం

హార్మోన్ సమస్యలు: హైపోథారాయిడ్ మరియు హైపర్ థైరాయిడిజమ్ సమస్యలు, పీసీఓడి, ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ప్రొలాక్టిన్ హార్మోన్‌ల అసమతుల్యత వంటి అంశాలన్నీ 'సంతానలేమి'కి కారణమవుతాయి.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వైద్యం

జెనెటిక్ కాన్స్‌టిట్యూషనల్ వైద్యంలో జరిగే 'హోమియోకేర్ ఇంటర్‌నేషనల్' చికిత్సలో భాగంగా స్త్రీ-పురుషుల సంతానలేమి లోపాలను సరిచేయటం ద్వారా శాశ్వత పరిష్కారం అందించటంతో పాటు రెండవ, మూడవ సంతానానికి మార్గం సుగమం చేయటం జరుగుతుంది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికి హోమియోపతి ద్వారా ఆరోగ్యకరమైన జీవితం అందించాలన్నదే 'హోమియోకేర్' దృఢసంకల్పం. ఈ సంకల్పసాధనకు తగినట్లు, సమర్థవంతమైన చికిత్సలతో 'సంతానలేమి'ని శాశ్వతంగానయం చేయటం జరుగుతంది. ఇటీవలి కాలంలో దక్షిణాది రాష్ట్రాలలో ఘనంగా జరుపుకున్న 'హోమియోకేర్ బేబీ షో' కార్యక్రమాలలో భాగంగా కాన్స్‌టిట్యూషనల్ చికిత్సల సహాయంతో పండంటి సంతానం పొంది - తల్లిదండ్రులుగా మారిన దంపతులందరినీ సాదరంగా ఆహ్వానించి, వారి కుటుంబ సంతోషాలను హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ స్వయంగా పంచుకుంది. ఇక సంతానలేమి బాధితులెవరైనా సరే! మీకు దగ్గరలోని హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ క్లినిక్‌ను సంప్రదించి, సంతానం కలగాలన్న మీ 'కల'ను సాధ్యమైనంత త్వరలో 'నిజం'చేసుకోమని మా సలహా! ఇక ఆలస్యం మీదే!!



న్యూ ఎరైవల్



భారతీయ భాషల్లో 'ఓఎస్'!

స్మార్ట్‌ఫోన్స్‌లో ఆండ్రాయిడ్, ఐఓఎస్‌లు సూపర్ హిట్ ఆపరేటింగ్ సిస్టమ్స్. తాజాగా మన దేశంలో 'ఇండస్ ఓఎస్' స్మార్ట్‌ఫోన్స్ కోసం తయారైంది. ఇది వరల్డ్ ఫస్ట్ రీజనల్ మొబైల్ ఓఎస్ అని చెబుతోంది ఈ సంస్థ. ఇండస్ ఆపరేటింగ్ విషయానికొస్తే.. ఇందులో తెలుగు, కన్నడ, తమిళం, మళయాళంతో పాటు హిందీ, పంజాబీ, ఒడియా, బెంగాలీ, అస్సామీ లాంటి భాషలూ సపోర్ట్ చేస్తాయి. యూజర్ ఇంటర్‌ఫేస్ సింపుల్‌గా ఉండటంతో పాటు స్మార్ట్ యూజర్ ఫ్రెండ్లీగా పని చేస్తుంది. కేవలం ఒక స్వైప్‌తో ఇండస్ కీబోర్డు ప్యాటర్న్‌లో సులువుగా హిందీలోని వాక్యాలను ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేసుకోవచ్చు.

ఇందులో భాషల్లో ఏ పదం రాయాలన్నా ఫలానా పదం రాయాలనుకుంటున్నారనే ప్రిడిక్టర్ కనిపిస్తుంది. దీంతో వేగంగా టైప్ చేయవచ్చు. దీంతో పాటు ఇండస్ ఓఎస్‌కి ప్రత్యేకంగా యాప్ బజార్ ఉంది. ఇందులో పాటలూ, వీడియోలు, గేమ్స్ ఉంటాయి. ఇవన్నీ భారతీయతను ప్రతిబింబించేట్లు ఉంటాయి. మనం మాట్లాడితే చాలు ఆటోమాటిక్‌గా ఆ భాష తెరమీద కనిపిస్తుంది ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌లో. మొత్తానికి ఇండస్ ఓఎస్‌ను త్వరలో ఇంటెక్స్, సెల్‌కాన్, కార్బన్ మొబైల్స్‌లో ప్రీలోడెడ్‌గా ఇస్తారట. ప్రపంచంలోనే తొలి ప్రాంతీయ ఓఎస్ అయిన ఇండస్‌ను స్మార్ట్‌ఫోన్ ప్రియులు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే!

మార్కెట్లో..



కొత్త మోటో ఫోన్లు ఇవే..

దేశీయ మార్కెట్లో సాంసంగ్, షియోమీ, ఒప్పో, వివో.. లాంటి స్మార్ట్‌ఫోన్లకు పోటీగా మోటొరోలా కొత్త మోడల్స్‌తో ఆకట్టుకుంటోంది. ఆకర్షణీయమైన డిజైన్స్‌తో పాటు మంచి ఫీచర్స్‌తో మోటొ సంస్థ నుంచి తాజాగా మోటో 5ఎస్, మోటో 5 ఎస్ ప్లస్ ఫోన్లు విడుదలయ్యాయి. ఇవి రెండూ అమెజాన్‌లో లభ్యమవుతాయి. వీటిల్లో ఆండ్రాయిడ్ నౌగట్ 7.1 ఓఎస్ రన్ అవుతుంది. మోటో 5 ఎస్ ఫీచర్స్ విషయానికొస్తే.. తాకే తెర 5.2 హెచ్‌డీ, గొరిల్లా గ్లాస్ 3 ఉంటుంది. 4 జిబి ర్యామ్- 32 జిబి స్టోరేజ్ ఉండే ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 430 ప్రాసెసర్ ఉంది. 16 మెగా పిక్సల్ రియర్ కెమెరా, 5 మెగా పిక్సల్ ఫ్రంట్ కెమెరా, 3000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 15 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ ఉండే ఇందులో డ్యూయల్ సిమ్ సపోర్ట్ చేస్తుంది. ఫింగర్ ప్రింట్ సెన్సార్ ఉండే ఈ ఫోన్ గ్రే, గోల్డ్ కలర్‌లో లభ్యమవుతుంది. ఈ స్మార్ట్‌ఫోన్ ధర 13,999 రూపాయలు.

మోటో 5ఎస్ ప్లస్ విషయానికొస్తే.. 5ఎస్‌కి కాస్త మార్పుతో ప్లస్‌ను తీసుకొచ్చారు. తాకేతెర 5.5 ఫుల్ హెచ్‌డీ, 4 జీబీ ర్యామ్-64 జీబీ ఇంటర్నెల్ మెమొరీ ఉంటుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 625 ప్రాసెసర్ ఉండే ఈ ఫోన్‌లో రియర్ కెమెరా 13 మెగా పిక్సల్ డ్యూయల్ కెమెరా, ఇందులో చాలా ఫీచర్స్ ఉన్నాయి. ఫ్రంట్ కెమెరా 8 మెగా పిక్సల్. మిగతావన్నీ మోటో 5ఎస్‌లో ఉన్న ఫీచర్లే. ధర 15,999 రూపాయలు.

డైలీ సుడోకు - 166

5				1	7			
		1			9		3	
9	6				5		7	
		6						4
	5	7		6		3	1	
1						8		
	8		5				4	7
	7		4			1		
			9	7				2

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.


ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 165 సమాధానం

[illegible]

నివేదన

మన స్వభావాన్ని మనమెందుకు వదులుకోవాలి?



ఎన్నో మైళ్ల దూరం ప్రయాణం చేసి అలసిపోయిన ఒక బాటసారి, ఆ పక్కగానే వెళుతున్న ఒక నదిలో స్నానం చేయడానికి అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే ఒక సాధువు స్నానం కోసం ఆ నదిలోకి దిగిపోయి ఉన్నాడు. అయితే స్నానం చేయడం మానేసి నది ఒడ్డుకు 10 గజాల దూరం దాకా వెళ్లి దేన్నో పట్టుకోవడానికి ప్రయత్నించి, ఏదో షాక్ కొట్టినట్టు చెయ్యి విదిలించుకుని ఇవతలికి వచ్చేస్తున్నాడు. తన చెయ్యి అదిమి పట్టుకుంటూ విలవిల్లాడుతున్నాడు. అయినా ఆగకుండా అదే చోటికి పదే పదే వెళుతున్నాడు. మళ్లీ చేయి విదిలించుకుంటూ పక్కకు జరుగుతున్నాడు. ఆ వచ్చిన బాటసారికి అక్కడ ఏమవుతుందో అర్థం కాక, ఆ సాధువు దగ్గరగా వెళ్లాడు. "ఏమిటి స్వామీ! మీరేదో చేస్తున్నట్లున్నారు?" అన్నాడు ఎంతో వినమ్రంగా, అందుకాయన "ఈ వరదలో ఇదిగో ఈ తేలుకు కొట్టుకుపోతోంది. ఇలా వదిలేస్తే అది తన ప్రాణాలు కోల్పోవడం ఖాయం. అందుకే దీన్ని ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేస్తున్నాను" అన్నాడు "అది సరే గానీ స్వామీజీ! మీరు ఆ ప్రయత్నం చేస్తున్న ప్రతిసారీ అది మిమ్మల్ని కాటేస్తున్నట్లు అనిపిస్తోంది. నిజమేనా?" అన్నాడు. అందుకాయన "నిజమే నాయనా!" అన్నాడు సౌమ్యంగానే. ఆ వెంటనే "తేలు కాటు వేస్తుందని మీకు తెలిసి తెలిసి మీరెందుకు పదే పదే దాన్ని ఎందుకు పట్టుకుంటున్నారు? దాని మానాన దాన్ని వదిలేసి, మీరు మీ స్నానం ఆచరించండి స్వామీ!" అన్నాడు బాటసారి కాస్త అసహనంగానే. ఆ మాటలు విన్న సాధువు అతనికేసి మందహాసంతో చూస్తూ "నాయనా! కాటు వేయడం దాని స్వభావం. ఆపదలో ఉన్నప్పుడు కాపాడటం అనేది మనిషిగా మన స్వభావం. దాని సహజ స్వభావాన్ని కొనసాగించే విషయంలో దానికంత పట్టుదల ఉన్నప్పుడు, మన స్వభావాన్ని కొనసాగించే విషయంలో మన పట్టుదలను మనమెందుకు వదులుకోవాలి చెప్పు?" అన్నాడు. అలా అంటూనే మరో సారి ప్రయత్నించి, ఎట్టకేలకు తేలును ఒడ్డు మీదికి విసిరేయగలిగాడు. ఒడ్డున పడి అలా వెళ్లిపోతున్న తేలుకేసి సాధువు ఎంతో ప్రేమగా చూడసాగాడు. ఎంతైనా మహానుభావుల ఆలోచనా విధానమే వేరు కదా! అనుకుంటూ ఆరాధనగా సాధువుకేసి చూస్తూ, చేతులెత్తి నమస్కరించాడు బాటసారి.

కౌన్సెలింగ్

హృద్రోగులకు ప్రత్యేక ఆహారం ఉందా?



మా నాన్నగారి వయసు 68. రెండేళ్ల క్రితం ఆయనకు ఒక స్టెంట్ వేశారు. ప్రస్తుతానికి ఆరోగ్యంగానే ఉన్నారు. కాకపోతే హృద్రోగులు తీసుకునే ప్రత్యేకమైన ఆహారం ఏమైనా ఉందా? ఉంటే ఆ ఆహారం ఎలాంటిది? ఎలా తీసుకోవాలి? ఈ వివరాలు తెలుసుకోవాలని ఉంది.

- సి. నిరంజన్, మంచిర్యాల

గుండె జబ్బును నయం చేసి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్న మాట నిజమే. అలాంటి వాటిల్లో కొన్ని.....

- **ఓట్లు:** నీటిలో కలిసిపోగలిగే ఒక జిగురు పదార్థం, లిపిడ్స్‌ను తగ్గించే గుణం ఉన్న బి- గ్లూకాన్ వీటిలో ఉన్నాయి. రోజుకు 25 గ్రాముల ఓట్లు తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది.
- **వెల్లుల్లి:** చాలా పరిశోధనల్లో చెడు కొలెస్ట్రాల్ ఎల్.డి.ఎల్‌ను, ట్రైగ్లిసరైడ్లను తగ్గించే సానుకూల అంశాలు వెల్లుల్లిలో ఉన్నాయని తేలింది. రక్తాన్ని గడ్డకట్టించే త్రాంబోసిస్ సమస్యను వెల్లుల్లి అడ్డుకుంటుంది. దీనికి తోడు అధిక రక్తపోటును తగ్గించే శక్తి కూడా వెల్లుల్లికి ఉంది. రోజుకు రెండు వెల్లుల్లి పాయలను తీసుకుంటే ఈ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి.
- **మెంతులు:** వీటిలో పీచుపదార్థం పుష్కలంగా ఉంటుంది. వీటిల్లోని మొత్తం 50 శాతం పీచుపదార్థంలో 20 శాతం జిగురుతో ఉండే పీచుపదార్థం ఉంటుంది. ఇది పైత్యరసంలోని ఆమ్లాల, తటస్థమైన స్టెరాయిడ్ల విసర్జనను పెంచుతుంది. దీనికి తోడు కాలేయంలో కొలెస్ట్రాల్ ఒత్తిడిని తగ్గిస్తుంది. అందువల్ల రోజుకు 20 గ్రాముల మెంతులు తీసుకుంటే ఈ ప్రయోజనాలన్నీ కలుగుతాయి.
- **సోయాపాలు:** సోయాలోని మాంస కృత్తులకు కొలెస్ట్రాల్‌ను తగ్గించే శక్తి ఉంది. దీనితో పెరుగు కూడా తయారు చేసుకోవచ్చు. రోజుకు 300 మి.లీటర్ల సోయా పాలు తీసుకుంటే హృద్రోగులకు ఎంతో మేలు కలుగుతుంది.

మీకు మీరే డాక్టర్

పిప్పళ్లు చక్కని ఔషధ గుళికలు



- ఒక గ్రాము పిప్పళ్ళ చూర్ణానికి, 5 గ్రాముల పాత బెల్లం కలిపి సేవిస్తే, ఉబ్బసం, దగ్గు తగ్గుతాయి.
- ఒక గ్రాము పిప్పళ్ళ చూర్ణాన్ని అర స్పూను తేనె తో కలిపి తీసుకుంటే ఎసిడిటి తగ్గుతుంది.
- అర గ్రాము పిప్పళ్ల చూర్ణాన్ని నీళ్లతో తీసుకుంటే, వాంతులు, విరేచనాలు (డిసెంట్రీ) తగ్గుతాయి.
- మట్టి మూకుడులో పిప్పళ్లను దోరగా వేయించి, మెత్తటి చూర్ణం చేసుకుని, మూడు గ్రాముల మోతాదులో ఒక స్పూను తేనెతో తీసుకుంటే, కడుపు ఉబ్బరం సమస్య తగ్గడంతో పాటు ఆకలి పెరుగుతుంది.
- పిప్పళ్లు, మోడి, శొంఠి, మిరియాలు సమపాళ్లల్లో కలిపిన చూర్ణాన్ని, 2 గ్రాముల మోతాదులో అరస్పూను తేనెలో కలిపిగానీ, 30 మి.లీ. కషాయంలో ఒక స్పూను తేనె కలిపిగానీ సేవిస్తూ ఉంటే చాలా కాలంగా వేధిస్తున్న జలుబు, బొంగురు గొంతు సమస్యలు తగ్గిపోతాయి.
- పిప్పళ్లు, వస సమభాగాలుగా తీసుకుని, మూడు గ్రాముల మోతాదులో వేడినీటితో గానీ, పాలతో గానీ కలిపి రోజూ రెండు పూటలా తీసుకుంటే మైగ్రేన్ తగ్గుతుంది.
- రెండు గ్రాముల పిప్పలి మూల (మోడి) చూర్ణానికి తేనె కలిపి, రోజుకు మూడు పూటలా సేవిస్తే అధిక బరువు తగ్గుతుంది. అయితే ఈ తీసుకున్న గంటవరకు నీళ్ల తప్ప ఇతర ఆహార మేదీ తీసుకోకూడదు.
- ఐదు గ్రాముల పిప్పలి మూల(మోడి) చూర్ణాన్ని అరకప్పు మజ్జిగలో కలిపి రెండు పూటలా సేవిస్తే ప్రసవానంతరం ఎత్తుగా మారిన పొత్తి కడుపు తగ్గిపోయి, పొట్ట చదునుగా అవుతుంది.

నయాహవా

ఒంపుల కనుబొమలోయ్!



మొన్నటిదాకా పక్షుల ఈకల్లాగా ఉండే కనుబొమల ట్రెండ్ నడిచింది. తాజాగా ఆ స్టయిల్‌కే కాస్త టచ్ ఇచ్చి 'స్విగిల్ బ్రోస్ బ్యూటీ' ట్రెండ్ వచ్చింది. స్విగిల్ బ్రోస్ ట్రెండ్ ఏంటంటే.. కనుబొమలు ఒంపులు తిరిగినట్లు స్టయిలిస్టులు డిజైన్ చేస్తారు. జస్ట్.. బ్లాక్ పెన్సిల్‌తో ఈ వొంపుల్ని సృష్టిస్తారు. విదేశాల్లో ఫ్యాషన్‌ను అమితంగా ఫాలో అయ్యేవారు, మోడల్స్ ఈ ట్రెండ్‌ను అనుకరిస్తున్నారు. స్విగిల్ బ్రోస్ ఫేస్‌తో సెల్ఫీలు తీసుకుని వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. కొందరు ఇంకాస్త ముందుకెళ్లి పెదాలకు వొంపు తిరిగినట్లు లిప్‌స్టిక్‌ను అప్లై చేసుకుంటున్నారు.




రామ్‌చరణ్

రాత్రివేళలో.. 'రంగస్థలం'

రామ్‌చరణ్, సమంత తొలిసారి జంటగా నటిస్తోన్న చిత్రం 'రంగస్థలం.. 1985'. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, మోహన్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన విలేజ్ సెట్‌లో నైట్ ఎఫెక్ట్‌లో మూడు రోజుల నుంచీ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. హీరో హీరోయిన్‌లతో పాటు ప్రకాశ్‌రాజ్, జగపతిబాబు, నరేశ్, ఆది పినిశెట్టి తదితరులపై వీటిని తీస్తున్నారు. "ఇదే సెట్‌లో ఓ పాటను కూడా తీయనున్నాం. మునుపటి షెడ్యూళ్లలో రెండు పాటలను తీశాం. సుకుమార్ కెరీర్‌లో ఇది బెస్ట్ స్టోరీ, బెస్ట్ మూవీ అవుతుంది. రామ్‌చరణ్ పెర్ఫార్మెన్స్ హైలైట్‌గా నిలుస్తుంది. అక్టోబర్ నెలాఖరుతో షూటింగ్ పూర్తి చేస్తాం. వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనేది మా సంకల్పం" అని నిర్మాతలు తెలిపారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.



ఆ ప్రాజెక్ట్ జెడ్‌లో...



సందీప్ కిషన్, లావణ్యా త్రిపాఠి జంటగా నటించిన 'మాయవన్' చిత్రం తెలుగులో 'ప్రాజెక్ట్ జెడ్'గా అనువాదమవుతోంది. తమిళ నిర్మాత సి.వి.కుమార్ దర్శకత్వం వహించిన తొలి చిత్రమిది. జాకీష్రాఫ్ కీలక పాత్రధారుడు. ఎస్.కె.బషీద్, ఎస్.కె.కరిమున్నీసా నిర్మాతలు. నిర్మాత బషీద్ మాట్లాడుతూ "సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ సినిమా ఇది. రానున్న పదేళ్లల్లో పరిస్థితులు ఎలా ఉంటాయన్న ఇతివృత్తంతో రూపొందింది. సెప్టెంబర్ రెండోవారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని అన్నారు.

ఫస్ట్‌లుక్ 'మళ్లీ వచ్చిందా..!'



కిరణ్, దివ్యరావు జంటగా నటిస్తున్న చిత్రం 'మళ్లీ వచ్చిందా'. కె.నరేంద్రబాబు దర్శకుడు. వెంకటేశ్. సి నిర్మాత. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. దర్శకుడు నరేంద్రబాబు మాట్లాడుతూ "ఓ దెయ్యం ఫోన్ నుంచి ఫోన్‌కి కూడా వెళ్లి మనుషుల్ని భయపెట్టగలదని తెలిపే సినిమా ఇది. ఆద్యంతం ఉత్కంఠంగా సాగుతుంది" అని తెలిపారు.


ఫస్ట్‌లుక్ కోసం పది కిలోలు తగ్గా...

- రాయ్ లక్ష్మీ





రాయ్ లక్ష్మీ బాలీవుడ్‌లో 'జూలీ 2' ద్వారా నాయికగా పరిచయమవుతోంది. చాలా కాలంగా ఈ సినిమా నిర్మాణంలో ఉంది. నిజానికి ఇది ఆమె తొలి బాలీవుడ్ ఫిల్మ్ కాదు. సోనాక్షి సిన్హా టైటిల్ రోల్ చేసిన 'అకీరా'లో ఒక చిన్న పాత్రలో ఆమె కనిపించింది. 'జూలీ 2' ఆమె పూర్తి స్థాయి చిత్రం. ఇందులో ఆమె చాలా 'బోల్డ్'గా నటించిందనీ, ఆమెను చూసి ప్రేక్షకులు మతులు పోగొట్టుకుంటారనీ బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇది 2004లో వచ్చిన నేహా ధూపియా సినిమా 'జూలీ'కి సీక్వెల్. అప్పట్లో ఆ సినిమాలోని చుంబన, శృంగార సన్నివేశాలు వార్తల్లో నిలిచాయి. దాన్ని రూపొందించిన దీపక్ శివ్‌దాసాని ఈ సీక్వెల్‌నూ డైరెక్ట్ చేస్తున్నాడు. మంగళవారం యూట్యూబ్‌లో విడుదల చేసిన టీజర్‌ని బట్టి చూస్తుంటే రాయ్ లక్ష్మీ బాగానే స్కిన్ షో చేసినట్లు అర్థమవుతోంది. 'జూలీ 2'.. ఆమెకు 50వ చిత్రం కావడం గమనార్హం. "ఈ సినిమాలో 96 భిన్నమైన దుస్తుల్లో కనిపిస్తా. ఫస్ట్‌లుక్ కోసం పది కిలోలు తగ్గా. తర్వాత తిరిగి అంతే బరువు పెరిగా" అని చెప్పింది లక్ష్మీ. ఈ చిత్రంలో రతి అగ్నిహోత్రి, సాహిల్ సలాథియా, ఆదిత్య శ్రీవాస్తవ, రవికిషన్, పంకజ్ త్రిపాఠి, నిషికాంత్ కామత్ కీలక పాత్రలు పోషించారు. బాలీవుడ్‌లోని చీకటి రహస్యాలు, మాఫియా-పాలిటిక్స్ మధ్య సంబంధాల్ని ఈ సినిమా చూపించనుంది.







▼ 362.43	▼ 116.75	▲ 520	▲ 805	▼ 52పైసా50	▼ ముడి చమురు
సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	Vs డాలర్	
31388.39	9796.05	29,915	40,030	64.02	51.61
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)

ఎంఆర్ఎఫ్ నుంచి ప్రీమియం శ్రేణి టైర్లు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఎంఆర్ఎఫ్ లిమిటెడ్.. ఫెర్‌ఫింజా పేరుతో లగ్జరీ, ప్రీమియం శ్రేణి కార్ల టైర్లను విడుదల చేసింది. లగ్జరీ, ప్రీమియం వాహన సెగ్మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు కంపెనీ తెలిపింది. ప్రముఖ క్రికెటర్, ఎంఆర్ఎఫ్ టైర్స్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఎబి డి విల్లీర్స్ ఈ టైర్లను మార్కెట్లోకి విడుదల చేశారు. ఫెర్‌ఫింజా శ్రేణి టైర్లకు అంతర్జాతీయ లగ్జరీ కార్ల తయారీదారుల నుంచి అమోదం కూడా లభించిందని పేర్కొంది. తొలుత దేశీయ మార్కెట్లో ఈ టైర్లను విక్రయించనున్నట్లు ఎంఆర్ఎఫ్ తెలిపింది. ఈ తరహా టైర్లను తీసుకురావటం తమలాంటి కంపెనీలకు ఎంతో కీలకమైనదని, అంతేకాకుండా ప్రతి ఉత్పత్తి శ్రేణిలోనూ ఉండాలని కోరుకుంటున్నట్లు ఎంఆర్ఎఫ్ చైర్మన్ కెఎం మమ్మెన్ తెలిపారు. ఈ లగ్జరీ టైర్ల కోసం ఆటోమొబైల్ దిగ్గజ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు.

మార్కెట్లో మోటో జి ఎస్, జి ప్లస్ స్మార్ట్‌ఫోన్లు

- ధర రూ.13,999- రూ.15,999

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మోటో జి సిరీస్‌లో మోటో జి ఎస్, మోటో జి ప్లస్ స్మార్ట్‌ఫోన్లను మోటోరోలో మార్కెట్లోకి తీసుకువచ్చింది. మోటోరోలా మొబిలిటీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుధీన్ మాథూర్, ప్రొడక్ట్ హెడ్ అనుజ్ శర్మ ఈ ఫోన్లను విడుదల చేశారు. జి ఎస్ ప్లస్ ధర 15,999 రూపాయలుండగా, జి ఎస్ ధర 13,999 రూపాయలుగా ఉంది. బుధవారం నుంచి ఇ-కామర్స్ పోర్టల్ అమెజాన్, మోటో హబ్స్‌లో ఈ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉంటాయని మోటోరోలా వెల్లడించింది. జి ఎస్ ప్లస్, జి ఎస్ స్మార్ట్‌ఫోన్లతో మోటో జి పోర్టుఫోలియోను మరింతగా విస్తరించినట్లు తెలిపింది. పూర్తి మెటల్ బాడీతో రూపొందించిన ఈ స్మార్ట్‌ఫోన్లు కేవలం 15 నిమిషాల టర్బో పవర్ చార్జింగ్‌తో ఐదు గంటల పాటు బ్యాటరీ పనిచేస్తుందని పేర్కొంది. మోటో జి5, జి5 ప్లస్ స్మార్ట్‌ఫోన్లకు ఇవి పూర్తిగా అప్‌గ్రేడెడ్ మోడల్స్ అని తెలిపింది.

జిఎస్ ఫీచర్లు..,

- 5.2 అంగుళాల ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే
- 1,4 గిగాహెట్జ్ క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ ఆక్టాకోర్ ప్రాసెసర్
- 4జిబి రామ్, 32 జిబి అంతర్గత మెమరీ
- 16 మెగాపిక్సల్ హై రిజల్యూషన్ కెమెరా

జిఎస్ ప్లస్ ఫీచర్లు..

- 5.5 అంగుళాల ఫుల్ హెచ్‌డి డిస్‌ప్లే
- క్వాల్‌కామ్, స్నాప్‌డ్రాగన్ 2.0 గిగాహెట్జ్ ఆక్టాకోర్ ప్రాసెసర్
- 4జిబి రామ్, 64 జిబి అంతర్గత మెమరీ
- రెండు 13 మెగాపిక్సల్ వెనుక కెమెరాలు, 8 ఎంపి ముందు కెమెరా
- 3000 ఎంఎహెచ్ బ్యాటరీ



మూడేళ్లలో రూ.500 కోట్ల టర్నోవర్ టార్గెట్

- వాటర్ ప్యూరిఫైయర్ విభాగంపై బ్లూస్టార్ బెట్టింగ్


హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వచ్చే మూడేళ్ల కాలంలో వాటర్ ప్యూరిఫైయర్ మార్కెట్లో 10 శాతం మార్కెట్ వాటాను చేజిక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్లూస్టార్ ప్రెసిడెంట్ (సేల్స్) సిపి ముకుందన్ మీనన్ వెల్లడించారు. మంగళవారం నాడిక్కడ కొత్త శ్రేణి వాటర్ ప్యూరిఫైయర్లను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది అక్టోబరులో కంపెనీ రెసిడెన్షియల్ వాటర్ ప్యూరిఫైయర్ మార్కెట్లోకి అడుగుపెట్టిన నాటి నుంచి ఉత్పత్తులకు అద్భుతమైన స్పందన లభిస్తోందని చెప్పారు. గత ఏడాది మొత్తం 15 ఉత్పత్తులను విడుదల చేయగా ప్రస్తుతం దాన్ని 21కి పెంచినట్లు ఆయన తెలిపారు.



ఇందులో ఆర్ఒ, యువి, ఆర్‌ప్లస్ యువి సహా డబుల్ లేయర్డ్ ఆర్ఒ ప్లస్ యువి ప్రొటెక్షన్ ఉత్పత్తులన్నాయని చెప్పారు. స్టెల్లా, ప్రిస్మా, ఎడ్జ్, మెజెస్టో, ప్రిస్టినా సిరీస్‌లో వాటర్ ప్యూరిఫైయర్లను విక్రయిస్తున్నట్లు మీనన్ పేర్కొన్నారు. ఈ ఉత్పత్తుల ధరల శ్రేణి 7,900 రూపాయల నుంచి 44,900 రూపాయల వరకు ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్లలో ఇప్పటికే ఆరు వేలకు పైగా ప్యూరిఫైయర్లను విక్రయించామని, సంవత్సరాంతం నాటికి దీన్ని పదివేలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరంలో వాటర్ ప్యూరిఫైయర్ విభాగం టర్నోవర్ 60 కోట్ల రూపాయల టర్నోవర్‌ను నమోదు చేయగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 120 కోట్ల రూపాయల టర్నోవర్‌ను సాధించవచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. కొత్త ఉత్పత్తులు, నెట్‌వర్క్ విస్తరణ ద్వారా 2020-21 నాటికి ప్యూరిఫైయర్ విభాగం టర్నోవర్‌ను 500 కోట్ల రూపాయలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మీనన్ తెలిపారు.

జిఎస్‌టి వసూళ్లు రూ.92 వేల కోట్లు

జూలైలో టార్గెట్‌ను దాటిన వసూళ్లు.. ఆర్థిక మంత్రి జైట్లీ వెల్లడి



న్యూఢిల్లీ: నానా రకాల పరోక్ష పన్నులన్నింటినీ విలీనం చేసి కొత్తగా ప్రవేశపెట్టిన జిఎస్‌టి కింద జూలైలో 92,283 కోట్ల రూపాయలు వసూలైనట్లు ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వెల్లడించారు. జిఎస్‌టి కింద మొత్తం 59.57 లక్షల మంది నమోదు చేసుకోగా వారిలో 38.3 లక్షల మంది (64.4 శాతం) మాత్రమే పన్ను చెల్లించినట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో జిఎస్‌టి కింద నమోదయ్యే పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుందనీ, దాంతో పాటు పన్ను వసూళ్లు కూడా పెరుగుతాయని జైట్లీ చెప్పారు. వాస్తవానికి బడ్జెట్ టార్గెట్ ప్రకారం, జూలైలో పన్నుల వసూళ్ల మొత్తం 91,000 కోట్లు ఉంటుందని అంచనా వేశామని, ఇప్పుడు దానిని అధిగమించామని కూడా జైట్లీ తెలిపారు. మొత్తం నూరు శాతం మంది పన్ను చెల్లింపుదారులు రిటర్న్స్ ఫైల్ చేస్తే రాబడి మొత్తం ఇంకా పెరుగుతుందని కూడా జైట్లీ ధీమా వ్యక్తం చేశారు. పాత సిస్టమ్ నుంచి జిఎస్‌టికి మారిన పన్ను చెల్లింపుదారుల సంఖ్య 72.33 లక్షలుంటుందనీ అయితే లాంఛనాలన్నీ పూర్తి చేసి రిటర్న్స్ ఫైలింగ్‌కు సిద్ధంగా ఉన్న వారు మాత్రం 59.57 లక్షలని జైట్లీ వివరించారు. జిఎస్‌టి ఫైలింగ్‌లో జాప్యం చేస్తున్న వారినుంచి రోజుకు 100 రూపాయల చొప్పున జరిమానా వసూలు చేయనున్నట్లు మంత్రి వివరించారు.

ఇదీ లెక్క..

జూలైలో వసూలైన జిఎస్‌టి మొత్తం 92,283 కోట్ల రూపాయలు. ఇందులో సెంట్రల్ జిఎస్‌టి వాటా 14,894 కోట్ల రూపాయలు. స్టేట్ జిఎస్‌టి పద్దులో వసూలైన మొత్తం 22,722 కోట్ల రూపాయలు. ఇది కాకుండా దిగుమతులపైనా, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి సరుకులు ఎగుమతి చేసినప్పుడు విధించే ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి కింద వసూలైన మొత్తం 47,469 కోట్ల రూపాయలు కాగా ఇందులో దిగుమతి పన్నుల వాటా 20,964 కోట్ల రూపాయలు. లగ్జరీ ఉత్పత్తులు, నిరుత్సాహపర్చాల్సిన జాబితాలోని వస్తువులపై విధించే సెస్ ద్వారా వసూలైన మొత్తం మరో 7,198 కోట్ల రూపాయలుంది.

రూ. 8,000 కోట్లు ఇరుక్కుపోయాయి...

జిఎస్‌టి వల్ల రత్న మాణిక్యాలు, వజ్రాలు, ఆభరణాల ఎగుమతి సంస్థలకు చెందిన దాదాపు 8,000 కోట్ల రూపాయలు ఇరుక్కుపోయాయని జెమ్స్ అండ్ జువెలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ వెల్లడించింది. ప్రభుత్వం పరిశ్రమను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు ప్రవీణ్ శంకర్ పాండ్య చెప్పారు. ఎగుమతిదారులపై జిఎస్‌టిని ఆయన ఆక్షేపించారు. మేడ్ ఇన్ ఇండియాకు నిఖార్సైన ఉదాహరణ వజ్రాభరణాలు, బంగారు ఆభరణాల పరిశ్రమనే అని పాండ్యా చెప్పారు. దేశీయ జెమ్స్ అండ్ జువెలరీ ఎగుమతుల మొత్తం 2022 నాటికి 6000 కోట్ల డాలర్లకు చేరే అవకాశం ఉందని కూడా ఆయన అన్నారు.

సెస్ పెంపుపై ఆర్డినెన్స్

మిడ్ సైజు, పెద్ద సైజు కార్లు, ఎస్‌యువిలపై జిఎస్‌టి సెస్‌ను ప్రస్తుత 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసే విషయంపై కేంద్ర ప్రభుత్వం బుధవారం నాడు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత ఎస్‌యువిల ధరలను మోడల్స్‌ను బట్టీ, కంపెనీలను బట్టి 1.1 లక్ష రూపాయల నుంచి 3 లక్షల రూపాయల వరకు తగ్గించారు. ఇపుడు సెస్‌ను పెంచడం వల్ల ధరలు మళ్లీ పాత స్థాయికి చేరే అవకాశం ఉంది. కార్లపై ఇప్పటికే జిఎస్‌టి 28 శాతం ఉన్న విషయం తెలిసిందే. తాజాగా సెస్‌ను కూడా పెంచడం వల్ల అమ్మకాలపై ప్రభావం ఉంటుందని ఆటోమొబైల్ పరిశ్రమవర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

హాస్పిటల్ గదుల అద్దెకు జిఎస్‌టి లేదు..

ప్రైవేట్ ఆస్పత్రుల్లోని గదులపై వసూలు చేసే అద్దెను జిఎస్‌టి నుంచి ప్రభుత్వం మినహాయించింది.

వ్యక్తిగత ద్వేషాలు లేవు

- నిర్వహణా లోపాలపైనే ఆందోళన



న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ పాత డైరెక్టర్ల బోర్డు సభ్యులపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ద్వేషాలు లేవని కంపెనీ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎన్ఆర్ నారాయణ మూర్తి చెప్పారు. వారి హయాంలో కంపెనీ నిర్వహణలో చోటు చేసుకున్న లోపాలపైనే ఆందోళన చెందినట్లు మంగళవారం జరిగిన ఇన్వెస్టర్స్ కాన్ఫరెన్స్‌లో తెలిపారు. 'గత బోర్డు అనుసరించిన లోపభూయిష్టమైన నిర్వహణ విధానాలపైనే నా ఆందోళన. వాటాదారుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే అలా చేశా. అంతే తప్ప వ్యక్తి గత ప్రయోజనాల కోసమో లేక ఇతరుల ప్రయోజనాల కోసమో కాదు' అన్నారు. అయినా పాత బోర్డు సభ్యులు సిక్కా రాజీనామాకు నేనే కారణమంటూ తన మీద వ్యక్తిగత విమర్శలు చేసినట్లు అసంతృప్తి వ్యక్త చేశారు.

హెటెరో జడ్చర్ల ప్లాంట్‌పై ఎఫ్‌డిఎ అభ్యంతరాలు

న్యూఢిల్లీ: హైదరాబాద్‌కు చెందిన హెటెరో లాబ్స్ జడ్చర్ల ఉత్పత్తి యూనిట్‌పై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్‌డిఎ) అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి కంపెనీకి ఒక హెచ్చరిక లేఖ రాసింది. ఈ యూనిట్‌లో ఔషధాల ఉత్పత్తికి ఉపయోగించే పరికరాల శుభ్రత, నిర్వహణ, శానిటైజేషన్, స్టెరిలైజేషన్ సరిగా లేదని పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 7-16 తేదీల మధ్య చేపట్టిన తనిఖీల్లో ఈ విషయం గమనించినట్లు పేర్కొంది.

మరో ఆరేడు నెలల్లో ఐకియా స్టోర్

- రూ. 1,000 కోట్లకు పెరిగిన పెట్టుబడి
- ఫర్నీచర్, సోఫాల ఎగుమతికి హబ్‌గా ఇండియా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): స్వీడన్‌కు చెందిన రిటైల్ దిగ్గజం ఐకియా హైదరాబాద్ హైటెక్ సిటీలో ఏర్పాటు చేస్తున్న భారీ స్టోర్ నిర్మాణం పనులు ఊపందుకున్నాయి. నాలుగు లక్షల చదరపు అడుగుల వైశాల్యంతో నిర్మిస్తున్న ఈ స్టోర్‌ను 2018 మార్చి-ఏప్రిల్ నాటికి ప్రారంభించనున్నట్లు సంస్థ భారత ప్రతినిధి పాట్రిక్ ఆంటోనీ, ఐకియా తెలంగాణ ఎండి జాన్ ఎచిలియా మంగళవారం నాడు హైదరాబాద్‌లో వెల్లడించారు. వాస్తవానికి ఈ ఏడాది ఆఖరులోగా స్టోర్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ గతేడాది నిర్మాణం పనులు ప్రారంభించిన తొలి నాళ్లలోనే భారీ వర్షాలు పడటంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. పైగా వచ్చే 60,70 ఏళ్ల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న కారణంగా ఎక్కడా రాజీపడకుండా, పకడ్బందీగా నిర్మాణం పనులు చేపడుతున్నామనీ అందువల్ల ఒకటి రెండు నెలల జాప్యాన్ని తాము పట్టించుకోవడం లేదని వారు వివరించారు. రిటైల్ రంగంలో నూరు శాతం ఎఫ్‌డిఐకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన తర్వాత దేశంలోకి అడుగుపెట్టిన తొలి విదేశీ దిగ్గజం ఐకియా తొలి స్టోర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ స్టోర్ నిర్మాణ పనుల్లో ప్రగతిని చూపేందుకు విలేకరులను పాట్రిక్ బృందం ఆహ్వానించింది. ఈ సందర్భంగా పలు అంశాలను వారు పంచుకున్నారు.

వచ్చే ఏడేళ్లలో పాతిక స్టోర్లు..

హైదరాబాద్ తర్వాత ఏడెనిమిది నెలల వ్యవధిలో రెండో స్టోర్ ముంబైలో, మూడో స్టోర్ బెంగళూరులో ఐకియా ప్రారంభిస్తుంది. 2025 నాటికి మొత్తం 25 స్టోర్స్‌తో భారత్‌లో విస్తరించే లక్ష్యంతో ఉన్న ఈ సంస్థ ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, చెన్నై, పుణె, సూరత్, కోల్‌కతా, అహ్మదాబాద్‌ల్లోనూ స్థలాల కొనుగోలుపై దృష్టి సారించింది.

రూ. 1,000 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్

హైదరాబాద్ స్టోర్‌పై ఇన్వెస్ట్‌మెంట్ మొత్తం మొదట అనుకున్న 800 కోట్ల రూపాయల నుంచి 1,000 కోట్ల రూపాయలకు పెరిగిందని పాట్రిక్ చెప్పారు. దాదాపు 10 వేల రకాల వస్తువులు హైదరాబాద్ స్టోర్‌లో విక్రయిస్తామనీ, ఇందులో 800 వస్తువులు దేశీయ అవసరాలకు అనుగుణంగా తయారైనవి ఉంటాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ స్టోర్‌లో దాదాపు 800 మందికి ఉపాధి అవకాశం లభిస్తుంది. ఈ డిసెంబర్‌లోగా 400 మందిని రిక్రూట్ చేయనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐకియా అనుసరిస్తున్న సంప్రదాయం ప్రకారం, మొత్తం ఉద్యోగుల్లో 50 శాతం మంది మహిళలు ఉంటారని పాట్రిక్ తెలిపారు.

పెరిగిన ఎగుమతులు..

ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో 400 స్టోర్స్‌ను నిర్వహిస్తున్న ఐకియా, ఫర్నీచర్, ఫర్నీషింగ్స్, గృహవినియోగ వస్తువులు, గృహాలంకరణ వస్తువుల విక్రయాల్లో మేటిగా ఉంది. భారత్‌లో తమకు 52 మంది సప్లయర్స్ ఉన్నారనీ, వీరి నుంచి సేకరిస్తున్న వస్తువులను ప్రపంచవ్యాప్తంగా తమ స్టోర్స్ ద్వారా విక్రయిస్తున్నామని పాట్రిక్ చెప్పారు. భారత్ నుంచి సోర్స్ చేస్తున్న ఉత్పత్తుల విలువ 31.5 కోట్ల యూరోలు ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో ఫర్నీచర్, సోఫాల తయారీకి సంబంధించి భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చే ఆలోచన ఉన్నట్టు చెప్పారు. ఫర్నీచర్ తయారీకి అవసరమైన కలప కోసం ప్రభుత్వ సంస్థలతో ఒప్పందాల కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

ఆర్‌పవర్ ముంబై విద్యుత్ వ్యాపారంపై గ్రీన్‌కో నజర్

- డీల్ విలువ రూ.13,000 కోట్లు!

హైదరాబాద్: అనిల్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఆర్ఇన్‌ఫ్రా)కు చెందిన ముంబై విద్యుత్ వ్యాపారాన్ని చేజిక్కించుకునేందుకు హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌కో ఎనర్జీ సన్నాహాలు చేస్తోంది. సుమారు 13,000 కోట్ల రూపాయల (200 కోట్ల డాలర్లు)కు ఈ వ్యాపారాన్ని కొనుగోలు చేయాలని గ్రీన్‌కో భావిస్తున్నట్లు సమాచారం. విద్యుదుత్పత్తి సదుపాయాలతో పాటు 1800 మెగావాట్ల పంపిణీ సామర్థ్యం, 1000 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ నెట్‌వర్క్‌ను ముంబై విద్యుత్ వ్యాపారం కింద ఆర్ఇన్‌ఫ్రా నిర్వహిస్తోంది. ప్రస్తుతం ముంబైలో ఆర్ఇన్‌ఫ్రాకు సుమారు 30 లక్షల మంది వినియోగదారులున్నారు. ఈ విద్యుత్ ఫ్రాంఛైజీ లైసెన్స్ 2036 ఆగస్టు వరకు ఉంది. 2015 నవంబరులో ముంబై విద్యుత్ వ్యాపారంలో 49 శాతం వాటాలను కెనడాకు చెందిన పబ్లిక్ సెక్టార్ పెన్షన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్ (పిఎస్‌పి ఇన్వెస్ట్‌మెంట్)కు విక్రయించేందుకు ఆర్ఇన్‌ఫ్రా నాన్ బైండింగ్ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ ఇది ఖరారు కాలేదు. మరోవైపు హాంకాంగ్‌కు చెందిన సిఎల్‌పి కూడా ఆర్ఇన్‌ఫ్రాతో చర్చలు సాగిస్తున్నప్పటికీ గ్రీన్‌కో ఎనర్జీనే ఇందులో కీలకంగా ఉందని సమాచారం. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఆర్ఇన్‌ఫ్రాకు చెందిన ఎలక్ట్రికల్ డివిజన్ (ముంబై, ఢిల్లీ కలుపుకుని) 22,556 కోట్ల రూపాయల రాబడులపై 4,165 కోట్ల రూపాయల ఇబిడిటా (పన్ను చెల్లింపునకు ముందు లాభం, తరుగుదల, అమార్టైజేషన్)ను నమోదు చేసింది. కాగా ప్రస్తుత వ్యాపారాల విలువను లెక్కగట్టేందుకు వివిధ రకాలైన చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే వివిధ సంస్థలతో చర్చలు సాగిస్తున్నట్లు ఆర్ఇన్‌ఫ్రా వెల్లడించింది.

సిగ్నిటీ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీనాథ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సిగ్నిటీ టెక్నాలజీస్.. ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీనాథ్ బత్ని నియమితులయ్యారు. ఇన్ఫోసిస్ డెలివరీ ఎక్సలెన్స్ హెడ్‌గా ఉన్న శ్రీనాథ్.. మే, 2000 నుంచి 2014 జూలై 14 వరకు సంస్థ హోల్‌టైమ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. డెలివరీ ఎక్సలెన్స్‌లో శ్రీనాథ్‌కు ఉన్న అనుభవం సంస్థకు ఎంతగానో తోడ్పడటమే కాకుండా భవిష్యత్‌లో సంస్థ వృద్ధిలో కీలకంగా ఉండనున్నారని సిగ్నిటీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సివి సుబ్రమణ్యం తెలిపారు.

2040 నాటికి రూ.358 లక్షల కోట్లు

భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంపై సరస్వత్ అంచనా



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత ఆర్థిక రంగం 2040 నాటికి 5.6 లక్షల కోట్ల డాలర్లకు (రూ.358 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా అని, ఇది సాధించాలంటే నిలకడగా 9 శాతం వృద్ధి రేటును సాధించడం అవసరమని నీతి ఆయోగ్ సభ్యుడు వికె సరస్వత్ అన్నారు. మంగళవారం ఐఎస్‌బిలో డీన్స్ స్పీకర్ సిరీస్ ఉపన్యాస కార్యక్రమంలో "సమ్మిళిత వృద్ధి, వాస్తవమా లేక అసాధ్యమా" అనే అంశం మీద మాట్లాడుతూ ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ఆరోగ్య రక్షణ, విద్యా రంగాలపై దృష్టి సారించడం, ఉత్పాదకతలు పెంచడం, మరింత మెరుగైన ఆర్థిక సర్వీసులు అందుబాటులోకి తేవడం, తయారీ రంగాన్ని ఉత్తేజితం చేయడం వంటి చర్యలు అవసరమని తేల్చి చెప్పారు. అయితే మనం ఆ స్థాయిని చేరడానికి ఇంతకు మించిన తరుణం లేదని చెప్పారు. మన దేశం మౌలిక వసతుల్లో ఇప్పటికీ బాగా వెనుకబడి ఉన్నదన్నారు. అలాగే విద్యారంగంలో నాణ్యత పెరగాలని ఆయన సూచించారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుం చి వస్తున్న పట్టభద్రుల్లో ఉద్యోగార్హతలు తక్కువగా ఉంటున్నాయన్న ఫిర్యాదు తరచు వినిపిస్తున్నదేనని ఆయన ఆవేదన ప్రకటించారు. విద్యావంతుల్లో నైపుణ్యాలు పెంచడం చాలా అవసరమని సరస్వత్ నొక్కిచెప్పారు. నైపుణ్యాల శిక్షణలో భాగంగా ఇంతమందికి శిక్షణ ఇస్తున్నాం, అంతమందికి ఇస్తున్నాం అనే గణాంకాలు కాకుండా నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు.

గత మూడేళ్లలో ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు, నిర్దేశించుకున్న లక్ష్యాలు దేశాన్ని సమ్మిళిత వృద్ధి పథంలో పయనింపచేస్తూ జోరును పెంచేందుకు దోహదపడేవేనన్నారు. దేశాన్ని మెరుగైన వృద్ధిరేటులో పెట్టడానికి 2034 నాటికి వ్యవసాయ రంగ ఉత్పాదకతలు ప్రస్తుతం ఉన్న హెక్టారుకు 4 టన్నుల నుంచి 7.5 టన్నులకు పెంచడం, బ్యాంకింగ్ సర్వీసుల అందుబాటును 35 శాతం నుంచి 90 శాతానికి పెంచడం, జిడిపిలో తయారీ రంగం వాటాను 25 శాతానికి చేర్చడం, నూరు శాతం విద్యుదీకరణ, డిజిటల్ కనెక్టివిటీని 80 శాతానికి చేర్చడం వంటి లక్ష్యాలు పెట్టుకున్నదని ఆయన వివరించారు. అలాగే సమ్మిళిత వృద్ధిపథంలో భారత్ నిలకడగా పురోగమించేందుకు ప్రభుత్వం గత మూడేళ్లలో స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, అందరికీ ఇళ్లు, జన్‌ధన్ యోజన, స్మార్ట్ సిటీస్ వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టిదని తెలిపారు. ఎఫ్‌డిఐ విధానాలను సరళీకృతం చేయడంతో గత రెండేళ్లలో 26,500 కోట్ల డాలర్ల విలువ గల ఎఫ్‌డిఐలు దేశానికి వచ్చాయని, భారత్ పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యంగా మారిందని ఆయన చెప్పారు. దీర్ఘకాలంగా నిలిచిపోయిన 16 వేల కోట్ల డాలర్ల విలువ గల (రూ.10.24 లక్షల కోట్లు) ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో కదలిక తెచ్చేందుకు తీసుకున్న చర్యల ఫలితంగా పెట్టుబడులు పుంజుకున్నాయని, ఒక్క రోడ్ల అభివృద్ధి విభాగంలోనే గత మూడేళ్లుగా లక్ష కోట్ల డాలర్ల (రూ.64 లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చాయని సరస్వత్ చెప్పారు. ద్రవ్యోల్బణం స్థూలంగా అదుపులో ఉండడం కూడా సానుకూలమైన అంశమేనంటూ గత నెలలో కొంత ఊర్ధ్వముఖ కదలిక ఏర్పడినా అది 6 శాతం లోపే ఉంటుందని అంచనాగా ఆయన తెలిపారు.

స్టార్టప్‌లపై రూ.200 కోట్లు

గత రెండేళ్ల కాలంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని సరస్వత్ చెప్పారు. స్టార్టప్‌లకు నిధుల కొరత లేదని, సరికొత్త ఆలోచనలతో ముందుకు రావడం అవసరమని ఆయన పిలుపు ఇచ్చారు. దేశంలో స్టార్టప్‌ల పట్ల ఉత్సాహం కనబడుతున్న మాట వాస్తవమే అయినా 30 శాతం స్టార్టప్‌లు పిండె దశలోనే రాలిపోతున్నాయని ఆయన చెప్పారు. స్టార్టప్ సంస్కృతి అలవరచుకున్నప్పుడే అవి మరింతగా వర్ధిల్లుతాయని ఆయన అన్నారు. ఏ టెక్నాలజీ అయినా ఒక దశకు చేరే సరికి సంతృప్త స్థితిని దాటిపోతుందని, ఆ సమయంలో నవకల్పనలే దానికి ప్రాణం పోస్తాయని చెబుతూ అటువంటి నవకల్పనలపై స్టార్టప్‌లు దృష్టి సారించాలని సూచించారు.

ఇండెక్స్ పెట్టుబడులకు పెరుగుతున్న ఆదరణ

- తక్కువ రిస్కుతో దీర్ఘకాలంలో మంచి రాబడులు



కోయల్ ఘోష్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత్‌లోనూ ఇండెక్స్ ఆధారిత పెట్టుబడులకు ఆదరణ పెరుగుతోంది. పెద్దగా రిస్కు లేకుండా దీర్ఘకాలంలో మంచి రాబడుల కోసం ఈ పెట్టుబడులు అత్యంత అనువైనవని ఆసియా ఇండెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (దక్షిణాసియా, ఎస్ అండ్ పి బిఎస్‌ఇ ఇండైసిస్) బిజినెస్ హెడ్ కోయల్ ఘోష్ విలేకరులతో చెప్పారు. గత పదేళ్ల కాలాన్ని పరిగణనలోకి తీసుకున్నా ఈ తరహా పెట్టుబడి పథకాలపై రాబడులు సెన్సెక్స్ కంటే అధికంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఐదేళ్ల క్రితం భారత్‌లో వంద కోట్ల డాలర్లు మాత్రమే ఉన్న ఇండెక్స్ ఆధారిత ఇటిఎఫ్‌ల పెట్టుబడులు ప్రస్తుతం 500 కోట్ల డాలర్లకు (సుమారు రూ.32,250 కోట్లు) పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఆసియా ఇండెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈక్విటీలో ఎస్ అండ్ పి డౌ జోన్స్ ఇండైసిస్, బిఎస్‌ఇలకు చెరి సగం వాటా ఉంది. బిఎస్‌ఇ సెన్సెక్స్‌లోని షేర్ల ఆధారంగా ఈ కంపెనీ ఇప్పటికే 19 రంగాలకు చెందిన కంపెనీల షేర్లతో 74 ఇండెక్స్‌లను రూపొందించింది. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని మ్యూచువల్ ఫండ్ సంస్థలు 65 ఇటిఎఫ్‌లు ప్రారంభించినట్టు ఘోష్ చెప్పారు. ఏటా ఉద్యోగుల భవిష్య నిధి(ఇపిఎఫ్)కి సమకూరే అదనపు నిధుల్లో 15 శాతం నిధులను ఇటిఎఫ్‌ల్లో పెట్టుబడి పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఈ తరహా పెట్టుబడులకు మరింత ఆదరణ లభించినట్టు తెలిపారు. నిర్దిష్టమైన కొన్ని నిబంధనలకు లోబడి ఇండెక్స్ ఆధారిత పెట్టుబడుల్లోకి తీసుకునే కంపెనీల షేర్లను పారదర్శకంగా నిర్ణయిస్తారని చెప్పారు. ఈ ఇటిఎఫ్ పోర్టుఫోలియో పెట్టుబడులనూ ఏటా నిర్దిష్ట కాలంలోనే మార్పులు చేర్పులు చేస్తారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన భారత్-22 ఇటిఎఫ్ పోర్టుఫోలియోలోనూ ఏటా మార్చి నెలలో మార్పులు చేర్పులు చేస్తారు. సాధారణ షేర్ల కొనుగోలుతో పోలిస్తే ఇండెక్స్ ఆధారిత ఇటిఎఫ్‌ల బ్రోకరేజ్ ఖర్చులూ తక్కువని ఘోష్ చెప్పారు. ప్రస్తుతం ఈ ఇటిఎఫ్‌ల బ్రోకరేజ్ లావాదేవీ విలువలో 0.03 శాతం మాత్రమేనని తెలిపారు. కంపెనీల పనితీరుతో సంబంధం లేకుండా మార్కెట్ పనితీరు ఆధారంగా రాబడులు ఇచ్చే ఈ పెట్టుబడి పథకాల్లో పెద్దగా రిస్కు తీసుకోలేని సంప్రదాయ మదుపరులూ ఇన్వెస్ట్ చేయవచ్చన్నారు.

'గోద్రెజ్ సెక్యూరిటీ' నుంచి హోమ్ కామ్స్

• స్మార్ట్‌ఫోన్ ద్వారా ఇంటిపై నిఘా, ఆడియో



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): గోద్రెజ్ అండ్ బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ గోద్రెజ్ సెక్యూరిటీ సొల్యూషన్స్.... ఇళ్ల భద్రత కోసం త్వరలో మరో రెండు సరికొత్త ఉత్పత్తులను మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఇవిఇ (ఈజీ ఫ్యూయెంట్ ఎన్విరోమెంట్) సిరీస్ హోమ్ కెమెరాలుగా పిలిచే సిసిటివిలు, వీడియో డోర్ ఫోన్లను మరో వారం రోజుల్లో మార్కెట్లో విడుదల చేస్తున్నట్లు కంపెనీ గ్లోబల్ హెడ్ (మార్కెటింగ్, సేల్స్, ఇన్నొవేషన్) మెహెర్నోష్ బి.పిఠావాలా విలేకరులతో చెప్పారు. ఆయా స్వంతం ఉండే హోమ్ క్యామ్‌ను ఎలాంటి వైర్ల అవసరం లేకుండా ఎవరైనా ఇంట్లో ఎక్కడ కావాలంటే అక్కడ అమర్చుకోవచ్చు. వైఫై, యాప్‌లతో పని చేసే ఈ రెండు పరికరాలను స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఇంట్లో లేని ఇంటి బయట ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చన్నారు. వీటి ద్వారా మాట్లాడేటప్పుడు వీడియో, స్కైప్ యాప్ కంటే స్పష్టంగా ఉంటుందని కంపెనీ చెబుతోంది. ప్రస్తుతం దేశంలో 8 శాతం గృహాల్లో మాత్రమే హోమ్ సెక్యూరిటీ పరికరాలు ఉన్నాయి. దీంతో తమ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తుందని కంపెనీ ఆశిస్తోంది. మూడు మోడల్స్‌లో లభించే హోమ్ క్యామ్స్ ధర పన్నుతో కలిపి రూ.5,500 నుంచి రూ.9,900కి, వీడియో డోర్ ఫోన్‌ను రూ.24,000కు అందిస్తామన్నారు. సొంత టెక్నాలజీతో అభివృద్ధి చేసిన ఈ పరికరాలకు సంబంధించిన సర్వర్లను దేశంలోనే ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో వీటిని నేపాల్, కెన్యా, యూరప్ దేశాలకూ ఎగుమతి చేసే అవకాశం ఉందని కంపెనీ చెబుతోంది.



కార్పొరేట్ లాభాలకు జీఎస్‌టి గండి

ముంబై: భారత కార్పొరేట్ రంగం ఆదాయాలను జీఎస్‌టి కుంగదీసిందని, ఫలితంగా లాభాల్లో భారీ క్షీణత నమోదయిందని రేటింగ్ సంస్థ ఇక్రా ఒక నివేదికలో తెలిపింది. డీమానిటైజేషన్ వల్ల ఏర్పడిన ప్రతికూలతల నుంచి కోలుకుంటున్న సమయంలో భారత కార్పొరేట్ రంగానికి జీఎస్‌టి పులిమీద పుట్రలా మారిందని పేర్కొంది. జనవరి-మార్చి త్రైమాసికంలో 448 కంపెనీల ఆదాయాల్లో వృద్ధిరేటు గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే 8.3 శాతం నుంచి 5.3 శాతానికి మందగించినట్టు ఆ నివేదికలో వివరించారు. ఆదాయాల్లో క్షీణత ప్రభావం కంపెనీల లాభాలపైన కూడా పడిందంటూ గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే జనవరి-మార్చి నెలల మధ్య కాలంలో కంపెనీల మార్జిన్లు 1.8 శాతం మేరకు క్షీణించి 15.7 శాతానికి దిగజారినట్టు తెలిపారు. జీఎస్‌టి ప్రవేశపెట్టడానికి ముందు నెలకొన్న అప్రమత్త వాతావరణంలో అమ్మకాలు గణనీయంగా క్షీణించడం, స్టాక్ క్లియర్ చేసేందుకు కంపెనీలు సాగించిన డిస్కౌంట్ అమ్మకాలు ఆటోమొబైల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్‌ఎంసిజి వంటి కీలక రంగాల్లోని కంపెనీల లాభదాయకత తగ్గడంలో కీలక పాత్ర పోషించిందని వివరించారు. ప్రధానంగా వినిమయ ఆధారిత రంగాలు జూలై ఒకటవ తేదీకి ముందు స్టాక్ క్లియరెన్స్ చేశాయని పేర్కొన్నారు. డీమానిటైజేషన్ నుంచి కంపెనీలు రికవరీ బాట పట్టాయనుకుంటున్న సమయంలో జీఎస్‌టి ప్రవేశంతో పాటుగా ముడిసరకు, ప్రత్యేకించి మెటల్స్, రబ్బరు ధరల్లో పెరుగుదల ఆయా కంపెనీలను తీవ్ర ఒత్తిడికి గురిచేసిందన్నారు. రంగాలవారీగా చూస్తే పోటీ పెరగడం టెలికాం రంగానికి, నియంత్రణపరమైన అవరోధాలు ఫార్మా రంగానికి, ముడిసరకు ధరలు పెరగడం ఆటోమొబైల్ రంగానికి శరాఘాతంగా మారాయని పేర్కొన్నారు. పైగా బిఎస్ 4 ప్రమాణాల అమలు ఆటోమొబైల్ రంగాన్ని మరింతగా కుంగదీసినట్టు తెలిపారు.

మార్కెట్లో కొరియా ప్రకంపనలు

సెన్సెక్స్ 362 పాయింట్ల పతనం.. 9800 దిగువకు నిఫ్టీ

ఉత్తర కొరియా మరోసారి స్టాక్‌మార్కెట్లను గడగడలాడించింది. జపాన్ దిశగా ఉత్తర కొరియా ప్రయోగించిన క్షిపణి దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు వణికిపోయాయి. దేశీయ స్టాక్‌మార్కెట్ భారీ నష్టాలను చవిచూసింది. సెన్సెక్స్ 362 పాయింట్ల భారీ నష్టంతో 31388 పాయింట్లకు పడిపోయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 31360-31739 పాయింట్ల మధ్య ఆటుపోట్లకు లోనైంది. జూలై 18 తర్వాత ఒకే సెషన్‌లో సెన్సెక్స్ ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే మొదటిసారి. నిఫ్టీ 116 పాయింట్ల భారీ నష్టంతో 9796 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ నష్టాలు మరీ దారుణంగా ఉన్నాయి. 9800 కీలక స్థాయి దిగువకు నిఫ్టీ పడిపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను నీరుగార్చింది. నాలుగురోజుల వరుస ర్యాలీతో అలరించిన కీలక సూచీలు మంగళవారం నాడు ఈ రకంగా దెబ్బతీస్తాయన్న ఊహకూడా లేకపోవడంతో ఇన్వెస్టర్లు బెంబేలెత్తిపోయారు. సంస్థాగత ఇన్వెస్టర్లు, బడా ఆపరేటర్లు లాభాల స్వీకరణకు దిగారు. కొరియా ద్వీపకల్పంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ఆందోళనకరంగా ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. వాటాల విక్రయం నేపథ్యంలో ఎన్‌టిపిసి షేరు ధర 3 శాతం నష్టంతో 168 రూపాయలకు చేరింది. సన్‌ఫార్మా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఒఎన్‌జిసి, హెచ్‌డిఎఫ్‌సి, కోల్ ఇండియా, భారతి ఎయిర్‌టెల్ భారీ నష్టాలను చవిచూశాయి.

వచ్చే నెల నుంచి నిఫ్టీ 50 సూచీ నుంచి బయటకొస్తున్న ఎసిసి, బ్యాంక్ ఆఫ్ బరోడా, టాటా పవర్, టాటా మోటార్స్ డివిఆర్ షేర్లు కూడా 3 శాతం నష్టపోయాయి.

ఎన్‌టిపిసి ఇష్యూకు సంస్థాగత ఇన్వెస్టర్ల భారీ స్పందన

ఎన్‌టిపిసి వాటాల విక్రయానికి సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజం ఎన్‌టిపిసిలో 5 శాతం వాటాను ప్రభుత్వం అమ్మకానికి పెట్టిన విషయం తెలిసిందే. ఒక్కో షేరును 168 రూపాయల రేటుతో విక్రయానికి పెట్టారు. మంగళవారం నాడే ఆఫర్ ప్రారంభమైంది. మొత్తం 41.22 కోట్ల షేర్లను (ఎన్‌టిపిసి ఈక్విటీలో 5 శాతం) ఆఫర్ ఫర్ సేల్‌కు ఉంచగా అందులో 32.98 కోట్ల షేర్లను సంస్థాగత ఇన్వెస్టర్లకు కేటాయించింది. తొలిరోజు మంగళవారం నాడు సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి 46.35 కోట్ల షేర్లకు (1.41 రెట్లు ఎక్కువ) బిడ్స్ దాఖలయ్యాయి. ఇష్యూ బుధవారం నాడు ముగుస్తుంది. భారీ ఎత్తున ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయిన పక్షంలో మరో 5 శాతం షేర్లను కూడా కేటాయించే అవకాశం ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే ప్రభుత్వం పిఎస్‌యుల్లో వాటాల విక్రయం ద్వారా 8800 కోట్ల రూపాయలను సమీకరించింది. మొత్తం 72500 కోట్ల రూపాయలను డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



మార్కెట్ పతనంతో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల సంపద మంగళవారం ఒక్కరోజులోనే 1.38 లక్షల కోట్ల రూపాయల మేర హరించుకుపోయింది.

డిగ్జాన్‌టెక్నాలజీస్ ఆఫర్ ధర రూ.1760-1766

వచ్చే నెలలో పబ్లిక్ ఇష్యూకు వస్తున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థ డిగ్జాన్ టెక్నాలజీస్ ఆఫర్ ధరను 1760-1766 రూపాయలుగా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద ఇష్యూ ద్వారా సంస్థ 600 కోట్ల రూపాయలను సమీకరించనుంది. ఇష్యూ సెప్టెంబర్ 6న మొదలై 8న ముగుస్తుంది. మొత్తం ఇష్యూలో 60 కోట్ల రూపాయలను కొత్త షేర్ల జారీ ద్వారా సమీకరిస్తున్నారు. మిగతా మొత్తం ప్రస్తుత ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించడం ద్వారా సమీకరిస్తున్నారు. తిరుపతిలో ఎల్‌ఈడీ టీవీల ఉత్పత్తి కేంద్రాన్ని డిగ్జాన్ టెక్నాలజీస్ ఏర్పాటుచేయనుంది.

పసిడి, వెండి ధరలకు రెక్కలు

• రూ.30,000 దాటిన బంగారం ధర

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. జాతీయ మార్కెట్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ధరలు దూసుకుపోయాయి. హైదరాబాద్‌లో మంగళవారం పది గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం రూ.530 పెరిగి రూ.30,200కి చేరింది. ప్రొద్దుటూరులోనూ పది గ్రాముల మేలిమి బంగారం ధర రూ.450 పెరిగి రూ.30,400 దగ్గర ముగిసింది. చిన్న చిన్న పట్టణాల్లో ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉన్నట్టు మార్కెట్ వర్గాలు చెప్పాయి. ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో మంగళవారం పది గ్రాముల పుత్తడి ధర ఒక దశలో రూ.31,000 వరకు పలికినట్టు ఆంధ్రప్రదేశ్ స్వర్ణ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ చెప్పారు. వారం రోజుల్లోనే పది గ్రాముల పసిడి ధర రూ.700 నుంచి రూ.800 వరకు పెరిగింది. వెండి ధర పసిడి మార్గంలోనే పయనిస్తోంది.

జాతీయ స్థాయిలో...

ముంబైలో పది గ్రాముల మేలిమి బంగారం రూ.520 పెరిగి రూ.29,915కి చేరింది. కిలో వెండి ధర రూ.805 వరకు పెరిగింది. ఉత్తర కొరియా మరో క్షిపణి పరీక్ష నేపథ్యంలో పెట్టుబడి లాభాల కోసం ఇన్వెస్టర్లు బంగారం కొనుగోళ్లకు దిగారు. కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు ఇదే రీతిలో కొనసాగితే దసరా, దీపావళి నాటికి పది గ్రాముల మేలిమి బంగారం ధర భారత మార్కెట్లో రూ.32,000కు కూడా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

పసిడి కొనుగోలుకు పాన్ తప్పనిసరి!

బంగారం కొనుగోలు చేసేసమయంలో పాన్ కార్డు వివరాలను తప్పనిసరిగా సమర్పించేలా కేంద్రం త్వరలోనే ఆదేశాలు జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం రూ.2 లక్షల పైబడి బంగారం కొనుగోలు చేస్తేనే పాన్ వివరాలను సమర్పించాలనే నిబంధన ఉంది. అయితే, ఇక నుంచి ఎంత చిన్న మొత్తంలో బంగారం కొనుగోలు చేసినా పాన్ వివరాలు సమర్పించేలా నిబంధనలను సవరించాలని ఆర్థిక సంస్కరణలపై ఏర్పాటైన సంఘం సిఫారసు చేసింది.

బులియన్


బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,730	30,600	30,400	29,915	--
క్రితం ముగింపు	30,200	--	29,950	29,395	--
22 క్యారెట్లు	30,120	28,500	28,200	29,765	28,490
క్రితం ముగింపు	29,600	--	27,780	29,245	27,950
వెండి (కిలో)	40,250	41,300	40,800	40,030	--
క్రితం ముగింపు	40,250	--	40,100	39,225	--

లైవ్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 | నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నామక్కల్	387.00
బెంగళూరు	382.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. | వెంకాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	84.00	గోదావరి	90.00
కరీంనగర్	85.00	విజయవాడ	90.00
వరంగల్	84.00	గుంటూరు	90.00
మహబూబ్‌నగర్	84.00	ఒంగోలు	92.00
కర్నూలు	84.00	చిత్తూరు	93.00
విశాఖపట్నం	83.00	నెల్లూరు	93.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.17	67.45
పౌండ్	75.27	87.28
యూరో	69.61	80.74
ఆస్ట్రేలియా డాలర్	46.09	53.33
బహ్రెయిన్ దినార్	157.33	180.53
కువైట్ దినార్	175.09	218.04
ఒమని రియాల్	154.07	176.50
సౌదీ రియాల్	15.41	18.34
సింగపూర్ డాలర్	42.93	50.86
యుఎఇ దిరమ్	15.80	18.51



ముగింపు బలహీనం

టెక్ వ్యూ

నిఫ్టీ ప్రారంభంలోనే రియాక్షన్‌లో పడి 9900 కన్నా దిగజారింది. రోజంతా బలహీనతను కొనసాగిస్తూ చివరికి కీలక మద్దతు స్థాయి 9800 కన్నా దిగువన క్లోజయింది. ఈ బలహీన రియాక్షన్‌తో తక్షణ అప్‌ట్రెండ్‌కు స్వల్పవిరామం ఇచ్చింది. 20 డిఎంఏ వద్ద కూడా విఫలమై 50 డిఎంఏ వద్ద పరీక్షకు గురి కాబోతోంది.

బుధవారం స్థాయిలివే...

నిరోధం: 9840 మద్దతు: 9780

- రికవరీ బాట పడితే ఇంట్రాడే ప్రధాన నిరోధం 9840 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 9900.
- మైనర్ ఇంట్రాడే మద్దతు స్థాయి 9780 కన్నా దిగజారితే మరింత కరెక్షన్‌లో పడుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 9700. అంతకన్నా దిగజారితే మరో ప్రధాన స్థాయి 9500 దిశగా కదలవచ్చు.
- బ్యాంక్ నిఫ్టీ స్వల్పకాలిక నిరోధ స్థాయి 24,000కి చేరువవుతోంది. అప్రమత్తంగా ఉండాలి.

■ వి.సుందర్ రాజా

ప్రథమార్ధం బెటర్

ఆస్ట్రో వ్యూ

తిథి: భాద్రపద శుద్ధ నవమి **నక్షత్రం:** జ్యేష్ఠ

కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 9796.05 (–116.75)

ట్రెండ్ మార్పు వేళలు: 12.22

ధోరణి: గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 1.30 వరకు అదే ధోరణిలో ట్రేడవుతూ తదుపరి ముగింపు వరకు నిస్తేజంగా ఉండవచ్చు.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే ఈ స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.45 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 9845, 9880

మద్దతు స్థాయిలు: 9755, 9720

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 5.43(5.71)2100
ADITYA SPIN. 8.4(8.12)1300
AGRO TECH FO 540.05(531.65)689
AISHWARYA TE 4.75(4.76)800
ALPHAGEO (I) 759.45(768.75)2070
ALU FLUORIDE 66.7(65.35)28429
AMAR RAJA BA 764.2(772.05)15181
ANDHRA BANK 51.7(52.75)147447
ANDHRA CEMEN 9.96(9.26)133717
ANDHRA PETRO 30.5(31.35)20683
ANJANI PORTL 241.65(236.15)6236
ASTRA MICRO 124.7(125.2)14546
AUROB.PHARMA 731.45(741.35)74969
AVANTEL LTD 252.05(259.45)2531
AVANTI FEEDS 1824.7(1883.05)17380
B.N.RATHI SE 33.35(33.9)6265
BALAJI AMINE 309.75(311.8)847
BAMBINO AGRO 194.15(185)890
BARTRONICSIN 13.75(13.95)6680
BHAGIRA.CHEM 183(190.1)4605
BHAGYA INL 21.45(21.65)1652
BHARATFIN 861.2(886.7)129132
BNR UDYOG 61.2(51)532095
CAMBRIDGE 79.35(77.9)23722
CAT TECHN. .66(.63)10050
CCHHL 13.03(13.24)16666
CCL PRODUCTS 275.05(281.4)99768
CELESTIAL 23.8(24)12829
CIL SECURITS 29.55(29.3)1866
COROM INTER 435.75(441.15)18129
CUBEX TUBING 16.35(16.35)65
CYIENT 527.5(534.95)1086
DANLAW TECH. 48(50)2
DECAN CEMENT 1119.2(1118.1)501
DECCAN POLYP 3.61(3.8)55
DHAN ROTO SP 19(19.25)5306
DIAMONPOWER 20.75(21.15)4974
DIVI'S LAB. 686.45(694.6)87745
DIVYA.GRANIT 103.1(103.95)1219
DQ ENT 12.32(12.45)26859
DR.REDDY'S 2043.55(2045.95)62911
EMPEE SUGARS 5.1(5.3)10620
EVEREST ORG. 100.1(103)944
FACOR ALLOYS 3.79(3.68)78130
FIRSTOBJ 15.1(15.75)237
FOURTH GEN. 1.94(1.94)1000
GATI LTD. 113.5(114.45)104087
GAYATRI BIO 7.73(8.13)363
GAYATRI PROJ 177.7(179.4)2865
GENNEX LAB 3.79(3.99)172908
GMR INFRASTR 16.8(17.45)1719985
GODAVARI DRU 37(38.75)2001
GOLDST INFRA 150.95(143.9)122309
GOLDSTONE EN 10.45(11)17986
GRANULES (I) 126.25(130.15)83723
GVK POWERINF 12.07(12.03)928476
HBL P SYS 47.6(44.95)135380
HERITGFOOD 1462.9(1423.7)9323
HINDUSTN BIO .75(.78)942
I.C.S.A. IND 2.65(2.7)5203
INCAP LTD. 51.7(51.4)3015
IPAPPM 291.45(295.25)3277
IVRCL LTD 4.35(5.01)1241536
KAKATIYA CEM 342.7(346.25)4424
KALLAM SPG. 31.1(31.5)56642
KARAN WOO-SN 1.1(1.1)167
KAVERI SEED 540.35(549.05)55909
KCP LTD 103.6(102.35)20033
KERNEX MICRO 34.75(36)1821
KNR CONST 209.4(214.45)3917
KREBS BIOCHM 93.25(93.2)303
LANCO INFRA .84(.88)954292
LOKESH MACH 79.1(81.4)10390
MADHUCON PRJ 28(28.45)17409
MOLD-TEK TEC 52.95(53.15)25775
MOSCHIP SEMI 45.4(46.5)43958
MSR INDIA 33.35(32.9)10484
N C L IND. 234.8(240.15)21323
NAGAR.AGRICH 35.1(35.35)10521
NATCO PHARM 719.65(714.2)42029
NCC 84.2(86.55)281337
NEHA INTER. 5.01(4.75)31108
NETTLINX LTD 83.85(84.3)10970
NEULAND LAB. 1226.25(1235.95)1649
NIHAR INFO 15(16)1914
NILE LTD. 600(596.45)5313
NTL 4.02(4.3)5120
OIL COUNTRY 44.2(43.7)917
PADMALAYA TE 7.03(7.32)33522
PALRED 92.5(90.7)2343
PANYAM CEMEN 59.35(61.15)5236
PENNAR STEEL 60.8(63)115606
PFL INFOTECH 5.77(5.77)1424
PHYTOCHEM I. 46.55(46.05)1309
PITTI LAMIN. 59.9(61.1)14668
POKARNA LTD 1260.4(1258.65)380
PRAJAY ENGS. 9.04(8.85)19771
PREMIER EXPL 441.6(446.55)2299
PRISM CEMENT 109.2(110.1)11285
RAIN 139.4(145)263903
RAJ PACKAGIN 54.65(59.25)21678
RAJVIR IND 40.65(42.75)47
REG.CERAMIC 5.42(5.7)2000
RESTILE CER. 5.09(5.1)3200
SAGAR CEM. 811.75(811.1)215
SAMKRG PIST. 259(263.9)9132
SAMPRE NUTRI 42.25(43.4)2390
SANGHI IND. 82.85(85.25)80956
SATVAH.ISPAT 42.55(46.3)41083
SAVEN TECHNO 22.7(23.25)6055
SIBAR AUTO 14(14.69)1106
SMPL 1.58(1.66)5373
SMS PHARMACE 77.05(79.25)6941
SREE RAYALA 122.6(125.25)366
STEEL EXCH 82(82.6)77623
SUJANA INDUS .92(.97)24329
SURANATP 4.58(4.65)383
SURYACHAKRA 1.14(1.13)38599
SURYAMBA SP 63(66)156
SURYAVA SPIN 9.33(8.9)60
SURYLAK.COTT 93.1(99.4)18157
SUVEN LIFE S 163.45(166.75)21149
TAJ GVK HOTL 150.95(153.5)1878
TANLA 32.65(32.75)44545
TCI INDUS. 1612(1696.8)5
TRANSCORP IN 20.65(21)19320
TRANSGENE BI 2.49(2.47)17022
TRANSPORT CO 281.6(287.7)4425
USHER AGRO 6.52(6.65)11087
VICEROY HOTE 18.65(18.4)48181
VIJAY TEXTIL 65.15(65.6)48177
VIMTA LABS 130(130.9)3025
VIRAT CRANE 36.25(36.3)1917
VIRINCHI 82.4(74.95)25210
VISAKA IND. 617.25(627.05)56176
VISTA PHARMA 31.85(33.5)29611
VIVIMED LABS 99.7(102.55)78853
VST INDUS. 2709.7(2690.45)30
WATERBASE 113.9(115.45)191045
XLENERGY 1.69(1.65)1000
YBRANTDIGI 5.78(6.18)686598
ZEN TECH 49.6(50.5)33283
ZENOTECH 47.4(48)1332

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 511.7(524.55)17051
AARTIIND 824.4(843.25)48177
ABAN 174.95(178.1)696243
ABB 1351.25(1364.35)9926
ABFRL 167.9(169.95)157338
ABGSHIP 11.1(11.65)25564
ACC 1801.5(1815.7)396845
ADANIENT 118.95(119.2)9812669
ADANIPORTS 383.3(387.5)3419877
ADANIPOWER 29.8(30.3)12705445
ADANITRANS 117.7(118.1)574800
AEGISCHEM 189(184.85)156998
AHLUCONT 282.45(289.15)14709
AIAENG 1301.35(1310.25)84036
AJANTPHARM 1196.05(1232.9)112864
AKZOINDIA 1795.95(1793.65)3718
ALBK 67.1(68.65)2861290
ALLCARGO 167.95(167.45)125828
ALOKTEXT 2.9(3)1375543
AMARAJABAT 763.65(772.2)283480
AMBUJACEM 275(279.35)2313805
AMTEKAUTO 25.7(25.75)1030991
ANANTRAJ 54.55(56.5)555002
ANDHRABANK 51.8(52.65)1860922
APARINDS 762.75(779.95)11945
APLLTD 507.1(516.45)13132
APOLLOHOSP 1077.05(1092.65)210879
APOLLOTYRE 249.15(252.6)6524043
ARVIND 359.25(366.45)637191
ASHIANA 163.4(168.1)37985
ASHOKA 187(186.1)39668
ASHOKLEY 105.05(105.7)6338922
ASIANPAINT 1151.7(1155.9)578071
ASTRAL 671.95(668.2)60046
ASTRAZEN 897.25(900.3)6382
ATUL 2076.5(2106.45)14419
AUROPHARMA 731.05(743.35)1324890
AVANTIFEED 1825.15(1884.25)74042
AXISBANK 503.6(510.6)3266295
BAJAJ-AUTO 2726.6(2742.05)175171
BAJAJCORP 384.1(385.25)40576
BAJAJELEC 337.1(340.9)186304
BAJAJFINSV 5442.95(5578)150716
BAJAJHIND 14.55(14.9)2536979
BAJAJHLDNG 2970.8(2834)72575
BALKRISIND 1547.4(1542.8)193075
BALLARPUR 12.95(13.2)759242
BALMLAWRIE 237.2(239.8)85977
BALRAMCHIN 168.85(173.05)1520878
BANKBARODA 140.05(144.25)14024022
BANKINDIA 141.65(143.75)5334375
BASF 1488.85(1485.7)8605
BATAINDIA 675.75(681.05)707115
BBTC 891.65(898.5)22611
BEML 1726.15(1785.2)774163
BERGEPAINT 244(244.25)642236
BFUTILITIE 325.1(327.25)225838
BGRENERGY 132.1(135.35)45075
BHARATFIN 861.35(887.7)2338009
BHARATFORG 1129.1(1161.95)570738
BHARTIARTL 428.1(434.4)1894924
BHEL 126.85(127.95)2505658
BHUSANSTL 68.05(70)457873
BIOCON 342.55(344.1)1564031
BIRLACORPN 957.5(963.25)29029
BLISSGVS 168.1(169.55)112880
BLUEDART 4210.15(4253.4)1802
BLUESTARCO 750.15(748.85)422111
BOMDYEING 93.7(92.6)14406918
BOSCHLTD 21693.35(21843.35)9535
BPCL 504.1(508)3872671
BRFL 132.6(138.85)65207
BRIGADE 263.2(268.8)41524
BRITANNIA 4172.6(4188.3)165131
CADILAHC 498.6(501.95)1575472
CANBK 337.45(339.05)1280751
CANFINHOME 2696.4(2780.05)91661
CAPF 702.5(724.5)460706
CARERATING 1535.35(1547)11366
CASTEXTECH 5.8(5.9)1416899
CASTROLIND 384.3(383.85)934793
CCL 277.65(274.8)52364
CEATLTD 1653.55(1651.75)730636
CENTRALBK 77.95(80.3)2642115
CENTURYPLY 253.9(258)230973
CENTURYTEX 1204.05(1238.15)526577
CERA 2948.3(2954.95)1781
CESC 999.2(1019.6)1805249
CHAMBLFERT 147.8(148.85)651782
CHENNPETRO 424.05(417.05)3091984
CHOLAFIN 1147.25(1159.55)92146
CIPLA 568.9(574.1)608351
CLNINDIA 567.15(575.2)26188
COALINDIA 238.25(243.6)3051560
COLPAL 1096.8(1100.25)130593
CONCOR 1259.9(1286.9)173199
COROMANDEL 435.8(442.1)131153
CORPBANK 45.1(46.55)174223
COX&KINGS 262.4(264.05)42788
CRISIL 1883.4(1886.25)3796
CUB 159.15(159)192981
CUMMINSIND 902.25(895.25)238267
CYIENT 528.4(536.55)15865
DABUR 309.25(312.7)879513
DALMIABHA 2679.9(2675.6)94797
DBCORP 375.55(376.6)9195
DBREALTY 36.05(37.1)204244
DCBBANK 186.4(192.3)1645661
DCMSHRIRAM 397.65(402.35)82679
DEEPAKFERT 371.25(383.9)273378
DELTACORP 185.05(186.45)6411137
DEN 87.95(91)113392
DENABANK 30.85(31.4)458033
DHANUKA 694.25(699.6)12624
DHFL 493.4(490.95)6533564
DISHTV 79.2(78.25)2845573
DIVISLAB 687.45(694.9)958208
DLF 181.6(180.1)24287507
DREDGECORP 581.85(594.25)57730
DRREDDY 2042.05(2049.4)607366
DYNAMATECH 2154.5(2104.65)2330
ECLERX 1264.05(1268.4)5702
EDELWEISS 240.1(237.5)2863637
EICHERMOT 30859.15(31288.35)30498
EIDPARRY 316.45(320.1)129309
EIHOTEL 133.65(133.15)304143
ELECTCAST 28.45(29)111551
ELGIEQUIP 220(220.85)12940
EMAMILTD 1075.65(1076.8)445766
ENGINERSIN 156.2(153.8)3140949
EROSMEDIA 198.05(201.65)986604
ESCORTS 603.95(619.5)693578
ESSDEE 30.15(30.45)42267
ESSELPACK 265.05(275.95)76240
EVEREADY 297.5(294.6)71723
EXIDEIND 195.55(200.05)1501800
FCONSUMER 48(49.45)8345787
FDC 164.95(169)35947
FEDERALBNK 107.75(109.65)4854092
FINCABLES 528.2(534.2)36832
FINPIPE 610.7(612.6)18705
FLFL 359.5(360.95)97871
FORTIS 143.9(148.9)7673004
FSL 36.2(37.9)4055453
GAIL 379(382)911768
GATI 113.3(114.4)590376
GDL 226.2(231.85)224142
GEPIL 652.65(669.15)6841
GESHIP 387.1(390.65)41014
GET&D 377.35(382.3)30210
GILLETTE 5265(5266.3)2231
GLAXO 2435.8(2422.9)5327
GLENMARK 615.05(625.6)450356
GLOBOFFS 33.1(34.25)26705
GMDCLTD 137.95(139.9)303361
GMRINFRA 16.85(17.45)19985526
GODFRYPHLP 1032(1050.7)147682
GODREJCP 915.1(939.85)464453
GODREJIND 601.95(613.8)202420
GODREJPROP 540.6(540.55)139327
GPPL 127.85(129.55)203828
GRANULES 126.1(130.5)1304820
GREAVESCOT 149.95(149.95)99193
GREENPLY 275.25(277.05)26336
GRINDWELL 401.3(393.5)7082
GRUH 500.35(509.7)1696219
GSFC 140.5(138.9)4303420
GSKCONS 5349.85(5356.4)3190
GSPL 191.95(196.95)667035
GUJFLUORO 739.3(739.05)70759
GUJGASLTD 780.1(789.45)33576
GULFOILLUB 796.7(792.6)2250
GVKPIL 12.1(12.15)3657357
HATHWAY 33(32.95)60416
HAVELLS 481.25(489.35)596181
HCC 33.85(34.8)2135858
HCL-INSYS 47.95(46.9)8599823
HCLTECH 852.55(867.65)972794
HDFC 1727.8(1766.45)3262401
HDFCBANK 1746.15(1762.25)1229649
HDIL 60.3(62.1)11190582
HEIDELBERG 124.2(121.95)166154
HEROMOTOCO 3945.7(3959.2)397802
HEXAWARE 270.05(274)818894
HFCL 17(17.5)5434306
HIMATSEIDE 316.1(320.9)92444
HINDALCO 227.3(233.55)9095620
HINDCOPPER 61.25(62.2)438213
HINDPETRO 466.95(463.3)5017565
HINDUNILVR 1190.45(1199.7)1002082
HINDZINC 284.1(286.5)1383936
HMT 33.3(33.4)1338
HMVL 270.75(273)2970
HONAUT 13119.95(13199.35)171
HOTELEELA 20.4(20.7)267863
HSIL 374(382.9)26949
HTMEDIA 90.25(92.9)172429
IBREALEST 224.6(231.8)7801806
IBULHSGFIN 1202.3(1223.25)1555390
ICICIBANK 299.5(300.9)12737088
ICRA 3866.5(3866.55)1150
IDBI 55.45(56)2420587
IDEA 87.45(89.85)7281004
IDFC 54.05(55)3161546
IFBIND 700.2(689.7)7794
IFCI 23.6(23.85)4525691
IGARASHI 995.4(1000.05)19780
IGL 1241.55(1242.75)437774
IIFL 614.2(609.85)529454
IL&FSTRANS 80.35(83.35)168926
INDHOTEL 114.75(112.85)158179
INDIACEM 171(180.25)5149649
INDIANB 289.5(293.95)633505
INDOCO 190.3(191.8)11798
INDUSINDBK 1643.3(1660.55)514823
INEOSSTYRO 905.75(917.5)5397
INFRATEL 380.3(386.7)1102703
INFY 927.45(941)6684696
INGERRAND 798.2(808.75)6469
INOXLEISUR 242.05(238.4)81863
INOXWIND 133.1(130.85)945097
INTELLECT 104.95(106.75)216137
IOB 22.6(22.95)381171
IOC 434.5(440.7)5179416
IPAPPM 290.4(293.1)7932
IPCALAB 415.25(417.35)39441
IRB 210.75(212.15)1818543
ITC 280.25(282.45)6141239
J&KBANK 78.35(81.6)421367
JAGRAN 171.3(173.85)1085864
JAICORPLTD 78.6(78.95)616159
JBCHEPHARM 281.3(280.95)50468
JBFIND 159.45(158.7)102859
JCHAC 1947.05(1973.05)4295
JETAIRWAYS 545.7(574.6)2651717
JINDALPOLY 367.6(376.9)42237
JINDALSTEL 131.4(135.85)6335762
JISLJALEQS 96(98.2)3099092
JKCEMENT 997.05(1016.65)16490
JKIL 193.95(198.5)174632
JKLAKSHMI 414.05(413.05)203495
JKTYRE 143.4(143.85)785061
JMFINANCIL 126.35(126)854022
JPASSOCIAT 21.25(23.5)121719305
JPINFRATEC 16.05(15.6)15770015
JPPOWER 5.9(5.85)10213839
JSWENERGY 65.35(66.9)11020497
JSWHL 1770.3(1770.9)1049
JUBILANT 699.55(718.1)269074
JUBLFOOD 1344.85(1382.5)658811
JUSTDIAL 362.1(367.45)946382
JYOTHYLAB 382.75(377.6)23588
KALPATPOWR 347.4(350.05)141705
KANSAINER 473.65(472.7)31676
KEC 312.05(303.55)823071
KESORAMIND 136.95(134.15)713291
KIRLOSENG 376.1(375.65)2598
KITEX 231.5(234.6)32933
KOLTEPATIL 159.7(161.85)83988
KOTAKBANK 964.4(976.05)1314765
KPIT 116.15(118.1)908673
KRBL 459.15(470.9)40702
KSCL 540.05(548.45)829045
KSK 7.65(7.35)1142013
KTKBANK 147.9(152.55)1723261
KWALITY 152.35(153)3075529
L&TFH 189.65(188.05)20263224
LAKSHVILAS 174.7(175.25)515047
LAOPALA 459.7(461.5)6492
LAXMIMACH 6038.5(6130.3)3974
LICHSGFIN 659(656.6)1952221
LITL .8(.85)18627312
LT 1130.05(1138.9)1045267
LUPIN 989.3(991.2)1024339
M&M 1376.95(1373.05)537856
M&MFIN 411.4(418.4)1376432
MAGMA 175.2(175.75)229045
MAHINDCIE 239.9(240.8)31363
MAHLIFE 435.15(439.55)30691
MANAPPURAM 92.75(95.6)4767689
MANPASAND 817.15(816.15)25730
MARICO 312.65(318.25)982750
MARKSANS 39.55(39.75)1671530
MARUTI 7521.5(7579)368309
MAYURUNIQ 359.75(356.6)63294
MCDOWELL-N 2563.55(2571.8)259188
MCLEODRUSS 174.75(176.65)81509
MERCK 1191.35(1209.35)9920
MHRIL 364.9(363.55)24240
MINDACORP 106.7(108.75)54762
MINDTREE 472.1(478)310572
MMTC 55.5(56.35)490900
MOIL 358.75(364.75)141416
MONSANTO 2468.95(2454.45)1544
MOTHERSUMI 303.8(311.75)3338504
MOTILALOFS 1219.5(1203.05)129670
MPHASIS 609.6(614.45)47531
MRF 62907.95(62811.1)12683
MRPL 126.4(128)3421030
MTNL 19.25(19.55)1631473
MUTHOOTFIN 453.6(453.15)428637
NATCOPHARM 722.7(714.2)703679
NATIONALUM 67.95(69.55)1676347
NAUKRI 934.05(946.8)13727
NAVKARCORP 189.7(187.9)15331
NCC 84.35(86.5)1897452
NETWORK18 48.9(50.3)248563
NHPC 29(29.2)4957529
NIITTECH 498.25(495.1)248883
NITINFIRE 3.8(3.95)665039
NLCINDIA 91.4(92.25)136025
NMDC 121.8(122.4)1544029
NTPC 168.4(173.3)21689918
OBEROIRLTY 371.85(376.1)112362
OFSS 3456.5(3465.2)24633
OIL 289.2(288.1)462720
OMAXE 202.5(204.8)434087
ONGC 157.25(160.6)7756416
ORIENTBANK 124.45(125.7)2079794
ORIENTCEM 149.05(149.85)151312
ORISSAMINE 1907.45(1672.65)64618
PAGEIND 17319.5(17411)11104
PARSVNATH 19.3(19.75)67608
PCJEWELLER 350.4(353.15)3828831
PEL 2657.15(2690.65)113033
PERSISTENT 620.5(628.8)145510
PETRONET 222.95(224.9)2347177
PFC 120.7(122.6)3147013
PFIZER 1806.85(1811.45)4956
PFS 37.8(37.5)1835149
PGHH 8246.45(8265.5)790
PHOENIXLTD 523.35(522.9)61139
PIDILITIND 827.25(836.15)295714
PIIND 713.1(723.95)58983
PNB 141(144.85)6956667
POLARIS 242(242.15)28131
POWERGRID 215.3(217.1)6882489
PRAJIND 67.4(69.1)190051
PRESTIGE 263.15(263.25)112287
PRISMCEM 109.45(110.05)58151
PTC 114.25(115.4)1654710
PUNJLLOYD 18.8(19.2)838999
PURVA 70.9(71.35)70484
PVR 1261.5(1276.25)120692
RADICO 161.5(164.55)621995
RAIN 139.75(144.8)1065199
RAJESHEXPO 731.35(743.2)400997
RALLIS 228.3(231)58710
RAMCOCEM 685.65(678.9)237247
RAMCOSYS 353.35(353.6)87149
RATNAMANI 866.85(850.4)369935
RAYMOND 756.2(765.15)1037727
RCF 95.1(97.5)4609916
RCOM 22.55(23.25)19376067
RDEL 53.5(53.25)2280166
RECLTD 164.45(165.15)7299993
REDINGTON 146.1(147.2)219582
RELAXO 505.55(501.4)24570
RELCAPITAL 769.5(788.05)5147509
RELIANCE 1532.15(1566.55)3466421
RELINFRA 498.2(483.8)11154685
RENUKA 16.9(17.35)1701608
REPCOHOME 639.05(654.65)65476
RIIL 414.2(416.3)218500
RKFORGE 554.5(555.35)111828
ROLTA 53(53.35)214165
RPOWER 39.75(40.25)4516296
RTNPOWER 5.85(5.85)1115365
RUCHISOYA 19.65(21.5)1358341
SADBHAV 275.1(275.95)62753
SADBHIN 101.75(102.4)11156
SAIL 61.05(61.5)5909878
SANOFI 3962.75(4030.4)1733
SBIN 277(279.35)10335964
SCHAEFFLER 4149.1(4246.55)4013
SCHNEIDER 120.25(122.85)42960
SCI 95.2(94.9)2334769
SHARDACROP 452.4(454.2)6466
SHILPAMED 589.45(603.7)15197
SHK 242.3(245.35)90942
SHOPERSTOP 354.6(355.8)7835
SHREECEM 17363.15(17565.4)12630
SHRIRAMCIT 2124.75(2153.25)3701
SIEMENS 1273.1(1292.6)156521
SIMPLEXINF 483.4(489.8)3084
SINTEX 29.85(30.65)11955012
SITINET 24.8(24.95)82119
SJVN 31.2(30.8)275350
SKFINDIA 1499.35(1513.85)6830
SMLISUZU 966.7(983.95)22166
SNOWMAN 50.6(50.85)547967
SOBHA 376.75(384.7)59128
SOMANYCERA 793.95(804.05)10866
SONATSOFTW 157.85(158.75)80842
SOUTHBANK 27.55(28)6551979
SPARC 384.5(389.45)398750
SREINFRA 120.9(120.65)1763993
SRF 1464.2(1471.35)244370
SRTRANSFIN 971.6(981.45)369343
STAR 906.85(934.55)363756
STCINDIA 155.85(154.7)277265
SUNDARMFIN 1607.35(1623.3)54834
SUNDRMFAST 400.2(397.65)271245
SUNPHARMA 481.8(493.2)2605383
SUNTV 701.4(715.5)642314
SUPREMEIND 1165.05(1178.9)36417
SUVEN 163.45(166.95)94078
SUZLON 16.25(16.65)30838027
SWANENERGY 145.85(142.25)524420
SYMPHONY 1255.2(1283.55)8898
SYNDIBANK 64.55(65.55)1175926
SYNGENE 448.4(448.85)35216
TAKE 137.2(139)79672
TATACHEM 586.6(589.7)339087
TATACOFFEE 132.55(132.3)280986
TATACOMM 648(664.55)476776
TATAELXSI 1646.2(1671.7)162228
TATAGLOBAL 190.35(193.3)5679382
TATAMOTORS 376.1(379.3)4689547
TATAMTRDVR 220.25(225.2)2460328
TATAPOWER 76.95(78.85)4659510
TATASPONGE 789(798.5)197672
TATASTEEL 630.2(635.85)3443278
TBZ 104.1(107.8)461382
TCS 2470.85(2487.3)656301
TECHM 431.75(427.75)3282938
TECHNO 350.1(356.25)28611
TEXRAIL 88.4(89.9)199891
THERMAX 891.45(897.6)3709
THOMASCOOK 214.75(217.25)310861
TIDEWATER 5699.5(5751.05)683
TIMKEN 718(719.8)19444
TITAN 600.45(612.25)1078030
TNPL 330.95(338.8)108010
TORNTPHARM 1217.1(1238.25)64099
TORNTPOWER 210.4(213.65)852495
TREEHOUSE 14.85(15.35)90619
TRIDENT 93.85(97)5303423
TRITURBINE 131.3(135)12464
TTKPRESTIG 6304.85(6376.9)780
TTML 6.55(6.8)1243840
TV18BRDCST 36.15(36.85)2026142
TVSMOTOR 594.55(604.65)600362
TVSSRICHAK 3308.15(3348.8)5561
TVTODAY 244.15(243.3)33100
UBL 802.1(820.2)199608
UCOBANK 31(31.5)315183
UFLEX 409.75(420.1)95627
ULTRACEMCO 3931.6(3984.15)165202
UNICHEMLAB 241.95(243.5)10291
UNIONBANK 134.75(136.65)3037504
UNITECH 7.35(7.65)22134101
UPL 840.15(839.1)1066800
VAIBHAVGBL 519.15(524)7445
VAKRANGEE 478.45(475.8)606072
VEDL 299.05(301.35)10967755
VIDEOIND 18.05(18.9)1458620
VIJAYABANK 68.6(70.85)763401
VINATIORGA 1012(1013.6)11645
VIPIND 216.2(222.05)780768
VOLTAS 520.05(538.2)1688156
VRLLOG 331.65(333.7)32478
VSTIND 2711.05(2704.8)1558
VTL 1187.05(1185.7)37559
WABAG 607.2(606.15)99323
WABCOINDIA 5451.75(5523.9)1809
WELCORP 134.2(136.3)364452
WELSPUNIND 75.8(78.15)448523
WHIRLPOOL 1176.7(1198)22289
WIPRO 290.75(290.7)1759428
WOCKPHARMA 601.45(607.9)1262599
WONDERLA 338.95(338.25)34121
YESBANK 1721.55(1753.35)1762697
ZEEL 518.25(517.9)1432981
ZEELEARN 42.15(42.8)80916
ZENSARTECH 782.65(783.95)1768
ZYDUSWELL 862.55(878.35)1605



తగ్గిన ఉల్లి దిగుమతులు!

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉల్లి కొరత పెరుగుతోంది. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వరదల కారణంగా తెలంగాణకు దిగుమతులు తగ్గిపోయాయి. రాష్ట్రానికి దాదాపు 80% ఉల్లిగడ్డ మహారాష్ట్ర నుంచే దిగుమతి అవుతుంది. వీటిలో హైదరాబాద్ నగరానికి అత్యధికంగా దిగుమతి అవుతుంది. అనంతరం ఇక్కడి నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాలకు సరఫరా జరుగుతుంది. అయితే హైదరాబాద్‌లోని అన్ని హోల్‌సేల్ మార్కెట్‌లకు ప్రస్తుతం ఉల్లి సరఫరా తగ్గింది. దీంతో కొందరు వ్యాపారులు ఉల్లి గడ్డ కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచి అమ్ముతున్నారు. ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్‌లో క్వింటా ఉల్లి ధర రూ. 26 వేల వరకు పలుకుతోంది. రిటైల్ మార్కెట్‌లో అయితే కిలో ఉల్లిని రూ. 30 నుంచి రూ. 40 వరకు అమ్ముతున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు 100 నుంచి 150 లారీల ఉల్లిగడ్డ హైదరాబాద్‌కు చేరుతుందని వ్యాపారులు తెలిపారు. కానీ 4 రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో హైదరాబాద్‌కు వచ్చే సరుకుపై ప్రభావం పడిందని తెలిపారు. కాగా, రాష్ట్రంలో కృత్రిమంగా ఉల్లి కొరతను సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించారు. ఉల్లి ధరలను విపరీతంగా పెంచే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అటు కేంద్రం కూడా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది.



స్వల్పంగా పెరుగుతున్న గోదారి నీటిమట్టం

ఎగువన కురిసిన భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. సోమవారం సాయంత్రం 16.1 అడుగులున్న నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 17 అడుగులకు చేరుకుంది. పెరుగుదల మరో మూడు అడుగుల్లోపు ఉండే అవకాశం ఉంది. – భద్రాచలం

‘నేషనల్ టాలెంట్ సెర్చ్’లో అద్భుత ఫలితాలు

- నారాయణ విద్యాసంస్థల ఎండీ సింధూర నారాయణ

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్ష రెండో దశ ఫలితాల్లో తమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పి.సింధూర నారాయణ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు 23 సెలక్షన్స్ సాధించారని వివరించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నారాయణ సీఓ-స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో ప్రోగ్రామ్స్‌లో సుపీరియర్ ప్లానింగ్, సూపర్లేటీవ్ టీచింగ్ వల్ల తమ విద్యార్థులు విజయాలు సొంతం చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ అభినందించారు.

హెరిటేజ్ టూరిజం సర్క్యూట్‌కు 40 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): జనగాం, వరంగల్ అర్బన్ జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న ఇంట్రిగ్రేటెడ్ డెవలెప్‌మెంట్ ఆఫ్ కల్చరల్, హెరిటేజ్ టూరిజం సర్క్యూట్‌కు రూ.40 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఎస్‌డీఎఫ్ నుంచి ఈ నిధులు విడుదల చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెంబర్తి, కైలాష్‌పూర్, జఫర్‌గఢ్, బమ్మెర, వాల్మిడి, పాలకుర్తిలో నిర్మించతలపెట్టిన హెరిటేజ్ టూరిజం సర్క్యూట్ కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు.

చక్కెర నిల్వలపై రెండు నెలలపాటు ఆంక్షలు

హైదరాబాద్, ఆగస్టు29(ఆంధ్రజ్యోతి): దేశంలో చక్కెర కొరత పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రెండు నెలలపాటు ఉత్పత్తిదారులు, వ్యాపారుల వద్ద ఉండే నిల్వలపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. నిత్యావసరాల చట్టం ప్రకారం ఉత్పత్తిదారులు మొత్తం ఉత్పత్తిలో సెప్టెంబరులో 21 శాతం, అక్టోబరులో 8శాతానికి మించి నిల్వలు ఉంచుకోకూడదని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్పత్తి దారులు, వ్యాపారుల వద్ద నిల్వల పరిశీలించి చర్యలు తీసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు బదలాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

నీట్ ‘ఆఖరి విడత’కు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: నీట్‌లో అర్హత పొందిన విద్యార్థులకు ఆఖరి విడత కౌన్సెలింగ్‌కు గడువును సుప్రీంకోర్టు సెప్టెంబరు ఏడు దాకా పొడిగించింది. డీమ్డ్ వర్సిటీలకు మాత్రమే గడువు పొడిగించామని, మళ్లీ పొడిగింపు ఉండదని ధర్మాసనం స్పష్టం చేసింది. సీజే జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఆదేశాలిచ్చింది. ఆఖరి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన లిస్టును వెబ్‌సైట్‌లో ఉంచి, అన్ని డీమ్డ్ వర్సిటీలకు ఈమెయిల్ పంపాల్సిందిగా కేంద్ర హెల్త్ సర్వీసుల డైరక్టర్ జనరల్‌ను ఆదేశించింది.

ప్రాథమిక కీపై 31వరకు అభ్యంతరాలు

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): పీజీటీ(మ్యాథ్స్, బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్), టీజీటీ(మ్యాథ్స్, బయోలాజికల్ సైన్స్) పరీక్షలకు సంబంధించి విడుదల చేసిన ప్రాథమిక కీపై ఈ నెల 31వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థులు తమ అభ్యంతరాలను గడువులోగా పంపించాలని, ఆ తర్వాత పంపిన అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోబోమని వెల్లడించింది. అభ్యంతరాలను కేవలం ఇంగ్లిషులోనే పంపించాలని సూచించింది. కాగా, టీజీటీ మెయిన్స్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణి ప్రసాద్ తెలిపారు. 12 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 82.19శాతం అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు.

2.5 కోట్లతో తల్లి చేపల ఉత్పత్తికి కేంద్రం

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాణ్యమైన తల్లి చేపల ఉత్పత్తి కేంద్రాన్ని(బ్రూడ్ బ్యాంక్) ఏర్పాటుకు తొలి అడుగు పడింది. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో పోచంపాడు వద్ద రూ.2.5 కోట్ల వ్యయంతో ఈ కేంద్రం ఏర్పాటుకు త్వరలో టెండర్లు నిర్వహించనున్నారు.

49 లక్షల మంది పిల్లలకు రుబెల్లా టీకాలు

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుమారు 49 లక్షల మంది పిల్లలకు రుబెల్లా టీకాలు వేశారు. లక్ష్యంలో ఇప్పటికే సుమారు 55 శాతం టీకాలను అందజేశారు. ఆగస్టు 17న ప్రారంభమైన కార్యక్రమం సెప్టెంబరు 27వ తేదీ వరకు కొనసాగనుంది. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలందరికి ఈ టీకాలను వేస్తున్నారు. రాష్ట్రంలో ఈ వయస్సు గల పిల్లలు 90,01,117 మంది ఉన్నట్టు గుర్తించగా, ఇప్పటి వరకు 49,36,172 మంది పిల్లలకు ఈ టీకాలను వేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

‘కశ్మీర్’కు పరిష్కారం చర్చలే: సురవరం


హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): కశ్మీర్ సమస్యకు చర్చల ద్వారా మాత్రమే పరిష్కారం దొరుకుతుందని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్‌తో సంబంధాలు దెబ్బతిన్న సమయంలో భారత్‌కు చైనాతో ఘర్షణ మొదలైందన్నారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు బీజేపీ సుముఖంగా లేదని, హిందువులను కశ్మీర్‌కు పంపించి ముస్లింలను వెల్లగొట్టాలని చూస్తోందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ.. సీబీఐ, ఈడీలను ప్రయోగించి విపక్షాలను బెదిరిస్తూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ తన అభ్యర్థుల్ని గెలిపించుకుందన్నారు. బీజేపీ అభ్యర్థికి ఓటేస్తామని అడగకముందే తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. పనామా పేపర్స్ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ డిసెంబరులో సార్వత్రిక సమ్మె చేస్తామన్నారు.

విస్తరణ అధికారి పోస్టుల భర్తీకి

‘పేరు’ గండం

- ఏఈఓలను హెచ్‌ఈఓలుగా మార్చాలని ప్రతిపాదనలు

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): కొండా లక్ష్మణ్ ఉద్యానవన వర్సిటీలో విస్తరణ అధికారుల పోస్టుల భర్తీకి.. ఆ పోస్టుల పేరే అడ్డంకిగా మారిందని, పోస్టుల పేరు మార్చేందుకు అనుమతి ఇవ్వాలని వర్సిటీ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గతంలో వ్యవసాయ, ఉద్యానవన కోర్సులు ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీలోనే కలిసి ఉన్న సంగతి తెలిసిందే. 2007లో ఉద్యానవన కోర్సులతో కొత్తవర్సిటీ ఏర్పాటైంది. ఈ మేరకు ఉద్యోగుల విభజన జరిగినా, ఉద్యానవన విస్తరణ బాధ్యతలు చూసే ఉద్యోగులు మాత్రం ఏఈవో పేరుతోనే కొనసాగుతున్నారు. ఇటీవల వర్సిటీలో 83 బోధన సిబ్బంది పోస్టులతో పాటు 24 ఏఈవో పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఉద్యానవన వర్సిటీలో వ్యవసాయ విస్తరణ పేరుతో పోస్టుల భర్తీకి సాంకేతికంగా ఇబ్బందులు ఏర్పడినట్లు తెలిసింది. ఉద్యానవన వర్సిటీ ఏర్పడిన దగ్గరి నుంచీ ఈ పోస్టులు భర్తీ చేయకపోవడంతో పేరు మార్పు అంశం తెరపైకి రాలేదని అధికారులు చెబుతున్నారు. సాంకేతిక సమస్య ఏర్పడిన నేపథ్యంలో వర్సిటీలోని వ్యవసాయ విస్తరణ పోస్టుల(ఏఈఓ)ను ఉద్యానవన విస్తరణ పోస్టులు(హెచ్‌ఈఓ)గా మార్చడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ పోస్టులను మినహాయించి మిగిలిన 83 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.





ఆల్మట్టి, తుంగభద్రలకు వరద

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు.. కేంద్రానికి కృష్ణా బోర్డు లేఖపై ఆశలు

గద్వాల, ఆంధ్రజ్యోతి: ఆల్మట్టి, తుంగభద్ర ప్రాజెక్టులకు వస్తున్న వరద కింది ప్రాజెక్టులకు నీరు వస్తుందనే ఆశలను రేకెత్తిస్తోంది. పశ్చిమ కనుమల్లో 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్మట్టిలోకి రోజుకు 20 వేల క్యూసెక్కుల నీరు వస్తోంది. తుంగభద్ర డ్యామ్‌కు కూడా 17 వేల క్యూసెక్కులకు పైగా వరద వస్తోంది. దిగువన ఉన్న జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు ఆల్మట్టి, తుంగభద్ర నీటిని విడుదల చేస్తారని ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్మట్టి, నారాయణపూర్‌తో పాటు తుంగభద్ర డ్యామ్‌కు కూడా రెండోసారి నీరు వస్తోంది. ఆల్మట్టికి ఈ నెల 26న 6,871 క్యూసెక్కులు, 27న 17,886 క్యూసెక్కులు, 28న 20,792 క్యూసెక్కులు, 29న 20,803 క్యూసెక్కుల వరద నీరు వచ్చింది. ఈ వరద నీటిని ఆల్మట్టి నుంచి కిందికి వదులుతారని ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు. ఇదివరకే వచ్చిన వరదలతో ఆల్మట్టి నిండిన విషయం తెలిసిందే. ఇక తుంగభద్ర నదిపై ఉన్న తుంగభద్ర డ్యామ్‌లోకి 61.74 టీఎంసీల నీరు చేరింది. మంగళవారం ఒక్కరోజే 17 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. వారం, పది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే డ్యామ్ నిండి కింద ఉన్న ఆర్డీఎస్‌కు, కేసీ కెనాల్‌కు కొద్దిగానైనా నీరు విడుదల చేసే అవకాశం ఉంటుంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మంచి నీటి అవసరాల కోసం 15 టీఎంసీల నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వానికి లేఖలు రాసినా స్పందించ లేదు. విజయవాడలో జరిగిన కృష్ణా బోర్డు సమావేశం సందర్భంగా రెండు రాష్ట్రాలకు మంచినీరు, సాగు కోసం నీటిని విడుదల చేయాలని కేంద్రానికి లేఖలు రాశారు. ప్రస్తుత వర్షాలతోనైనా నీటిని విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. జూరాల ప్రాజెక్టుకు కూడా 3500 వందల క్యూసెక్కుల మేర వరద వస్తోంది. వివిధ ప్రాజెక్టుల్లో మంగళవారం నాటి నీటి నిల్వలు..

ప్రాజెక్టు	నీటి నిల్వ టీఎంసీలు	ప్రస్తుత నిల్వ టీఎంసీలు	ఇన్‌ఫ్లో క్యూసెక్కులు	అవుట్ ఫ్లో క్యూసెక్కులు	గతయేడు నీటి నిల్వ
ఆల్మట్టి	129.72	124.56	20,803	11,023	128.19
నారాయణపూర్	37.646	33.73	11,376	8487	37.09
జూరాల	9.66	6.19	3579	1808	9.13
శ్రీశైలం	215.807	22.31	6575	38	149.42
నాగార్జునసాగర్	312.045	115.31	820	820	137.17
తుంగభద్ర	100.86	61.74	17,442	869	52.15



సీతారామ ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహిస్తున్న హరీశ్, తుమ్మల

తీరు మారకుంటే చర్యలు

- అధికారులకు తుమ్మల హెచ్చరిక
- ఆర్ అండ్ బీ నిర్మాణాల్లో జాప్యంపై మంత్రి అసంతృప్తి

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రహదారులు, భవనాల నిర్మాణాల పనుల్లో జరుగుతున్న జాప్యం పట్ల రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తీరు మారకుంటే చర్యలు తప్పవని శాఖ అధికారులను హెచ్చరించారు. జాతీయ రహదారులు, కేంద్రీయ రహదారుల నిధి(సీఆర్‌ఎఫ్), జాతీయ రహదారుల అభివృద్ధినిధి(ఎన్‌హెచ్‌డీపీ), తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులకు సంబంధించి ప్రతిపాదించిన పనుల డీపీఆర్‌ల తయారీ, భూసేకరణలో ఆలస్యం కావడంపై ఆయన అసహనం వ్యక్తంచేశారు.మంగళవారం ఈఎన్ సీ కార్యాలయంలో శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్‌లు, అతిథి గృహాలు, ఎమ్మెల్యేల వసతి, ఇతర భవనాల నిర్మాణం, ఇంకా మొదలుకాని భూసేకరణ తదిర అంశాలపై చర్చించారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎన్‌హెచ్‌డీపీ కింద రూ. 2,398.31 కోట్ల ప్రతిపాదనలకు సమావేశం ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-63 రహదారిని ఎన్‌హెచ్‌ఏఐ సంస్థకు బదలాయించాలని, సదరు రహదారి కేంద్ర నిధులతో ఆధునికీకరించాలని నిర్ణయించింది. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు 6 వరుసల అభివృద్ధికి రూ.290 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్-నరసాపూర్-మెదక్ 765-డీ జాతీయ రహదారిని 4 వరుసల అభివృద్ధికి రూ.400 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు డీపీఆర్‌ల తయారీలో అలసత్వం వద్దని మంత్రి సూచించారు. ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, ఈఎన్‌సీ గణపతిరెడ్డి పాల్గొన్నారు.

‘17’ పై సమర భేరి

జాతీయ స్థాయికి తెలంగాణ విమోచన దినం

- ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్న బీజేపీ
- పోరాట స్థలాలను సందర్శించనున్న రాష్ట్ర బృందం
- ఒకే దెబ్బకు మూడు పార్టీలను ఎదుర్కొనే వ్యూహం
- హైదరాబాద్‌లో బహిరంగ సభ.. రాజ్‌నాథ్ రాక!

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలంటున్న బీజేపీ.. ఈ అంశంపై టీఆర్‌ఎస్ సర్కారుపై సమర భేరి మోగించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించకపోవడాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ఓ వైపు యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా యాత్ర, ప్రధాని మోదీ పిలుపు మేరకు నవభారత్-నవతెలంగాణ ప్రచార కార్యక్రమంతోపాటు మరిన్ని కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. విమోచనదినంపై ఉద్యమించాల్సిన తీరుపై చర్చించేందుకు ఆదివారం బీజేపీ ప్రత్యేకంగా పదాధికారుల సమావేశం నిర్వహించింది. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దాష్టీకాలకు ఎదురొడ్డి పోరాడిన యోధుల పేర్లు, వివరాలను సేకరించి.. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. అమరవీరులను స్మరించుకోవటంతోపాటు ఇప్పటికీ బతికి ఉన్న పోరాటయోధులను సన్మానించనున్నారు. తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన ‘బండెనక బండికట్టి.. పదహారు బండ్లు కట్టి’ పాట రాసిన బండి యాదగిరి గ్రామం, చాకలి ఐలమ్మ స్వగ్రామాన్ని, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్వగ్రామం కడవెండి, షేక్ బందగీ అమరుడైన కామారెడ్డిగూడెంను సందర్శిస్తారు. ఇందుకు రాష్ట్ర నేతలు, జిల్లా అధ్యక్షులతో కూడిన ఒక కమిటీని వేయనున్నారు.

పండుగలా నిర్వహిస్తాం: లక్ష్మణ్

పుట్టినరోజు, పెళ్లిరోజులను ఘనంగా జరుపుకొంటున్న ఈ రోజుల్లో తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం అన్యాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. 17న హైదరాబాద్‌లో బహిరంగసభ నిర్వహిస్తామని వెల్లడించారు. మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వం విమోచనదినాన్ని నిర్వహించడంలేదని ఆరోపించారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను టీఆర్‌ఎస్ కొనసాగిస్తోందన్నారు.

మూడు పార్టీలకు సెంటిమెంట్‌తోనే చెక్

సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలన్న డిమాండ్‌ను బలంగా వినిపించడం ద్వారా ఒకే అస్త్రంతో మూడు పార్టీల (అధికార టీఆర్‌ఎస్, కాంగ్రెస్, మజ్లిస్)ను ఏకకాలంలో ఎదుర్కోవాలన్నది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తోనే టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందనే అంచనాతో.. అదే సెంటిమెంట్‌తో తెలంగాణలో పాగా వేయాలని బీజేపీ భావిస్తోంది. మజ్లిస్ పార్టీ ఒత్తిడికి తలొగ్గే కాంగ్రెస్, టీఆర్‌ఎస్ ప్రభుత్వాలు విమోచనదినాన్ని అధికారికంగా గుర్తించడంలేదని ఆ పార్టీ ఆరోపిస్తోంది. ఇదే సమయంలో తమను గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే విమోచనదినానికి అధికారిక గుర్తింపు కల్పిస్తామని ప్రకటిస్తోంది. దీనిని బట్టి బీజేపీ బలమైన వ్యూహాన్నే సిద్ధం చేసినట్లు కనిపిస్తోంది. ఇక సెప్టెంబరు 17న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఈ సభకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆ పార్టీ ఇప్పటికే ఆహ్వానించింది. ఈమేరకు సభలో పాల్గొంటానని రాజ్‌నాథ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

అడ్డుకుంటే సహించం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టే విమోచన యాత్రకు అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని బీజేఎల్పీ నేత జి.కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమ సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పక్కన పెట్టారన్నారు. ఎమ్మెల్సీ రామచంద్రరావు, విమోచన యాత్ర కమిటీ ఛైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డితో కలిసి యాత్ర పోస్టర్, కరపత్రికలను ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 17న గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగుర వేయాలని పిలుపునిచ్చారు.

డిగ్రీ ప్రవేశాలకు మరో చాన్స్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట మంగళవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. సాంకేతిక కారణాల వల్ల జరిగిన తప్పులకు తమ జీవితాలను బలి చేస్తారా..? అని ప్రశ్నించారు. అయితే అధికారులు మాత్రం.. ఇప్పటికే అనేక అవకాశాలు ఇచ్చామని, మరోసారి గడువు పొడగించే ప్రసక్తే లేదని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు నెలల ఆలస్యం జరిగిందని, ఇలాగే కొనసాగితే విద్యా సంవత్సరానికి ఆటంకం కలుగుతుందని వెల్లడించారు.

మూడో విడతలోనే గందరగోళం

డిగ్రీ ప్రవేశాల్లో మొదటి, రెండు విడతల కౌన్సెలింగ్ సజావుగా జరిగినప్పకీ మూడో విడత కౌన్సెలింగ్‌లో గందరగోళం నెలకొంది. అధికారులేమో సాంకేతిక తప్పిదాలు చేస్తే.. విద్యార్థులేమో అవగాహన లేమితో తప్పిదాలు చేయడం గమనార్హం. కాలేజీల ఎంపికకు విద్యార్థులు తక్కువ ఆప్షన్లు ఇవ్వడంతో సీటు దక్కే అవకాశాలు లేకుండా పోయాయి. ఎక్కువ కాలేజీలను ఎంపిక చేసుకుంటే ఏదో ఒక కాలేజీలో సీటు వచ్చే అవకాశం ఉండేది. కానీ విద్యార్థులకు ఆ విషయం తెలియక పది కాలేజీల వరకే ఆప్షన్లు ఇచ్చుకున్నారు. దీంతో విద్యార్థులకు సీట్ల కేటాయింపులో గందరగోళం నెలకొనగా, అధికారులు వాటిని రద్దు చేశారు. మరోసారి సీట్లు కేటాయించగా, గతంలో సీట్లు వచ్చిన వారికి ఈ దశలో సీట్లు దక్కకపోవడం, సీటు రాని వారికి సీట్లు దక్కడంతో విద్యార్థుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో సీటు దక్కని విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు వారందరికీ మరో అవకాశం కల్పించారు. మరోవైపు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీజీజీ సాంకేతిక తప్పిదాల వల్ల వాస్తవంగా సీటు లేకపోయినా కొందరు విద్యార్థులకు సీటు కేటాయించినట్లు చూపించారు. కాలేజీలకు వెళ్లిన తర్వాత ఈ విషయం తెలియడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల మంది విద్యార్థులు ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నారని తెలుస్తోంది.

త్వరితగతిన సీతారామ ప్రాజెక్టు పనులు

- అధికారులకు మంత్రి హరీశ్ ఆదేశం.. తుమ్మలతో కలిసి సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని మరో మంత్రి తుమ్మలతో కలిసి మంగళవారం ఆయన సమీక్షించారు. 6 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతి అనుకున్నంత వేగంగా లేకపోవడంపై మంత్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవీ భూముల సేకరణ కోసం జీపీఎస్ సర్వేను 10 రోజుల్లో పూర్తి చేయాలని హరీశ్ ఆదేశించారు. అలాగే, జలసౌధలో జరిగిన సమీక్షలో ఉదయసముద్రం ప్రాజెక్టును డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని హరీశ్‌రావు ఆదేశించారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ కింద ఖమ్మం జిల్లాలో 19 లిఫ్ట్ పథకాల ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందించాలని సూచించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకల రిజర్వాయర్ పనుల పురోగతిపైనా మంత్రి సమీక్షించారు.

పెసరకు 5,575 మద్దతు ధర

- కేంద్రానికి హరీశ్ లేఖ

పెసర రైతులను ఆదుకునేందుకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ప్రకటించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి రాధామోహన్‌సింగ్‌కు మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,575గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, పెసర కొనుగోళ్ల కోసం తెలంగాణ మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. కొనుగోలు చేసే ఉత్పత్తులను కేంద్ర సంస్థలకు అందించే బాధ్యతలు నిర్వర్తించనుంది.

కాంగ్రెస్, టీడీపీలది రక్త చరిత్ర



- వాళ్లతో కమ్యూనిస్టులెలా కలుస్తారు?: కర్నె
- కాంగ్రెస్ చేతిలో కోదండ కరివేపాకు: వేణుగోపాలచారి


హైదరాబాద్/న్యూఢిల్లీ/నల్లగొండ, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): ముదిగొండలో కాల్పులు జరిపించిన కాంగ్రెస్, బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపించిన టీడీపీలది రక్తచరిత్ర అని, వాళ్లతో కమ్యూనిస్టులు ఎలా కలుస్తారని టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ప్రశ్నించారు. బషీర్‌బాగ్ అమరులకు నివాళులర్పిస్తూ సీఎం కేసీఆర్‌ను విమర్శించడం టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అవార్డు రావడంపైనా ప్రతిపక్షాలు గుడ్డిగా విమర్శలు చేస్తున్నాయన్నారు. కాగా, టీజేఏసీ ఛైర్మన్ కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ కరివేపాకులా వాడుతోందని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి ఢిల్లీలో విమర్శించారు. సమావేశాల్లో, ర్యాలీల్లో ఆయన ఉంటేనే జనం వస్తారని ఆ పార్టీ భ్రమల్లో ఉందన్నారు. సమగ్ర సర్వే తర్వాత రైతులకు మేలు జరుగుతుందన్నారు.కాగా, కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తిరుగుతూ భిక్షమెత్తుకోవాల్సిందేనని, వారు ఈ జన్మలో అధికారంలోకి రారని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండలో విమర్శించారు. మరోవైపు అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు అభివృద్ధిని పట్టించుకోని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, మాజీ మంత్రి డీకే అరుణలకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లాపై ఎక్కడి నుంచి ప్రేమ పుట్టుకొస్తోందని ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. బీజేపీ, టీఆర్‌ఎస్ కుమ్మక్కయ్యాయన్న జైపాల్‌రెడ్డికి తప్పుడు లెక్కలు చెప్పిన అమిత్‌షాని కేసీఆర్ చీల్చి చెండాడిన విషయం తెలియదా? అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు నీళ్లు తరలిస్తుంటే ఎదురెళ్లి స్వాగతం పలికిన డీకే అరుణ ప్రాజెక్టుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు.



ఈ సారు మాకొద్దు

వేధింపులు తట్టుకోలేక పోతున్నాము
హాలియా ఉన్నత పాఠశాల విద్యార్థినుల వేడుకోలు

హాలియా: అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఈ పెద్ద సారు మాకొద్దంటూ విద్యార్థినులు ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ జిల్లా హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి తమను లైంగికంగా వేధిస్తున్నాడంటూ మంగళవారం పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని నెలలుగా సదరు ప్రధానోపాధ్యాయుడు 8, 9 తరగతుల విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నాడని, ఈ విషయాన్ని ఇంటి దగ్గర చెప్తే టీసీలు ఇచ్చి పంపిస్తానంటూ బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ ప్రధానోపాధ్యాయుడు తమకు వద్దని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ విషయమై మంగళవారం విద్యార్థినుల కుటుంబీకులు పాఠశాలలో ఆందోళన చేశారు. 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో పోలీసులు ప్రధానోపాధ్యాయుడిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందకపోవటంతో కేసు నమోదు చేయలేదని ఎస్ఐ సతీష్ వివరణ ఇచ్చారు.


విద్యార్థినులు రాసిన లేఖ

'కాంట్రాక్ట్' సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తాం

- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య: కడియం

నిర్మల్/జన్నారం/కాసిపేట: జూనియర్ కాలేజీల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్‌ను త్వరలో క్రమబద్ధీకరిస్తామని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ప్రకటించారు. మంగళవారం నిర్మల్‌లో జూనియర్ కళాశాలను, మంచిర్యాల జిల్లా జన్నారంలో రూ.2.25 కోట్ల నిధులతో నిర్మించిన నూతన కళాశాల భవనాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఒకఉపాధ్యాయ సంఘంతో కుమ్మక్కై జీవో నెం.16పై కోర్టులో కేసు వేసిందని ఆరోపించారు. కోర్టులో నిర్ణయం వెలువడిన వెంటనే కాంట్రాక్టు లెక్చరర్లకు న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. యూజీసీకి రూ.420 కోట్లు, డిగ్రీ కళాశాల కు రూ.160 కోట్లు, పాల్ టెక్నిక్ కాలేజీలకు రూ.325 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. టీఆర్ఎస్ అధికారం చేపట్టిన మూడేళ్లలో 525 గురుకులాలను ఏర్పాటు చేసి బడుగు,



బలహీన వర్గాలు, మైనార్టీలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తామని చెప్పారు. విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళిస్తున్నాని తెలిపారు. ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

నిరుద్యోగుల నుంచి నిరసన

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో రూ. 2.25 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాలను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కడియం శ్రీహరికి నిరసన సెగ తగిలింది. డీఎస్సీ ప్రకటనలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ నిరుద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నిర్వహించి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఒడువని ముసురు

- పాలమూరు జిల్లాలో భారీ వర్షం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: తెలంగాణను ముసురు పట్టుకుంది. నాలుగైదు రోజులుగా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పాలమూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మహబూబ్‌నగర్ అర్బన్, దామరగిద్ద మండలాల్లో మంగళవారం అత్యధికంగా 7సెం.మీ. వర్షం కురవగా, నర్వ, భూ త్పూర్, జడ్చర్ల, మక్తల్, మాగనూర్, కోయిలకొండ మండలాల్లో 5 సెం.మీ. వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో 7.9 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో 14.2మి.మీ, దండేపల్లిలో 17.05, లక్షెట్టిపేటలో 8.6, హాజీపూర్‌లో 3, కాసిపేటలో 7.6, తాండూర్‌లో 27.4, భీమినిలో 37.45, కన్నెపల్లిలో 16.6, వేమనపల్లిలో 40.6, నెన్నెలలో 81.5, బెల్లంపల్లిలో 42.85, మందమర్రిలో 15.4, మంచిర్యాలలో 6.9, నస్పూర్‌లో 6.8, జైపూర్‌లో 24.75, భీమారంలో 25.2, చెన్నూర్‌లో 22.4, కోటపల్లిలో 102.36 సగటు వర్షపాతం నమోదైంది. పెద్దపల్లి జిల్లాలో 14.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఎలిగేడులో అత్యధికంగా 23.6 మి.మీ, ధర్మారంలో అత్యల్పంగా 4.2 మి.మీ వర్షపాతం నమోదైంది. చర్ల మండలం, ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు


ఎల్లంపల్లి బ్యాక్ వాటర్‌తో మునిగిన కుక్కలగూడూరు గ్రామం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులోకి వరదనీరు వస్తోంది. దీంతో పది గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 24,412క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూరులోకి ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ చేరింది. వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి నీరు వదలడంతో ప్రాజెక్టు నిండుతోంది. బ్యాక్ వాటర్ గ్రామ సరిహద్దులకు చేరింది. దీంతో ధర్మారం - పొట్యాలకు వె ళ్లే రోడ్డు మునిగిపోయింది. గత ఏడాది కూడా ప్రాజెక్టు బ్యాక్ వాటర్ రావడంతో దాదాపు 40 రోజుల పాటు గ్రామం నీటిలో ఉండిపోయింది.



ఐఐటీ-హెచ్ ప్రొఫెసర్‌కు 'నాసి' యువ శాస్త్రవేత్త అవార్డు

సంగారెడ్డి: నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా (నాసి) యువ శాస్త్రవేత్త ప్లాటినమ్ జూబ్లీ అవార్డు 2017కు ఐఐటీ-హైదరాబాద్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ శర్మ ఎంపికయ్యారు. డిసెంబర్ 8-10 తేదీల్లో పూణేలోని సావిత్రీ బాయి పూలే విశ్వవిద్యాలయంలో జరిగే నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా 87వ వార్షిక సదస్సులో ఈ అవార్డును అందజేయనున్నారు. ఐఐటీ-హెచ్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శర్మ పర్యావరణానికి హాని కలిగించని న్యాప్‌కిన్ల తయారీకి కృషి చేశారు. అలాగే థర్మకోల్ పునర్వినియోగం ద్వారా చమురును పీల్చుకునే వస్త్రం తయారీకి కూడా ఆయన పరిశోధన సాగించా రు. కొవ్వొత్తిని మండించడం వల్ల పైన వచ్చే కార్బన్‌ను ఉపయోగించి, విద్యుత్ వాహనాలలోని లీ-అయాన్ బ్యాటరీకి రూపకల్పన చేశారు. దీని వల్ల విద్యుత్‌తో నడిచే వాహనంలో విద్యుత్ వి నియో గం తక్కువగా ఉండడమే గాక చార్జింగ్ కూడా అధిక సమయం ఉంటుంది. చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ అవార్డుకు తనను ఎంపిక చేయడం సంతోషంగా ఉన్నదన్నారు.

స్వరాష్ట్రంలో దగా పడ్డాం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- ఇప్పట్లో ఎర్రజెండాలే ఏకం కావు..
  ప్రజా సంఘాలే ఏకం కావాలి: గద్దర్

యాదాద్రి, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): బతుకులు బాగుపడతాయని పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గాలు దగా పడ్డాయని, ప్రత్యేక రాష్ట్రంలో దోపిడీ, వంచనకు గురికావాల్సి వస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టీ-మాస్ జిల్లా ఆవిర్భావసభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మత్యాగాల లక్ష్యాలు నెరవేరడంలేదని, బతుకులు బాగుపడతాయన్న ఆశలు లేవన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక తెలంగాణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అందుకోసమే సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక కృషి చేస్తోందన్నారు. సబ్బండ వర్గాలు పోరాడి సాధించుకుంది భౌగోళిక తెలంగాణేనని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కోసం సామాజిక తెలంగాణ సాధించుకోవాలని ప్రజాయుద్ధనౌక గద్దర్ పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో పేదలకు న్యాయంకోసం పోరాటాలు చేయడానికి ఎర్రజెండా పార్టీలు ఇప్ప ట్లో ఏకం కావని, కనీసం ప్రజాసంఘాలు ఐక్యత సాధించి సామాజిక తెలంగాణ సాధనకు పోరాడాలన్నారు.


భువనగిరిలో టీమాస్ ర్యాలీ

ఎన్ని పాట్లు 'తల్లీ'!

పురిటి నొప్పులతో 4 కి. మీ ఎడ్లబండిపై
కిన్నెరసాని, ఏడుమెలికల వాగులు దాటిన గర్భిణి



గుండాల: ఆమె నిండు గర్భిణి. పురిటి నొప్పులతో నరకం అనుభవిస్తోంది. ఆస్పత్రికి తీసుకెళ్దామని కుటుంబ సభ్యులు 108కి ఫోన్ చేశారు. కానీ, అంబులెన్స్ ఆ ఊరికి రాలేని పరిస్థితి. రోడ్డు లేదా అంటే ఉంది. కానీ, మధ్యలో భారీగా పొంగుతున్న వాగులు, భారీ గుంతలు దర్శనమిస్తాయ్. మరో మార్గం లేదు. గత్యంతరం లేక ఆ గర్భిణి నొప్పులను బిగబట్టి నడుస్తూనే వాగు దాటింది. కాస్త దూరం వెళ్లాక కుటుంబ సభ్యులు ఆమెను ఎడ్లబండిలో ఎక్కించుకుని ఆస్పత్రికి తీసుకెళ్లారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా గుండాల మండలం ఎలకలగడ్డకు చెందిన ఇర్ప అనితకు మంగళవారం ఎదురైన సమస్య ఇదీ. 108 వాహనం రాకపోవడంతో కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామానికి, మండలానికి మధ్య ఉన్న కిన్నెరసాని, ఏడుమెలికలవాగులను దాటి గుండాల పీహెచ్‌సీకి చేరింది ఆ గర్భిణి. ఆస్పత్రికి చేరిన 30నిమిషాల్లోనే పం డంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అదృష్టవశాత్తు తల్లీబిడ్డలకు ప్రాణాపాయం తప్పింది.

ఏ నీళ్లు ఎక్కడికి!?

రికార్డుల ప్రక్షాళనకు విభాగం.. హైదరాబాద్, నల్లగొండలకు ప్రత్యామ్నాయం

- నేటి నుంచే సింగూరు, సాగర్ నుంచి విడుదల
- మంత్రి హరీశ్, ఈఎన్‌సీకి సీఎం ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ రూపొందించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. మిషన్ భగీరథకు ఏ ప్రాజెక్టు ద్వారా ఏ ప్రాంతం నుంచి ఎన్ని నీళ్లు ఉపయోగిస్తారో మదింపు చేయాలన్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా పరిగణిస్తూ యావత్‌తెలంగాణ అవసరాలు తీర్చడానికి 'డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, సాగునీటి ప్రాజెక్టుల నుంచి ఏ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఎన్ని నీళ్లు కావాలో లెక్కలేసి, వాటి వినియోగానికి సంబంధించి 'పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. భూముల రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఉన్నత స్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సీఎంనిర్ణయించారు. మండలానికో రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి, రెవెన్యూ కార్యాలయాల్లో ఐటీ అధికారుల నియామకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయం, నీటి పారుదల, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్షా సమావేశాన్ని సీఎం కేసీఆర్ మంగళవారం ప్రగతి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా, గోదావరి, కృష్ణా నదుల ద్వారా అందుబాటులోకి వచ్చే జలాలను మంచినీరు, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక అవసరాలకోసం సమర్థంగా వాడుకునే అంశంపై చర్చించారు. "గోదావరి, కృష్ణా నదులపై అనేక ప్రాజెక్టులు కడుతున్నాం. ఈ రెండు నదుల నీటితో రైతులకు సాగునీరు అందించడంతోపాటు మంచినీటి సరఫరా, పరిశ్రమలకు, విద్యుదుత్పత్తికి నీటిని సరఫరా చేస్తాం. అందుకే ప్రాజెక్టుల వారీగా కొత్త ఆపరేషన్ మాన్యువల్స్ తయారు చేయాలి. ఏ ప్రాజెక్టు నుంచి సాగునీరు ఎంతివ్వాలి? మంచినీరు ఎంతివ్వాలి? విద్యుత్‌కు ఎంత ఇవ్వాలి? పరిశ్రమలకు ఎంతివ్వాలి? అనే స్పష్టత ఉండాలి. ప్రాజెక్టుల్లో నీరు చేరిన దాన్ని బట్టి కూడా ప్రాధాన్యాలను నిర్ణయించి నీరు విడుదల చేసేందుకు ప్రత్యేక విధానం ఉండాలి" అని నిర్దేశించారు. నీటి పారుదల, భగీరథ, విద్యుత్, పరిశ్రమల శాఖల అధికారులు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకుని నదీ జలాల వాడకంపై అవగాహనకు రావాలని నిర్దేశించారు.



భగీరథకు రెండు ప్రణాళికలు

"ప్రాజెక్టుల నీటిలో మంచినీటికి ప్రాధాన్యమిస్తాం. అన్ని రిజర్వాయర్లలో 10% మంచినీటికి రిజర్వు చేశాం. వచ్చే ఏడాదినాటికి కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అందుబాటులోకి వస్తాయి. దాని ద్వారా పాత వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందుతుంది.కాబట్టి మిషన్ భగీరథ అధికారులు రెండు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. ఇప్పుడున్న నీటి లభ్యత, వనరులను బట్టి వచ్చే ఏడాది జూలై నాటికుండే పరిస్థితిని అంచనా వేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. కాళేశ్వరం నీరు అందుబాటులోకి వచ్చినతర్వాత శాశ్వత ప్రణాళిక వేసుకోవాలి" అన్నారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున హైదరాబాద్, నల్లగొండ జిల్లాల్లో మంచినీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేసీఆర్ ఆదేశించారు. సింగూరు నుంచి హైదరాబాద్‌కు నీరు వదలాలని, నాగార్జున సాగర్ నుంచి అక్కంపల్లి ద్వారా ఉదయ సముద్రానికి నీరు వదిలి నల్లగొండ జిల్లాకు మంగళవారం నుంచే మంచి నీరివ్వాలని మంత్రి హరీశ్, ఈఎన్‌సీ మురళీధర్‌లకు సీఎం సూచించారు. కృష్ణా నదిలో ఈసారి వరద నీరు రాలేదని, సాగర్‌లో డెడ్ స్టోరేజీ కంటే తక్కువ ఉందని, అందుకే, కృష్ణా నీళ్లపై ఆధారపడిన హైదరాబాద్, నల్లగొండ జిల్లాల్లో మంచినీటి సరఫరాకు ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అలాగే, హైదరాబాద్ మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రెండు రిజర్వాయర్లు నిర్మించాలని చెప్పారు. ఒకదాన్ని కాళేశ్వరం నుంచి వచ్చే నీటితో.. రెండో దాన్ని కృష్ణా జలాలతో నింపాలని చెప్పారు. హిమాయత్‌సాగర్, గండిపేట చెరువుల సామర్థ్యం చాలా తక్కువని, అవి నగర అవసరాలు తీర్చలేవని చెప్పారు. కరువు వచ్చినా, నదీ జలాలు అందుబాటులో లేకున్నా హైదరాబాద్ వాసులు ఇబ్బంది పడకుండా ఉండాలంటే త్వరితగతిన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి కావాలని చెప్పారు.

తహసీల్దారే రిజిస్ట్రార్!

(మొదటి పేజీ తరువాయి)

విభాగంలో పెద్దఎత్తున సంస్కరణలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలోనే రిజిస్ట్రార్ కార్యాలయం ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కోర్ బ్యాంకింగ్ తరహాలో ఇకపై భూముల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ అవుతాయన్నారు. భూ రికార్డుల నిర్వహణ, కోర్ బ్యాంకింగ్ తరహాలో భూముల క్రయ, విక్రయాల నమోదుకు రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో 1000 మంది ఐటీ నిపుణులను నియమించాలని సీఎం ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన రోజే మ్యుటేషన్ కూడా పూర్తి కావాలన్నారు.

ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్

వ్యవసాయ శాఖకు వచ్చే ఆర్థిక సంవత్సరంనుంచి ప్రత్యేక బడ్జెట్ రూపొందిస్తున్నామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. దీనికి సంబంధించి ఇతరఅధికారులతో సమావేశం నిర్వహించి, విధి విధానాలు ఖరారు చేయాలని సీఎస్‌కు నిర్దేశించారు. భూ రికార్డుల ప్రక్షాళనకు క్షేత్రస్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేసేందుకు ఈనెల 31న జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ప్రగతిభవన్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశం రోజంతా కొనసాగుతుంది. రికార్డుల ప్యూరిఫికేషన్/అప్‌డేషన్ ఏ విధంగా చేపట్టాలనే అంశంపై కలెక్టర్లకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సెప్టెంబరు 1 నుంచి రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, సెప్టెంబరు 15 నుంచి రికార్డుల పరిశీలనకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించనున్నారు. భూ రికార్డుల ప్రక్షాళన, నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో, పహాణీల్లో మార్పులు, రిజిస్ట్రేషన్‌లో సంస్కరణలు తదితర అంశాలపై విధి విధానాలకు ఈ సమావేశంలో తుది రూపం ఇవ్వనున్నారు.

పహాణీలో కాలమ్‌ల కుదింపు...!

"గతంలో భూమి శిస్తు వసూలు చేసేవారు. దానికి అనుగుణంగా పహాణీలుండేవి. ఇప్పుడు భూమి శిస్తు వసూలు చేయడం లేదు. పైగా, ప్రభుత్వమే ఎకరాకు 8 వేలు చొప్పున పెట్టుబడి ఇస్తోంది. దీంతో ప్రస్తుతం పహాణీలో ఉన్న 31 కాలమ్స్ అవసరమా? అనే ఆలోచన చేయాలి. రైతుల ఖాతాల వివరాలు మాత్రమే ఉంచి, మిగతావి తొలగిస్తే సరళంగా ఉంటుంది" అని సీఎం కేసీఆర్ సూచించారు. పట్టాదారు పాసు పుస్తకాలు, పహాణీల్లో వాడే భాష సరళంగా, అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, అర్థం కాని పదాలను తొలగించి అందరికీ అర్థమయ్యే తెలుగు భాషను వాడాలని సూచించారు. పహాణీలను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉండాలన్నారు. గ్రామాలవారీగా ప్రభుత్వ, అసైన్డ్, అటవీ, దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న భూముల రికార్డులను ప్రత్యేకంగా నిర్వహించాలని సూచించారు. "భూ వివాదాలకు సంబంధించి కూడా ఇన్ని కోర్టులు అవసరం లేదు. కలెక్టర్ కోర్టు ఒక్కటే ఉండాలి. మిగతావి రద్దు చేయాలి" అని సూచించారు.

వ్యవసాయ అధికారులతో రేపు సదస్సు

రైతు సమన్వయ సమితుల ఏర్పాటుపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ అధికారులతో (ఏవోలు) గురువారం జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో సదస్సు జరగనుంది. భూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాలు, రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, రైతు వేదికల నిర్మాణం తదితర అంశాలపై చర్చ జరగనుంది. సీఎం కేసీఆర్ సదస్సులో పాల్గొని ఉదయం 10 గంటలకు ప్రారంభోపన్యాసం చేయనున్నారు.

కాంగ్రెస్‌లోకి మంత్రులు!

(మొదటి పేజీ తరువాయి)

వారు కాంగ్రెస్‌తో టచ్‌లోకి వస్తున్నారు" అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన నేతలు మళ్లీ రానున్నారా? అని ప్రశ్నించగా.. "మా పార్టీ నుంచి టీఆర్ఎస్‌లోకి వెళ్లినవారిలో కొందరు మాకు కోవర్టులుగా పనిచేస్తున్నారు. వారు కూడా సరైన సమయంలో వెనక్కు వస్తారు" అని జవాబిచ్చారు. ఎంతమంది వచ్చినా తీసుకుంటారా? అని ప్రశ్నించగా ఎవరెవర్ని తీసుకోవాలన్న దానిపై సందర్భం వచ్చినపుడు అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితిని, జరగబోయే పరిణామాలను మాత్రమే తాను వివరిస్తున్నట్టు భట్టి చెప్పారు. మంత్రుల్లో ఎవరెవరు వచ్చే అవకాశం ఉందని అడగ్గా.. "దయచేసి పేర్లు అడగవద్దు. దానివల్ల వారికి మాకు ఇబ్బందే. ప్రత్యర్థి శిబిరం అప్రమత్తం అవుతుంది" అని భట్టి అన్నారు. 2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. టీఆర్ఎస్ నేతలు తమవైపు చూడడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలు, రైతులకు బేడీలు, నేరెళ్ల ఘటన, మియాపూర్ భూములు, ప్రాజెక్టుల రీడిజైన్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలాంటి అంశాల ఆధారంగా కాంగ్రెస్ ఎన్నికల్లో జనంలోకి వెళ్తుందని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో టీఆర్ఎస్ నిలువు దోపిడీకి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులు.. కేవలం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడితే పూర్తయ్యేవన్నారు. కానీ రీడిజైన్ పేరిట సీఎం కేసీఆర్ వాటి రూపు రేఖలు మార్చి ఖర్చును లక్షా 50 వేల వరకు తీసుకువచ్చారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక టీఆర్ఎస్ తీసుకున్న అప్రజాస్వామిక నిర్ణయాలన్నింటినీ పునసమీక్షిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

'అగ్రి' అవార్డుకు సీఎం దూరం

- వ్యక్తిగతంగా హాజరుకావొద్దని నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): భారత ఆహార వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ) వచ్చే నెల 5న ప్రదానం చేయనున్న 'అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017' అవార్డుకు దూరంగా ఉండాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఆ సంస్థ అవార్డును ప్రకటించగానే దాని కార్యకలాపాలను నిశితంగా అధ్యయనం చేయడంలో యంత్రాంగం విఫలమైందని, అందుకే విమర్శలు వస్తున్నాయని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అవార్డు ప్రదానోత్సవానికి వెళ్లకపోవడమే మంచిదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వ్యవసాయ మంత్రి లేదా ఆ శాఖాధికారులను ఈ కార్యక్రమానికి పంపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రైతు ఆత్మహత్యలపై సుప్రీంలో కేసులున్న నేపథ్యంలో అవార్డు తీసుకోకపోవడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీఎఫ్ఏ 2008లో ఎంఎస్ స్వామినాథన్, 2009లో డాక్టర్ బలరాం జాకర్, 2010లో శరద్ పవార్, 2011లో ప్రొఫెసర్ పీకే ధుమాల్, 2012లో ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్, 2013లో పంజాబ్ సీఎం ప్రకాశ్ సింగ్ బాదల్, 2014లో యూపీ సీఎం అఖిలేశ్ యాదవ్, 2015లో మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, 2016లో రతన్ టాటాలకు ఈ అవార్డు అందజేసింది.

రైతు సమితుల పేరిట భూ మాఫియా

- జీవో 39ను వెనక్కి తీసుకోకుంటే
  పోరాటమే: భట్టి, గండ్ర, శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): రైతు సమన్వయ సమితుల పేరుతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో భూ మాఫియాను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ వ్యవస్థలు లేకుండా రాచరికపు, పెత్తందారీ పోకడలను ప్రవేశపెట్టాలని చూస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన మంగళవారం నాడిక్కడ శ్రీధర్‌బాబు, గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. రైతు సమన్వయ సమితులను నామినేటెడ్ పద్ధతిలో నియమిస్తామని ఇటీవల విడుదల చేసిన జీవో నెం. 39లో పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ జీవో ద్వారా గ్రామ శాఖ నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతు సమన్వయ సమితుల్ని నామినేటెడ్ పద్ధతుల్లో నియమించేందుకు ముఖ్యమంత్రికి అధికారం సంక్రమింపజేసే ప్రయత్నం చేశారన్నారు. సమితులను ఎన్నికల పద్ధతిలో నియమించాలని, ఇష్టానుసారం కమిటీలు వేస్తే రాజ్యాంగం, ప్రజాస్వామిక వ్యవస్థ అంగీకరించదన్నారు. భూవివాదాలను రెవెన్యూ శాఖ పరిష్కరిస్తుందని, అక్కడ న్యాయం జరగకుంటే న్యాయ వ్యవస్థను ఆశ్రయించే పద్ధతి దశాబ్ధాలుగా వస్తోందన్నారు. దీన్ని కాదని భూ వివాదాలను నామినేటెడ్ సమితి సభ్యులు 'స్నేహపూర్వక వాతావరణం'లో పరిష్కరించాలని జీవోలో సూచించారని, దీన్ని బట్టి సమితి సభ్యులు ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకునే పట్వారీ, కరణంల రోజులు మళ్లీ రానున్నాయన్నారు. గ్రామాల్లో భూ యాజమాన్యాలను పెత్తందార్లు, టీఆర్ఎస్ తాబేదార్లు నిర్ణయించే పరిస్థితి తలెత్తిందని, తెలంగాణలో మళ్లీ బాంచెన్ దొర రాజ్యం స్థాపించే యత్నం చేస్తున్నారన్నారు. తమ దగ్గరకు వచ్చి, తాము చెప్పినట్లు వినే వారికే భూ యాజమాన్యాలు ఖరారు చేసే భయంకరమైన కుట్ర జరుగుతోందని హెచ్చరించారు. దీంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం ప్రమాదానికి లోనయ్యే పరిస్థితి తలెత్తుతుందన్నారు. కేసీఆర్ పద్ధతి చూస్తుంటే 119 స్థానాల్లో ఎమ్మెల్యేలను కూడా నామినేట్ చేసి, వారి ద్వారా తాను ముఖ్యమంత్రిగా నామినేట్ అయ్యే వ్యవస్థను నెలకొల్పాలని ప్రయత్నించినా ఆశ్చర్యం లేదని భట్టి ఎద్దేవా చేశారు. కాగా, గోదావరి జలాల పంపిణీపై సీఎం కేసీఆర్ ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఆయనకు ఏపీ సీఎం చంద్రబాబుతో ఉన్న లాలూచీ ఏమిటో బయట పెట్టాలని శాసన మండలిలో కాంగ్రెస్ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. గోదావరి జలాల్లో వాటాపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా తేల్చుకోకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం గురించి మాటలకే పరిమితమవుతోందని ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. మల్కాజ్‌గిరిలో 400 ఎకరాల వక్ఫ్ భూములు టీఆర్ఎస్ నేతలు, వారి అనుచరులైన నలుగురి కబ్జాలో ఉన్నాయని, వాటిని ప్లాట్లు చేసి అమ్ముతున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు.

మోకీలెరిగి బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

యథాతథంగా కొనసాగుతోంది. బిల్లుల్లో ఇంప్లాంట్స్ ధరలను తగ్గించి చూపిస్తున్నారు. కానీ, ఇతరత్రా చార్జీలతో వాయించేస్తున్నారు. గతంలో తక్కువ ధర వసూలు చేసిన అవే చార్జీలకు ఇప్పుడు అదనపు చార్జీలు వేస్తున్నారు. నిజానికి, మన దేశంలో ఏటా లక్షన్నర కీలు మార్పిడిలు జరుగుతున్నట్లు అంచనా. గ్రేటర్‌లో నెలకు 300 నుంచి 400 వరకు కీలు మార్పిడిలు జరుగుతున్నట్లు సమాచారం. మోకాలు కీలు మార్పిడిలో 20 రకాల విధానాలున్నాయి. వీటిలో ప్రధానంగా ఐదారు మాత్రమే ఎక్కువగా వినియోగిస్తున్నారు. వాటిలో కోబాల్ట్ క్రోమియం కృత్రిమ కీలు మార్పిడిదే 80 శాతం వాటా. ఈ విధానంలో ఇంప్లాంట్ ధర రూ.80 వేల నుంచి 1.80 లక్షల వరకూ ఉండేది. ఇతరాత్రా ఖర్చులు కలుపుకొని కీలు మార్పిడికి 2 నుంచి 3 లక్షల వరకూ ఖర్చయ్యేది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంప్లాంట్స్ ధరలను ఎన్‌పీపీఏ 65 శాతం తగ్గించింది. లక్షన్నర వరకూ వసూలు చేసే కోబాల్ట్ క్రోమియం ధరను 54,720 రూపాయలకు పరిమితం చేశారు. కేంద్రం నిర్ణయం తర్వాత ఒకటి రెండు రోజులపాటు కొన్ని ఆస్పత్రులో తగ్గించిన ధరలకే ఆపరేషన్లు చేశాయి. కానీ, ఆ తర్వాత కొత్త చార్జీల వడ్డనను షురూ చేశాయి.

వడ్డింపులు ఇలా..: మోకాలు కీలును మార్పించుకోవడానికి ఆస్పత్రికి వెళితే, ఇంప్లాంట్స్ చార్జీలతోపాటు మందులు, బోన్ సిమెంట్, పరికరాలు, మత్తు మందు, ఫిజియోథెరపీ, నర్సింగ్, ఐసీయూ, డాక్టర్ ఫీజు, రూం రెంట్ ఇలా.. అనేక చార్జీలను కలిపి ఒక రేట్‌ను ఫిక్స్ చేస్తారు. ఇప్పుడు ఇంప్లాంట్స్ ధర తగ్గడంతో ఆ తగ్గుదలను మిగిలిన సేవల ద్వారా వసూలు చేస్తున్నారు. కొన్ని ఆస్పత్రులు బోన్ సిమెంట్, ఐసీయూ, డాక్టర్ ఫీజు, అనస్థీషియా, మందుల్లో కలుపుతున్నట్లు సమాచారం. కీలు మార్పిడికి ఇంప్లాంట్‌ను ఫిక్స్ చేసే సమయంలో బోన్ సిమెంట్‌ను వినియోగిస్తారు. దీని ధర నిజానికి 5 నుంచి 10 వేలలోపే ఉంటుంది. కానీ, తమ ఇష్టానుసారం ధరను నిర్ణయిస్తున్నారు. ఖరీదైన మెడిసిన్ ఎక్కువ వాడినట్లు బిల్లింగ్ పెంచేస్తున్నారు. డాక్టర్, నర్సింగ్ చార్జీలను కూడా పెంచుతున్నట్లు సమాచారం. నిజానికి, ఇంప్లాంట్స్ ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆ భారం రోగినే భరించాడు. ఆస్పత్రులకు వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడు ఇంప్లాంట్స్ ధరలు తగ్గిన ప్రయోజనాన్ని రోగికి అందించినా ఆస్పత్రులకు వచ్చే నష్టం ఏమీ ఉండదు. ఒక్కో సర్జరీపైనా దాదాపు లక్ష వరకూ రోగికి లాభం చేకూరుతుంది. దానిని ఆస్పత్రులు అడ్డుకుంటున్నాయి. ఆ సొమ్మును తమ ఖజానాలో వేసుకుంటున్నాయి. కాగా ఇంప్లాంట్ల ధరలు తగ్గిన నాటి నుంచి ఆస్పత్రుల్లో బోర్డులు ఏర్పాటు చేయలేదు. మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సకు ఖర్చు తగ్గుతుందని భావించిన రోగులు స్టెంట్ల విషయంలో జరుగుతున్న మోసమే ఇక్కడా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్జీటీలో కాళేశ్వరంపై విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు29(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతులూ లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నారని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో దాఖలైన కేసును జస్టిస్ జావేద్ రహీమ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంక్ష తమ రాష్ట్రంలో మూడు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని మహారాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఫొటోలు, సాక్ష్యాధారాలు ఉన్నాయని తెలిపింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వ తరపు న్యాయవాది స్పందిస్తూ.. తాగునీటి అవసరాల కోసమే ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వారి అభ్యంతరాలను పరిశీలించేందుకు సమయం కావాలని కోరారు. దీనిపై స్పందించిన ధర్మాసనం విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.



ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు
యు ముంబా X హరియాణా
రాత్రి 8.గం

ఆస్ట్రేలియా X బంగ్లాదేశ్
రెండో టెస్ట్
నాలుగో రోజు
ఉ.9.30 నుంచి

వానొచ్చె.. కూత ఆగె..

- భారీ వర్షంతో ప్రొ కబడ్డీ మ్యాచ్‌లు రద్దు

ముంబై: ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లకు వర్షం అంతరాయం కలిగించింది. భారీ వర్షాలు ముంబైని ముంచెత్తడంతో నగరంలో మంగళవారం జరగాల్సిన రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. వర్షంతో రోడ్లన్నీ జలమయం కావడం, ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో జట్లు స్టేడియానికి రాలేకపోయాయి. దాంతో, షెడ్యూల్ ప్రకారం బెంగళూరు బుల్స్-యూపీ యోధా, యు ముంబా-గుజరాత్ మధ్య మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం లేకపోయింది. అయితే, ఈ మ్యాచ్‌లను తిరిగి నిర్వహించనున్నారు. అయితే, ఏ రోజు నిర్వహిస్తారో ప్రకటించాల్సి ఉంటుంది. కాగా, లీగ్ చరిత్రలో మ్యాచ్‌లు రద్దుకావడం ఇదే తొలిసారి కావడం విశేషం.


గౌరవ్‌కు పతకం ఖాయం

- వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సెమీస్‌కు


గౌరవ్ బిధూరి

హాంబర్గ్: వరల్డ్ చాంపియన్ షిప్స్‌లో యువ బాక్సర్ గౌరవ్ బిధూరి సెమీస్‌కు చేరి కనీసం కాంస్యం ఖాయం చేసుకున్నాడు. బాంటమ్ వెయిట్ (56 కిలోలు) కేటగిరిలో వైల్డ్‌కార్డ్ ఎంట్రీ గౌరవ్ బిధూరి.. ట్యునీసియా బాక్సర్ బీలెల్ మహమ్‌దిపై నెగ్గి సెమీస్ చేరుకున్నాడు. దీంతో వికాస్ క్రిషన్ తర్వాత ఆడిన తొలి వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లోనే పతకం ఖాయం చేసుకున్న రెండో ప్లేయర్‌గా నిలిచాడు. అయితే మెగా ఈవెంట్‌లో వికాస్, విజేందర్ సింగ్, శివ థాపాలు కాంస్యాలు మాత్రమే సాధించారు. ఇప్పుడు గౌరవ్ వారిని అధిగమించి పసిడి పంచ్ విసురుతాడో? లేదో? చూడాలి. కాగా, అమిత్ పంగల్ (49 కిలోలు), కవీందర్ బిస్త్ (56 కిలోలు) క్వార్టర్స్‌లోనే ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అమిత్.. ఒలింపిక్ చాంపియన్ హసన్‌బాక్ దుస్మతోవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో, కవీందర్.. ఇంక్యూ కిమ్ (కొరియా) ఓడారు. .

శ్రీలంక సెలెక్షన్ కమిటీ రాజీనామా


జయసూర్య

కొలంబో: భారత్‌తో టెస్ట్, వన్డే సిరీస్‌ల్లో శ్రీలంక ఘోర వైఫల్యం నేపథ్యంలో సనత్ జయసూర్య నేతృత్వంలోని లంక జాతీయ క్రికెట్ సెలెక్షన్ కమిటీ బృందం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. చీఫ్ సెలెక్టర్ జయసూర్యతో పాటు కమిటీ సభ్యులు రంజిత్ మదురసింఘే, రమేష్ కలువితరణ, అసంక గురుసిన్హా, ఎరిక్ ఉపషంత తమ పదవుల నుంచి తప్పుకున్నారని శ్రీలంక క్రీడామంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. భారత పర్యటన ముగిసే వరకు సెలెక్షన్ కమిటీని కొనసాగించనున్నట్టు సమాచారం.

ఆసీస్ లక్ష్యం 265


లియాన్ (6/82)

ఢాకా: బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా అనూహ్యంగా పుంజుకుంది. లియాన్ (6/82) విజృంభణతో కంగారూలు మ్యాచ్‌ను శాసించే స్థితిలో నిలిచారు. లియాన్ దెబ్బకు ఓవర్‌నైట్ స్కోరు 45/1తో మూడో రోజైన మంగళవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లా మరో 176 పరుగులు మాత్రమే జోడించి 221 వద్ద ఆలౌటైంది. తమీమ్ ఇక్బాల్ (78) టాప్ స్కోరర్. అనంతరం 265 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ ఆట చివరకు రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. విజయానికి కంగారూ లకు ఇంకా 156 పరుగులు అవసరం.. చేతిలో 8 వికెట్లు ఉన్నాయి. ప్రస్తుతం డేవిడ్ వార్నర్ (75 బ్యాటింగ్), స్టీవ్ స్మిత్ (25 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 260, ఆసీస్ 217 రన్స్ చేశాయి.


గంగుల ప్రసాద్ (ద్రోణాచార్య)


హకీమ్ (ధ్యాన్‌చంద్)


జ్యోతి సురేఖ (అర్జున)


సాకేత్ మైనేని (అర్జున)

అవార్డుల మహోత్సవం

న్యూఢిల్లీ: క్రీడా దినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా అవార్డుల ప్రదానోత్సవం కన్నుల పండువగా జరిగింది. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఆటగాళ్లు అవార్డులు అందుకున్నారు. తెలుగు తేజాలు సాకేత్ మైనేని, వెన్నం జ్యోతి సురేఖ అర్జున అవార్డులు అందుకోగా.. పారాలింపియన్ దేవేంద్ర జఝారియా, హాకీ స్టార్ సర్దార్ సింగ్ క్రీడా అత్యున్నత పురస్కారం రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులు స్వీకరించారు. పారాలింపిక్స్ జావెలిన్ త్రోలో రెండు స్వర్ణ పతకాలు సాధించిన జఝారియాతోపాటు భారత హాకీకి ఎనలేని సేవలు చేసిన సర్దార్ సింగ్‌ను క్రీడా అత్యున్నత పురస్కారం వరించింది.

సాకేత్, జ్యోతికి అర్జున

జాతీయ క్రీడా అవార్డుల్లో తెలుగు తేజాలకు సముచిత గౌరవం దక్కింది. టెన్నిస్‌లో సాధించిన విజయాలకు గానూ సాకేత్ మైనేనిను అర్జున వరించింది. విశాఖపట్టణానికి చెందిన సాకేత్ ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించాడు. ఆర్చరీలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన 21ఏళ్ల జ్యోతి సురేఖ కూడా అర్జున అవార్డు అందుకుంది. అలాగే ఏలూరుకు చెందిన బ్యాడ్మింటన్ కోచ్, గంగూలీ ప్రసాద్‌గా సుపరిచితుడైన జీఎస్ఎస్‌వీ ప్రసాద్ ద్రోణాచార్య (లైఫ్‌టైమ్) అవార్డు అందుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఫుట్‌బాల్ మాజీ ఆటగాడు సయ్యద్ షాహిద్ హకీమ్ ప్రతిష్ఠాత్మక ధ్యాన్‌చంద్ అవార్డును స్వీకరించాడు. క్రికెటర్ చటేశ్వర్ పుజారా ప్రస్తుతం కౌంటీల్లో బిజీగా ఉండడం వల్ల కార్యక్రమానికి హాజరుకాలేదు. ఖేల్ రత్న అవార్డు విజేతలు పతకంతోపాటు రూ. 7 లక్షల నగదు బహుమతి స్వీకరించగా.. అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీతలు ప్రతిమ, సర్టిఫికెట్‌తో పాటు రూ. 5 లక్షల నగదు బహుమతిగా అందుకున్నారు.

ఆంధ్రజ్యోతితో అవార్డు విజేతలు

ఆ టోర్నీల్లో పతకం సాధిస్తా!

చిన్న వయసులోనే అర్జున అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉంది. ఈ సంతోషాన్ని మాటల్లో చెప్పలేను. నా కెరీర్ ఎదుగుదలకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వరల్డ్ యూత్ పోటీల్లో కాంస్యం, ఆసియా చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం సాధించడం నా కెరీర్‌లో మధురమైన ఘట్టాలు. ఈ ఏడాది సీనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్స్, ఆసియన్ చాంపియన్‌షిప్స్ వంటి మెగా టోర్నీల్లో పాల్గొంటున్నా. ఈ టోర్నీల్లో వ్యక్తిగత పతకం సాధించాలనేది ప్రస్తుతం నా ముందున్న లక్ష్యం. *- జ్యోతి సురేఖ*

ఇదో గొప్ప గౌరవం

అర్జున అవార్డు అందుకోవడం గొప్ప అనుభూతినిచ్చింది. ఇదో గొప్ప గౌరవం. ఈ అవార్డు వెనక ఎన్నో ఏళ్ల కృషి దాగి ఉంది. నేను ఈ స్థాయికి చేరుకోవడంలో కోచ్‌లు, సన్నిహితుల సహకారం మరువలేనిది. ఆసియా క్రీడల్లో సానియా మీర్జాతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ స్వర్ణం, పురుషుల డబుల్స్‌లో రజతం సాధించడం నా కెరీర్‌లో అతిపెద్ద విజయాలు. డేవిస్ కప్‌లో ఆడడం కూడా గౌరవంగా భావిస్తాను. *- సాకేత్ మైనేని*

నా బాధ్యత పెరిగింది!

ఇన్నేళ్ల నా శ్రమకు తగిన ప్రతిఫలం దక్కింది. ఇన్నేళ్ల కోచింగ్ కెరీర్‌లో గోపీచంద్, అపర్ణ పొపట్, సనేవా థామస్ వంటి ఎందరో ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చా. పదేళ్లపాటు జాతీయ సీనియర్ టీమ్‌కు కోచ్‌గా పనిచేశా. గోపీచంద్‌తో నాకు చక్కని అనుబంధం ఉంది. మా మధ్య గురుశిష్యుల సంబంధం కాకుండా సోదర భావం ఉంటుంది. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. ప్రభుత్వ సహకారంతో తెలుగు రాష్ట్రాల్లో అకాడమీ ఏర్పాటు చేసి మరింత మంది బ్యాడ్మింటన్ ఆటగాళ్లను అందించాలనేది నా లక్ష్యం. *- గంగుల ప్రసాద్*

60 ఏళ్ల అనుబంధం

భారత హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ పేరిట ప్రదానం చేస్తున్న అవార్డుకు ఎంపికవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ప్లేయర్‌గా, రెఫరీగా, కోచ్‌గా, పరిపాలకుడిగా ఫుట్‌బాల్‌తో నాది ఆరు దశాబ్దాల అనుబంధం. రికార్డు స్థాయిలో 33 అంతర్జాతీయ మ్యాచ్‌లకు రెఫరీగా వ్యవహరించా. హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభివృద్ధికి మరింత కృషి చేయాలనేది నా సంకల్పం. అయితే అందుకు ప్రభుత్వ సహకారం కావాలి. *-సయ్యద్ షాహిద్ హకీమ్*

విండీస్ చారిత్రక విజయం

- రెండో టెస్ట్‌లో ఇంగ్లండ్‌పై గెలుపు


షై హోప్ (118 నాటౌట్)

లీడ్స్: షై హోప్ (118 నాటౌట్) అజేయ శతకంతోపాటు బ్రాత్‌వైట్ (95) పోరాడడంతో ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో పర్యాటక వెస్టిండీస్ చారిత్రక విజయాన్ని సాధించింది. 322 పరుగుల లక్ష్యఛేదనలో.. టాపార్డర్ బ్యాట్స్‌మెన్ రాణించడంతో విండీస్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మూడో టెస్ట్‌ల సిరీస్ 1-1తో సమం చేసింది. చివరి టెస్ట్ వచ్చే నెల 7 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. 5/0తో ఐదో రోజైన మంగళవారం ఆటను ఆరంభించిన విండీస్.. ఓవర్‌నైట్ బ్యాట్స్‌మన్ పావెల్ (23) వికెట్‌ను స్వల్ప స్కోరుకే కోల్పోయింది. వన్ డౌన్‌లో వచ్చిన కైల్ హోప్ పరుగులేమీ చేయకుండా రనౌట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో బ్రాత్‌వైట్‌కు జతకలసి షై హోప్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ కలసి మూడో వికెట్‌కు 144 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయడంతో విండీస్ కోలుకుంది. హోప్ తుది వరకు నిలిచి విండీస్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఇంగ్లండ్ 258, 490/8 డిక్లేర్డ్, వెస్టిండీస్ 427, 322/5.

షరపోవా గ్రాండ్ రీఎంట్రీ

- హలెప్, కొంటా ఇంటి ముఖం
- యూఎస్ ఓపెన్

న్యూయార్క్: రష్యా టెన్నిస్ స్టార్ మరియా షరపోవా.. గ్రాండ్‌స్లామ్ రీఎంట్రీని గ్రాండ్‌గా ఆరంభించింది. యూఎస్ ఓపెన్‌లో రెండో సీడ్ హలెప్‌కు షరపోవా షాకిచ్చింది. 15 నెలల డోపింగ్ నిషేధం తర్వాత వైల్డ్‌కార్డ్ ద్వారా మరియా తొలి గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగింది. మొదటి రౌండ్‌లో షరపోవా 6-4, 4-6, 6-3తో హలెప్ (రొమేనియా)పై నెగ్గింది. దీంతో హలెప్‌పై తన విజయాల రికార్డును 7-0తో మెరుగుపరచుకుంది. టాప్ సీడ్ కరోలినా ప్లిస్కోవా, 5వ సీడ్ వోజ్నియాకి, వీనస్ విలియమ్స్ కూడా రెండో రౌండ్‌కు చేరుకోగా.. 7వ సీడ్ కొంటా (బ్రిటన్) ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. చాలా గ్యాప్ తర్వాత కోర్టులోకి దిగినా.. మునుపటి ఆహార్యం, జోష్‌లోనే మరియా కనిపించింది. ఆమె షాట్ మేకింగ్ కూడా ఎంతో పరిణతి చెందింది. ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) 6-2, 6-1తో మగ్దా లిన్నెట్టి (పోలెండ్)పై, డెన్మార్క్ భామ కరోలిన్ వోజ్నియాకి 6-1, 7-5తో మహీల బుజర్‌నెస్కు (రొమేనియా)పై నెగ్గారు. కొంటా 6-4, 3-6, 4-6తో అలెగ్జాండ్రా క్రునిక్ (సెర్బియా) చేతిలో పరాజయం పాలైంది. వీనస్ విలియమ్స్ 6-3, 3-6, 6-2తో విక్టోరియా కుజ్మోవా (స్లోవేకియా)పై నెగ్గింది.

సిలిచ్ ముందంజ..

పురుషుల సింగిల్స్‌లో నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. జ్వెరెవ్ 7-6, 7-5, 6-4తో డారియన్ కింగ్ (బార్బడోస్)పై నెగ్గాడు. 5వ సీడ్ సిలిచ్ (క్రొయేషియా) 6-4, 6-3, 3-6, 6-3తో టెన్నీ శాండ్‌గ్రెన్ (అమెరికా)పై గెలిచాడు. 8వ సీడ్ సొంగా (ఫ్రాన్స్), 10వ సీడ్ ఇస్నర్ విజయాలు సాధించారు.


మరియా షరపోవా


సింధు- గోపి



ఏదీ సులువు కాదు..

- అంతర్జాతీయ స్థాయిలో పోటీ పెరిగింది: సింధు
- సింధు ఎన్నో స్వర్ణాలు సాధిస్తుంది-గోపీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): సైనా నెహ్వాల్, పీవీ సింధు భారత బ్యాడ్మింటన్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన షట్లర్లు. తాజాగా, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలిసారి రెండు పతకాలు అందించి ఘనకీర్తిని అందుకున్నారు. మెగా ఈవెంట్‌లో అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్లిన ఈ ఇద్దరూ ఫైనల్లో తలపడతారని ఊహించినా సైనా సెమీస్‌లోనే వైదొలగడంతో అభిమానుల ఆశ నెరవేరలేదు. భారత అభిమానులంతా కోరుకున్నట్టు తామిద్దరి మధ్యే ఫైనల్ జరగాలని తానూ ఆశించినట్టు సింధు తెలిపింది. ఈ సారి సాధ్యం కాకపోయినా భవిష్యత్‌లో ఏదో ఒకరోజు తామిద్దరం 'డ్రీమ్ ఫైనల్' ఆడతామని ఆశాభావం వ్యక్తం చేసింది. గ్లాస్గోలో జరిగిన ఈ మెగా ఈవెంట్‌లో రజతం నెగ్గి మంగళవారం నగరానికి తిరిగొచ్చిన సింధు.. గోపీచంద్ అకాడమీలో కోచ్ గోపీతో కలిసి విలేకరులతో మాట్లాడింది. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గడమే లక్ష్యంగా కఠోరంగా శ్రమిం చానని సింధు తెలిపింది. ఫైనల్లో ఓటమితో కొంత నిరాశ చెందినా... తర్వాతి రోజు నుంచి మామూలుగా మారిపోయానని చెప్పింది. అంతర్జాతీయ స్థాయిలో ఇప్పుడు పోటీ ఎక్కువైందని సింధు అభిప్రాయపడింది. అందుకు వరల్డ్ చాంపియన్‌షిప్ మంచి ఉదాహరణ అన్నది. 'మహిళలు, పురుషులు సింగిల్స్ అయినా.. డబుల్స్ అయినా.. ఈ రోజుల్లో సుదీర్ఘ ర్యాలీలు నడుస్తున్నాయి. క్రీడాకారులంతా తీవ్రంగా కష్టపడుతున్నారు. ఎవ్వరూ సులభంగా పాయింట్ అందుకోవడం లేదు. ప్రతీ పాయింట్ కోసం శ్రమించాల్సి వస్తోంది. దాన్ని బట్టి ఈ రోజుల్లో ఏదీ అంత సులభం కాబోద'ని వివరించింది. ఇక, క్రికెట్‌ను అమితంగా ఆరాధించే దేశం ఇప్పుడు బ్యాడ్మింటన్‌ను అక్కున చేర్చుకోవడం, అందులో తానూ భాగస్వామి అవడం గొప్పగా అనిపిస్తోందని సింధు పేర్కొన్నది. 'ఒక ఆటగా బ్యాడ్మింటన్ ఎంతో వృద్ధి చెందింది. అర్ధరాత్రి అయినా అంతా మా మ్యాచ్‌లను చూస్తున్నారు. ప్రధాని నుంచి బాలీవుడ్ స్టార్ల వరకూ అందరూ సోషల్ మీడియాలో అభినందనలు తెలుపుతున్నార'ని చెప్పింది. క్రికెట్‌లో సచిన్.. బ్యాడ్మింటన్ లో సింధు అన్న పోలికలపై తెలుగు షట్లర్ స్పందించింది. 'సచిన్ ఒక దిగ్గజం. ఆయనతో నన్ను పోల్చకండి. క్రికెట్‌తో పోల్చితే బ్యాడ్మింటన్ పూర్తి ప్రత్యేకం. రియో తర్వాత ఆటపై అందరి దృక్పథం మారింది. దాన్ని ఆదరిస్తున్నందుకు మాత్రం ఎంతో సంతోషపడుతున్నాన'ని చెప్పింది. ఇక, ఇటీవల కాలంలో క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి అద్భుత సహకారం లభిస్తోందని చెప్పింది. 'గతేడాది రియో తర్వాత ప్రధాని మోదీని కలిశా. అప్పుడు ఇలానే అత్యుత్తమ స్థాయిలో రాణించేందుకు ఏం కావాలో చెప్పాలని ఆయన నన్ను వ్యక్తిగతంగా అడగడం నాకు గుర్తుంది. మాకందరికీ ఇప్పుడు అలాంటి భరోసా లభిస్తోంద'ని చెప్పింది.

నేను చూసిన గొప్ప మ్యాచ్‌ల్లో ఒకటి : గోపీచంద్

సింధు, ఒకుహరా మధ్య ఫైనల్ పోరు తాను చూసిన గొప్ప మ్యాచ్‌ల్లో ఒకటని కోచ్ గోపీచంద్ కొనియాడాడు. 'ఇది చాలా కఠినమైన మ్యాచ్. ఇద్దరూ బాగా ఆడారు. సింధు పోరాడిన విధానం పట్ల గర్వంగా ఉన్నా. 22 ఏళ్ల వయసుకే సింధు ఒలింపిక్స్, వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో నాలుగు పతకాలు నెగ్గడం గొప్ప విషయం. ఇప్పుడు రజతం గెలిచిన సింధు భవిష్యత్‌లో కచ్చితంగా స్వర్ణం నెగ్గుతుంది. కెరీర్ చివర్లో ఆమె ఖాతాలో ఎన్నో స్వర్ణాలు ఉంటాయని భావిస్తున్నాన'ని తెలిపాడు. ఇక, వరల్డ్ చాంపియన్‌షిప్‌లో రెండు పతకాలతో జాతీయ క్రీడా దినోత్సవం (మంగళవారం) జరుపుకోవడానికి మించినది మరొకటి లేదన్నాడు. ప్రధాని మోదీ, దేశ అత్యున్నత స్థాయి వ్యక్తుల నుంచి లభించిన ప్రోత్సాహం వల్లే క్రీడల్లో మెరుగుదల కనిపిస్తోందని చెప్పాడు. గత రెండు మూడు నెలల్లో మోదీ పలుమార్లు క్రీడల గురించి మాట్లాడారన్నాడు.

పాఠాలు నేర్పండి

• 'డోక్లాం'పై భారత్‌కు చైనా సైన్యాధికారి సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 29: డోక్లాం వివాదం నుంచి భారత్ పాఠాలు నేర్చాలని చైనా సైన్యానికి చెందిన సీనియర్ అధికారి వు క్వియాన్ వ్యాఖ్యానించారు. "చైనా-భారత్ మధ్య జరిగిన డోక్లాం ఘర్షణ నేపథ్యంలో మా భూభాగాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంలో మా సైన్యం ఎల్లప్పుడూ అప్రమత్తతతో ఉంటుంది. ఈ ఘర్షణ నుంచి భారత్ పాఠాలు నేర్చుకోవాలి. ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందాలకు, అంతర్జాతీయ చట్టాల ప్రాథమిక నిబంధనలకు కట్టుబడి ఉండాలి. సరిహద్దుల్లో శాంతి స్థిరత్వాలను కాపాడేందుకు చైనాతో కలిసి పనిచేయాలి. తద్వారా ఇరుదేశాల సైన్యం అభివృద్ధి ఆరోగ్యకరంగా సాగేలా ప్రోత్సాహించినవుతుంది" అన్నారు. డోక్లాంలో రోడ్డు నిర్మాణంపై మంగళవారం చైనా విదేశాంగ ప్రతినిధి హు చున్యింగ్ మాట్లాడారు. "సరిహద్దులను కాపాడుకోవడానికి, జీవించే పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి డోక్లాంలో రోడ్డు నిర్మాణానికి చైనా సిద్ధమైంది. అక్కడి వాతావరణం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్డు నిర్మాణం సహా తదుపరి ప్రణాళికలు రచిస్తాం" అని ఆమె వివరించారు. ఈ వివాదం ముగియడానికి కారణం చైనాలో జరుగనున్న బ్రిక్స్ సదస్సేనా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు.. "ఒక పెద్ద దేశంగా చైనా తన నిజాయతీని ప్రదర్శించింది" అని బదులిచ్చారు. కాగా.. 73 రోజులపాటు సాగిన డోక్లాం ప్రతిష్ఠంభన ముగియడంపై భూటాన్ హర్షం వ్యక్తం చేసింది.

చైనా గోల.. భారత నిశ్శబ్దం: నేవీ చీఫ్

డోక్లాం ప్రతిష్టంభన నేపథ్యంలో మీడియా ద్వారా చైనా తీవ్ర వ్యాఖ్యలతో గోల చేసిందని.. భారత్ మాత్రం నిశ్శబ్దంగా వ్యవహరించిందని, ఆ వైఖరి పనిచేసిందని నేవీ చీఫ్ సునీల్ లాంబా అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన 'సోషల్ మీడియా అండ్ ద ఆర్మ్‌డ్ ఫోర్సెస్' కార్యక్రమంలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

డోక్లాంపై డేగ కన్ను!

• దూరం నుంచే భారత్ నిఘా.. 'డ్రాగన్' కదిలితే మళ్లీ ముందుకే!



న్యూఢిల్లీ, ఆగస్టు 29: డోక్లాంలో ప్రతిష్ఠంభన వీడినప్పటికీ... చైనా సైన్యం కదలికలపై కన్నేసి ఉంచాలని భారత్ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా సిక్కింలో సరిహద్దుల్లోని డోక్లాం పోస్టు వద్ద భారత జవాన్లు కాపలా కాస్తున్నారు. చైనా సైన్యం కదలికలపై డేగ కన్ను వేసేందుకు అనువుగా ఎత్తైన ప్రాంతంలో కాపలా కాస్తున్నారు. "సిక్కిం-భూటాన్-టిబెట్ ట్రైజంక్షన్‌లో.. డోక్లాంకు 500మీటర్ల దూరంలోనే మనసైన్యం నిఘా ఉంచింది. అటువైపు నుంచి ఎలాంటి కదలికలు కనిపించినా వెంటనే రంగంలోకి దిగుతుంది. డోక్లాంలో యథాతథ స్థితి కాపాడటమే మన లక్ష్యం" అని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. డోక్లాం వివాదాన్ని దౌత్యపరంగా పరిష్కరించుకోవడంపై గతంలో చైనా, అమెరికాలో భారత రాయబారిగా పనిచేసిన నిరుపమారావు స్వాగతించారు. ప్రస్తుతం ఆమె అమెరికాలోని ప్రతిష్ఠాత్మక విల్సన్ సెంటర్‌లో పబ్లిక్ పాలసీ ఫెలోగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు, ప్రధాని మోదీ చైనా పర్యటన ఖరారైంది. వచ్చే నెల 3 నుంచి 5వరకు చైనాలోని జియామెన్‌లో జరిగే బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొంటారు. మోదీ చైనా పర్యటన సుగమం చేసేందుకే డోక్లాంపై చైనా వెనక్కి తగ్గినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. "చైనా అధ్యక్షుడి ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఫుజియాన్ ప్రావిన్స్‌లోని జియామెన్‌ను సందర్శిస్తారు. అక్కడ సెప్టెంబరు 3 నుంచి 5వరకు జరిగే బ్రిక్స్ 9వ సదస్సుకు హాజరవుతారు" అని మంగళవారం భారత విదేశీ మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ముగిసిన అనంతరం ప్రధాని మయన్మార్‌కు వెళతారు. ఆ దేశ అధ్యక్షుడు యు హితిన్‌క్యాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

ఉత్తర కొరియా క్షిపణి గర్జన

• జపాన్ భూభాగం మీదుగా ప్రయోగం

సియోల్, ఆగస్టు 29: క్షిపణి పరీక్షలకు 'కాస్త విరామం' ఇచ్చిన ఉత్తర కొరియా మరోమారు రెచ్చిపోయింది. ఈసారి ఏకంగా జపాన్ భూభాగం మీదుగా క్షిపణిని ప్రయోగించింది. ఈ బాలిస్టిక్ క్షిపణి ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలోని లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. తమ దేశ సమీపంలో అమెరికా-దక్షిణ కొరియా యుద్ధనౌకా విన్యాసాలు నిర్వహించడంపై గుర్రుగా ఉన్న ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జోంగ్-ఉన్.. మంగళవారం ఈ క్షిపణి పరీక్ష ద్వారా తన హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్షిపణి 550 కిలోమీటర్ల ఎత్తుకు ఎగసి.. 2700 కిలోమీటర్లు ప్రయాణించింది.. జపాన్ దీవి హొకైయిడో మీదుగా దూసుకెళ్లినట్లు దక్షిణ కొరియా ధ్రువీకరించింది. గతంలో ఉత్తర కొరియా క్షిపణులేవీ ఇంత సుదూర లక్ష్యాలను ఛేదించలేదు. అలాగే.. జపాన్ భూభాగం మీదుగా క్షిపణిని ప్రయోగించడం కూడా ఇదే మొదటిసారి. దీంతో జపాన్‌లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. జపాన్ ప్రధాని షింజో అబే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్లో మాట్లాడారు. కిమ్‌ను దారిలోకి తెచ్చేందుకు మరింత ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అంగీకరించారు, తమకు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారని అబే తెలిపారు. ఉత్తర కొరియా వైఖరిని ట్రంప్ కూడా తీవ్రంగా పరిగణించారన్నారు. తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతామండలిని సమావేశపరచాలని అభిప్రాయపడ్డారు. జపాన్ భూభాగం మీదుగా జరిగిన ఈ క్షిపణి పరీక్ష నేపథ్యంలో అమెరికాకు చెందిన పసిఫిక్ కమాండ్ కూడా అప్రమత్తమైంది. ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష ఉద్రిక్తతలను పెంచేలా ఉందంటూ రష్యా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.



కిమ్‌కు మూడో బిడ్డ..

కాగా.. కిమ్ మూడో బిడ్డకు తండ్రి అయ్యారు. గత కొన్నినెలలుగా ఆయన భార్య రి సోల్-యు ప్రజలకు కనిపించడం లేదు. దీంతో ఆమె మళ్లీ గర్భవతి అని అంతా భావించారు. గత ఫిబ్రవరిలోనే మూడో బిడ్డకు జన్మనిచ్చినట్లు దక్షిణ కొరియా యోన్‌హాప్ వార్తాసంస్థ మంగళవారం వెల్లడించింది. వీరిద్దరికీ 2009లో పెళ్లయింది. 2010లో తొలి బిడ్డ పుట్టాడు. రెండోసారి ఆడపిల్ల. 2013లో జన్మించింది. అమెరికా బేస్‌బాల్ చాంపియన్ డెన్నిస్ రాడ్‌మన్ ఆ ఏడాది ఉత్తరకొరియాలో పర్యటించారు. ఆ సందర్భంగా ఆ పాపయు-అయ్‌ను తాను ఎత్తుకున్నట్లు కూడా తెలిపారు.

టెక్సాస్‌లో హరికేన్ విలయం

• వరదల ధాటికి 9 మంది మృతి

హ్యూస్టన్, ఆగస్టు 29: అమెరికాలోని టెక్సాస్‌ను హరికేన్ హార్వే వరదలతో ముంచేస్తోంది. ఈ హరికేన్ ధాటికి మంగళవారం నాటికి 9మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న సుమారు 30 వేల మందిని పడవల్లో క్యాంపులను తరలిస్తున్నారు. దాదాపు లక్ష మందికిపైగా భారత అమెరికన్లు హ్యూస్టన్‌లో నివసిస్తున్నారు. కొన్ని చోట్ల జనాలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. టెక్సాస్‌లోని ఏ&ఎం వర్సిటీలో వరదలో కొట్టుకుపోతున్న నిఖిల్ భాటియా, షాలినీ అనే ఇద్దరు భారత విద్యార్థులను రక్షించి సెయింట్ జోసెఫ్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. కాగా, వర్సిటీలో ఉన్న 200 మంది భారత విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని అధికారులు తెలిపారు. మరోవైపు టెక్సాస్‌లో ఇంకా 60 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకావం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది.



అమెరికాతో
పాక్ కటీఫ్

• పర్యటనలు, చర్చలకు గుడ్‌బై..
• ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్ర నిరసన

ఇస్లామాబాద్, ఆగస్టు29: అమెరికాతో సంబంధాలు తెంచుకోవాలని పాకిస్థాన్ నిర్ణయించుకుంది. ఇక ఆ దేశంలో అధికారిక పర్యటనలు జరపరాదని, చర్చలనూ నిలిపి వేయాలని తీర్మానించింది. "ఉగ్రవాదులకు పాకిస్థాన్ స్వర్గధామంగా మారింది. టెర్రరిస్టులకు సహకరించడం మానుకోవాల్సిందే" అన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ విదేశాంగ మంత్రి ఖవాజా అసిఫ్ చట్టసభలో ప్రకటించారు. అమెరికా విదేశాంగ మంత్రి (దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలు) అలిస్‌వెల్స్ మంగళవారం పాక్‌కు రావాల్సి ఉంది. అలాగే.. పాక్ విదేశాంగ మంత్రి కూడా గత వారం అమెరికా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ రెండు పర్యటనలూ రద్దయ్యాయి. తాము ఉగ్రవాదులకు సహకరిస్తున్నామంటూ అఫ్ఘానిస్థాన్‌లో భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా పావులు కదుపుతోందన్న ఆరోపణలను అమెరికా ఖండించడంతో పాక్ ఇరకాటంలో పడింది. అమెరికాతో క్షీణిస్తున్న సంబంధాలపై చర్చించేందుకు సోమవారం సెనేట్ సమావేశమైందని 'డాన్' పత్రిక వెల్లడించింది.



మళ్లీ రైలు ప్రమాదం

• విరిగిన కొండచరియలు.. పట్టాలు తప్పిన దురంతో
• డ్రైవర్ చాకచక్యం.. తప్పిన పెను ప్రమాదం

థానే, ఆగస్టు 29: మరో రైలు ప్రమాదం జరిగింది. కొండచరియలు విరిగిపట్టాలపై పడటంతో నాగ్‌పూర్-ముంబై దురంతో ఎక్స్‌ప్రెస్ మంగళవారం పట్టాలు తప్పింది. మహారాష్ట్రలోని థానే జిల్లా వాసింద్-అసన్‌గావ్ స్టేషన్ల మధ్య గల కసారాఘాట్ ప్రాంతంలో ఉదయం 6:36 నిమిషాలకు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇంజన్‌తో పాటు తొమ్మిది బోగీలు చెల్లాచెదురయ్యాయి. అదృష్టవశాత్తు ప్రయాణికుల్లో ఎవరూగాయపడలేదు. పట్టాలపై కొండచరియలు పడివుండటాన్ని పసిగట్టిన రైలు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేయడంతో పెను ప్రమాదం తప్పిందని రైల్వే అధికారులు తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయన్నారు. రైల్వే అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గత రెండు వారాల్లో ఇది మూడో రైలు ప్రమాద ఘటన కావడం గమనార్హం.

కాంగ్రెస్ కూటమిలో చేరం

సమస్యలపై కలిసి పోరాడతాం.. శరద్ యాదవ్ సభలో పాల్గొంటాం: ఏచూరి

న్యూఢిల్లీ/కోల్‌కతా/హైదరాబాద్, ఆగస్టు29: కాంగ్రెస్‌తో కూడిన ఎన్నికల కూటమిలో సీపీఎం చేరబోదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. దేశంలో మిశ్రమ సంస్కృతిని కాపాడాలంటూ జేడీయూ అసమ్మతి నేత శరద్‌యాదవ్ చేపట్టిన ప్రచారంలో మాత్రం పాలుపంచుకుంటామన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఇటీవల పట్నాలో నిర్వహించిన మహా కూటమి సభకు దూరంగా ఉన్న సీపీఎం.. బుధవారం ఇండోర్‌లో జరిగే శరద్ యాదవ్ సభలో పాల్గొనాలని నిర్ణయించింది. దీనిపై ఏచూరి మాట్లాడుతూ.. మిశ్రమ సంస్కృతిని కాపాడాలన్నది చాలా పెద్ద అంశమని, ఎన్నికల కూటమితో దానికి సంబంధం లేదన్నారు. మరోవైపు బెంగాల్‌లో అధికార టీఎంసీ, బీజేపీలు పోటా పోటీగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయని ఏచూరి కోల్‌కతాలో ఆరోపించారు. వ్యాన్‌లో గోవులను తరలిస్తున్నారన్న కారణంతో జల్పైగురి జిల్లాలో ఇద్దరు ముస్లింలను చిత్రవధకు గురిచేసి చంపిన సంఘటనపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ ముస్లింలను బుజ్జగిస్తుండగా, బీజేపీ అధిక సంఖ్యాకులను మతం పేరుతో రెచ్చగొడుతోందని ఆరోపించారు. అక్టోబరు 1న మొహర్రం రోజు దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేయరాదని తృణమూల్ సర్కారు ఆదేశించడాన్ని తప్పుబట్టారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహణకు వ్యతిరేకమని సీపీఎం నేత బృందా కారత్ అన్నారు.



సంత్ రామ్‌పాల్ నిర్దోషి

• ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యాల్లేవ్
• క్రిమినల్ కేసుల్లో హిస్సార్ కోర్టు తీర్పు

హిస్సార్, ఆగస్టు 29: వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు సంత్ రామ్‌పాల్‌కు ఊరట లభించింది. ఆయనపై నమోదైన రెండు క్రిమినల్ కేసుల్లో ఆధారాలు లేవంటూ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసుల నుంచి రామ్‌పాల్ అనుచరులకూ విముక్తి కల్పించింది. ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు దాడి చేశారని, నిబంధనలకు విరుద్ధంగా సమావేశమై ఘర్షణలకు కారకులయ్యారని రామ్‌పాల్, అతడి అనుచరులపై 2014 నవంబరు 17, 18 తేదీల్లో 2 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సంత్‌లోక్ ఆశ్రమంలో ఉన్న రామ్‌పాల్‌ను పోలీసులు అరెస్టు చేస్తుండగా అతడి అనుచరులు అడ్డుకోవడంతో చోటు చేసుకున్న ఉద్రిక్తత హింసాత్మకంగా మారి ఐదుగురు చనిపోయారు. మంగళవారం ఆ కేసును హిస్సార్‌లోని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు విచారించింది. అయితే, ఇతర అభియోగాలతో ఆయన ఇంకా జైల్లోనే ఉంటారు. ఐటీఐ డిప్లొమా చేసిన రామ్‌పాల్ హరియాణా నీటిపారుదల శాఖలో పని చేశారు. బాబా రామ్‌దేవానంద్ బోధనలకు ఆకర్షితుడై ఆధ్యాత్మికతవైపు అడుగులేశారు.



ఢిల్లీలో మరో బాబా అరెస్టు

• ఉద్యోగాలిప్పిస్తానంటూ డబ్బులు వసూలు
• రూ.30 లక్షలు వసూలు చేసిన ఇచ్ఛాదారీ బాబా

న్యూఢిల్లీ, ఆగస్టు 29: రాక్ స్టార్ బాబా అయిపోయాడు. ఇప్పుడు ఇచ్ఛాదారీ బాబా! దేశ రాజధాని ఢిల్లీలో పెద్దఎత్తున సెక్స్ రాకెట్‌ను నిర్వహిస్తున్న మరో బాబాను ఢిల్లీలో పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఆయన పేరు శివ మూర్తి ద్వివేది అలియాస్ సంత్ స్వామి బ్రహ్మానందజీ మహరాజ్ చిత్రకూట్ వేల్. ఆయన అనుచరులు ఆయనను ముద్దుగా 'ఇచ్ఛాదారీ బాబా' అని పిలుచుకుంటారు. గత మూడు దశాబ్దాలుగా ఆయన ఢిల్లీలో భక్తులను 'అనుగ్రహిస్తున్నాడు'. అయితే, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ కొందరు మహిళల నుంచి రూ.30 లక్షలు తీసుకుని మోసం చేసిన కేసులో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అలాగే, ఈశాన్య ఢిల్లీలోని పీవీఆర్ సినిమా సమీపంలో సెక్స్ రాకెట్ నడుపుతున్నారన్న ఆరోపణలపై 2010లో కూడా ఆయనను ఓసారి అరెస్టు చేశారు. ఆరుగురు మహిళలను కూడా అప్పట్లో అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మానవ రవాణాతోపాటు మనీ లాండరింగ్ చట్టంపైనా ఆయనపై కేసు నమోదు చేశారు. యూపీలోని చిత్రకూట్ జిల్లాకు చెందిన ఆయన ఉద్యోగం కోసం ఢిల్లీకి వచ్చారు. ఇప్పటి వరకూ ఆయనపై మూడు కేసులు నమోదయ్యాయి.



ఇన్నాళ్లకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

భయపడడం లేదు. 2009లో గుర్మీత్‌కు వ్యతిరేకంగా నేను సాక్ష్యం ఇచ్చినప్పుడు ఆయన కూడా కోర్టు హాల్లోనే ఉన్నారు. నేను అప్పుడూ భయపడలేదు. ఇప్పుడూ భయపడడం లేదు" అన్నారు. డేరా సచ్చా సౌదాలోని ఓ కాలేజీలో చదువుతున్నప్పుడు గుర్మీత్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడన్నారు. "డేరాలోని గుఫా (గుహ)లో గుర్మీత్ సింగ్ ఉండేవాడు. దానిఎంట్రన్స్‌లో బాలికలనే కాపలాగా ఉంచేవారు. నన్ను కూడా అక్కడే నియమించారు. కొంత మంది బాలికలు గుఫాలోకి వెళ్లి ఏడుస్తూ బయటకొచ్చే వాళ్లు. కొన్నాళ్లకు గుర్మీత్ కళ్లు నాపై పడ్డాయి. నాపైనా అత్యాచారం చేశాడు. నా తల్లిదండ్రులు అతనికి పరమ భక్తులు. వాళ్లు కూడా డేరాలోనే ఉండేవాళ్లు. నాపై అత్యాచారం చేస్తున్న విషయాన్ని వారికి చెప్పాను. గుర్మీత్ శక్తి సామర్థ్యాలు వారికి తెలుసు. దాంతో నన్ను మా ఊరికి పంపేశారు. 2001లో మా కుటుంబమంతా డేరా నుంచి బయటకు వచ్చేసింది. 15 ఏళ్లుగా మమ్మల్ని ఎన్నోసార్లు బెదిరించారు. చంపేస్తామన్నారు. అప్పటి నుంచీ మేం నరకం అనుభవిస్తూనే ఉన్నాం" అన్నారు. లెక్కలేనంత మంది బాలికలపై గుర్మీత్ సింగ్ అత్యాచారం చేశాడని తెలిపారు. పరువు పోతుందన్న భయంతో వారంతా మౌనంగా ఉన్నారని వివరించారు. ఆకాశ రామన్న లేఖతో సీబీఐ విచారణ మొదలుపెట్టిన తర్వాత తాను సాక్ష్యం ఇచ్చానన్నారు. తన సోదరుడిని కూడా కాల్చి చంపేశారని వెల్లడించారు. "అప్పటి ప్రధాని వాజపేయికి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆకాశ రామన్న లేఖను మా సోదరుడే పంపించాడని రాం రహీమ్ సింగ్ అనుమానించాడు. ఆ లేఖ కారణంగానే కేసు నమోదైంది. నాపై అత్యాచారం, నా కుటుంబంపై వేధింపులన్నీ అతనికి తెలుసు. అందుకే గుర్మీత్ గూండాలు 2002లో అతడిని హత్య చేశారు" అన్నారు. శక్తిమంతమైన డేరా బాబాపై 15 ఏళ్లు పట్టువిడకుండా పోరాటం చేశామని, ఇప్పటికి న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. తన సోదరుడితోపాటు సిర్సాకు చెందిన విలేకరి రామచందర్ ఛత్రపతిని హత్య చేసిన కేసులో కూడా అతనికి కఠిన శిక్ష పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డేరా చీఫ్‌కు గరిష్ఠ జైలుశిక్ష పడడం తమకు సంతోషం కలిగించిందని బాధితురాలి భర్త వ్యాఖ్యానించారు.

కదిలించిన అన్న హత్య

నిజానికి ఈమెపై గుర్మీత్ బాబా అత్యాచారం జరిపింది 1999లో. ఆ ఏడాది జూలైలో ఆమె డేరాలోకి సాధ్విగా ప్రవేశించగా.. ఆగస్టు 28 రాత్రి బాబా ఆమెను రేప్ చేశాడు. కానీ, ఆమె సాక్ష్యం చెప్పడానికి ముందుకొచ్చింది మాత్రం 2002లో. తనకు జరిగిన పరాభవంపై అప్పటి దాకా మౌనంగా ఉన్న ఆమె.. తర్వాత అంత ధైర్యంగా నిలబడటానికి కారణం ఆమె సోదరుడు హత్యకు గురి కావడమే. ఆ హత్య చేయించింది గుర్మీత్ బాబానే అనే ఆగ్రహంతో ఆమె అన్నిటికీ తెగించి చివరి కంటా నిలబడింది. ఆమెను 'డేరా సచ్చా సౌదా'లోకి తీసుకెళ్లింది ఆమె సోదరుడే. అతడి పేరు రంజిత్ సింగ్. కానీ అక్కడ సాధ్విగా ఉన్న తన చెల్లెలు బాబా కామదాహానికి బలైందన్న విషయం తెలియగానే అతడు ఆమెను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లిపోయాడు. కానీ, అజ్ఞాత లేఖ రాసింది ఆమె సోదరుడేనని అపోహ పడ్డ గుర్మీత్ అతణ్ని 2002 జూలై 10న చంపించాడు. బాబా డ్రైవర్ ఖట్టా సింగ్ ఈ విషయాన్ని 2006లో ఇండియా టీవీ చేసిన ఒక స్టింగ్ ఆపరేషన్‌లో తెలిపాడు. "తన చెల్లెలిని బాబా రేప్ చేసిన విషయం తెలుసుకున్న రంజిత్ డేరాకు రావడం బాగా తగ్గించేశాడు. మరోవైపు.. అజ్ఞాత లేఖపై విచారణ జరపాల్సిందిగా హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీంతో బాబా అతణ్ని ప్రలోభ పెట్టేందుకు కొందరు మనుషుల్ని పంపాడు. అక్కడితో ఆ సమస్య ముగిసిపోతుందని భావించాడు. కానీ, అలా జరగకపోవడంతో బాబా భయపడ్డాడు. రంజిత్ తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తాడని.. అతణ్ని చంపేసి వారిని భయపెడదామనే నిర్ణయానికి వచ్చాడు" అని ఖట్టా సింగ్ ఆ శూల శోధనలో వివరించాడు. ఆ హత్యకేసుకు సంబంధించి కూడా సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఆ కేసు విచారణ సెప్టెంబరు 16 నుంచి కోర్టులో ప్రారంభం కానుంది.

18 మంది బాలికలను కాపాడిన పోలీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: రేపిస్టు బాబా గుర్మీత్ సింగ్ ఆశ్రమంలో బందీలుగా ఉన్న 18 మంది బాలికలను పోలీసులు సోమవారం రక్షించారు. వారిని వైద్య పరీక్షలకు పంపారు. గుర్మీత్‌కు జైలుశిక్ష పడిన తర్వాత పోలీసులు డేరా ప్రధాన కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అతని ఆశ్రమంలో ఓ సినిమా హాలుతో పాటు రెండు సినిమా సెట్లను కూడా గుర్తించారు. కాగా, రెండు రోజులపాటు ఉద్రిక్తత మధ్య గడిపిన సిర్సా.. హరియాణా కుదుటపడ్డాయి.

తండ్రి, భర్త అండగా పోరాటం

గుర్మీత్ బాబాపై పోరాటంలో బాధిత మహిళకు ఆమె కుటుంబం మొత్తం అండగా నిలిచిందని వారి బంధువు ఒకరు తెలిపారు. వారిది వ్యవసాయదారుల కుటుంబం కావడంతో.. 2005లో ఆమెను ఒక రైతుకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆమెకు జరిగిన అవమానం గురించి ఆమె భర్తకు కూడా తెలుసు. గుర్మీత్‌బాబాపై పోరాటంలో ఆమె తండ్రితో పాటు భర్త కూడా ఆమెకు మద్దతుగా నిలిచారు. "ఆమె తండ్రి కిందటి సంవత్సరమే చనిపోయారు. కానీ, కేసు విచారణ మొత్తం ఆయన తన కుమార్తెకు అండగా నిలిచారు. 2009లో వాంగ్మూలం ఇచ్చేటప్పుడు ఒక్కసారి మాత్రమే ఆమె కోర్టుకు వెళ్లింది. అంతకు ముందు, ఆ తర్వాత.. మొత్తం కేసు నడిచినంత కాలం ఆమె తరఫున ఆమె తండ్రే కోర్టుకు వెళ్లేవారు. అలా వెళ్లినప్పుడల్లా ఆయన్ను భయపెట్టేవారు" అని బాధిత మహిళ బంధువు వివరించారు. తండ్రిని, సోదరుణ్ని కోల్పోయిన బాధితురాలు.. సోమవారం నాడు గుర్మీత్‌కు ఎంత శిక్ష పడనుందో తెలుసుకునేందుకు టీవీకి అతుక్కుపోయినట్టు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె తన ఇద్దరు పిల్లలు, భర్తతో జీవితం గడుపుతున్నారని.. సోదరుడి హత్యకేసులో సైతం గుర్మీత్‌కు శిక్ష పడే రోజు కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు.

సీబీఐకి స్వేచ్ఛనిచ్చిన
మన్మోహన్

• గుర్మీత్ కేసులో రాజకీయ ఒత్తిళ్లను పక్కనబెట్టి పూర్తి అధికారాలు



బెంగళూరు, ఆగస్టు 29: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రాం రహీం సింగ్‌ను కటకటాల్లోకి పంపడంలో సీబీఐదే కీలక పాత్ర! డేరా 'గుఫా'లో ఇద్దరు సాధ్వీలపై గుర్మీత్ అత్యాచారం చేసినట్టుగా ఆరోపణలు ఎదుర్కొంది మొదలు.. ఆయనపై చార్జ్‌షీట్ దాఖలై కేసులో సీబీఐ పురోగతి సాధించేలా చేయడంలో 'ఓ కీలక వ్యక్తి' ప్రధాన పాత్ర పోషించారు. ఆయనే అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్. ఈ విషయాన్ని అప్పట్లో సీబీఐలో డీఐజీ స్థాయి అధికారిగా పనిచేసిన ఎమ్.నారాయణన్ స్వయంగా వెల్లడించారు. గుర్మీత్ కేసు విచారణలో ఒత్తిళ్లకు లొంగకుండా ముందుకు వెళ్లేందుకు సీబీఐకి అప్పటి ప్రధాని మన్మోహన్ పూర్తి స్వేచ్ఛనిచ్చారని, తనపై వచ్చిన రాజకీయ ఒత్తిళ్లను సైతం పక్కనబెట్టారని చెప్పారు.

భోజనం మానేసి..
నీళ్లు తాగి..

రోహ్‌తక్, ఆగస్టు 29: అత్యాచారం కేసులో ఇరవయ్యేళ్ల జైలు శిక్ష పడిన రేపిస్టు బాబా గుర్మీత్ ఆవేదనతో సోమవారం రాత్రి జైల్లో భోజనం చేయలేదు. కేవలం నీళ్లు తాగి సరిపెట్టుకున్నాడు. కానీ, మంగళవారం ఉదయాన్నే పాలు తాగాడని జైలు అధికారి ఒకరు తెలిపారు. అంతేనా, ఎవరితోనూ మాట్లాడలేదు. సరికదా రాత్రంతా తన సెల్‌లోనే పచార్లు చేస్తూ గడిపేశాడు.

మత విశ్వాసాలు దెబ్బతింటున్నాయ్: రాందేవ్



మోసపూరిత బాబాల చర్యల వల్ల మత విశ్వాసాలు దెబ్బతింటున్నాయని యోగాగురు బాబా రాందేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాచార ఆరోపణలు రుజువు కావడంతో డేరా బాబా గుర్మీత్‌కు శిక్షపడిన నేపథ్యంలో రాందేవ్ పైవిధంగా స్పందించారు. 'ఇలాంటి వారిని ఉదాహరణగా తీసుకుని అందరూ ఇలాగే ఉంటారనుకోవడం తప్పు. నిజాయితీగా జీవిస్తున్న ఎంతో మంది సాధువులు ఉన్నార'ని అన్నారు.

ఇలాంటి బాబాలను నమ్మొద్దు: సాక్షి మహారాజ్



ఇప్పటివరకు డేరా బాబా గుర్మీత్ సింగ్‌కు మద్దతుగా మాట్లాడిన బీజేపీ ఎంపీ సాక్షి మహారాజ్ తాజాగా మాటమార్చారు. డేరా బాబా విషయంలో మీడియా తనను తప్పుదారి పట్టించిందని ఆరోపించారు. 'రాంపాల్, గుర్మీత్ సింగ్, ఆశారాంలాంటి వారు సాధువులు కారు. ఇలాంటి బాబాలను నమ్మకండి. డేరా బాబాపై కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నా.' అన్నారు.

మూడు ద్వారాల గుహ

గుర్మీత్ బాబా తనకు నచ్చిన సాధ్వీలపై అత్యాచారాలు జరిపిన 'గుఫా (గుహ)'కు మూడు ద్వారాలు ఉంటాయి. వాటిలో రెండు అందరూ వచ్చి వెళ్లడానికి వీలుగా ఉంటే.. మూడో గేటు బాలికల హాస్టల్‌లోకి తెరుచుకొని ఉంటుంది. అటువైపుగా వెళ్లడానికి ఎవరికీ అనుమతి ఉండదు. బయట బాడీగార్డులున్నా.. ఆ గేటు దగ్గర మాత్రం రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజామున 4 దాకా మహిళా భక్తులే వంతుల వారీగా కాపలా కాసేవారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.